# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094



ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 12, | సంచిక 301, | పేజీలు -12 | శనివారం - 06 - సెప్టెంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


### బెంజ్ కారుపై, హవాయి చెప్పులపై ఒకే జీఎస్టీ వేయలేం కదా
## ఒకే పన్ను విధానంపై నిర్మలా సీతారామన్




దేశవ్యాప్తంగా ఒకే జీఎస్టీ రేటు ఇప్పట్లో అసాధ్యం స్పష్టం చేసిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభివృద్ధిలో అసమానతలే ప్రధాన కారణమని వెల్లడి

## ట్రంప్ పిలిచాడు, కానీ నేనే వెళ్లలేదు: ఎలాన్ మస్క్
టెక్ దిగ్గజాలతో ట్రంప్ భేటీపై స్పందించిన స్పేస్ ఎక్స్ అధినేత



తన బదులుగా ప్రతినిధిని పంపించినట్లు వెల్లడి

ఆహ్వానితుల జాబితాలో మస్క్ పేరు లేదన్న రాయిటర్స్ సంస్థ

## భారత్, రష్యాలను చైనాకు కోల్పోయాం
### ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
ట్రూత్ సోషల్ లో ట్రంప్ ఆసక్తికర పోస్ట్



ఇండియా, రష్యా, చైనాలు సుదీర్ఘకాలం వర్ధిల్లాలని వ్యంగ్యం

ముడు దేశాల అధినేతల ఫొటోను షేర్ చేసిన ట్రంప్



## ఇందిరమ్మ రాజ్యమంటే వేధింపులు, బెదిరింపులా?
- యూరియా కొరతపై ప్రశ్నించడమే నేరమా? అన్న కవిత
- లక్ష్మణ్ యాదవ్ అనే రైతును పోలీసులు వేధించారని మండిపాటు
- పోలీసులు చట్టవ్యతిరేక చర్యలకు దిగుతున్నారని విమర్శ

### దేశంలోనే గణేశ్ ఉత్సవాలకు
## ఖైరతాబాద్ ప్రసిద్ధి
ఆ విఘ్నేశ్వరుడి కృప ప్రజలందరిపైనా ఉండాలి

ఎన్ని ఉపద్రవాలొచ్చినా తట్టుకుని నిలబడి నిర్వహిస్తున్న ఖైరతాబాద్ గణపతికి పోటీ లేదు

హైదరాబాద్ నగర చరిత్రలో గడిచిన 71 సంవత్సరాలుగా దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా ఖైరతాబాద్ బడా గణేష్ ఉత్సవాలను జరుపుతున్నారు




హైదరాబాద్: ఖైరతాబాద్ శ్రీ విశ్వశాంతి మహా గణపతి మహదేవుడిని దర్శించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ విఘ్నేశ్వరుడి కృప ప్రజలందరిపైనా ఉండాలని ప్రార్థించారు. హైదరాబాద్ నగర చరిత్రలో గడిచిన 71 సంవత్సరాలుగా ఎన్ని ఇబ్బందులు, కష్టాలొచ్చినా దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా మిగతా.. 2లో

# నాకు స్వార్థం ఉంది..
## నేను రెండోసారి
# సీఎం కావాలనుకుంటున్నా!
### తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలి: సీఎం రేవంత్‌రెడ్డి

★గురుపూజోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

★విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని విమర్శ

★విద్యాశాఖలో సంస్కరణలు తీసుకు రావాల్సిన అవసరం ఉందని వ్యాఖ్య



హైదరాబాద్: “నాకు స్వార్థం ఉంది. ఉపాధ్యాయులు బాగా పనిచేస్తే నేను కూడా రెండోసారి ముఖ్యమంత్రి కావాలని అనుకుంటున్నాను. అలాగని ‘నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటాను... మళ్లీ ముఖ్యమంత్రిగా చేయండి’ అని నేను అడగడం లేదు. మీతో పాటే నేను కూడా కష్టపడతాను” అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళా వేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం మూతపడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. గురుపూజోత్సవానికి రావడం చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామని అన్నారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన మిగతా.. 2లో




## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు తెలంగాణ అడుగులు
- యువ రాష్ట్రం ప్రపంచంతో పోటీపడుతోందని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఐఎస్‌బీ విద్యార్థులు సహకరించాలి
- హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో మోతిలాల్ ఓస్వాల్ ఎగ్జిక్యూటివ్ సెంటర్ ప్రారంభం
- ప్రభుత్వం విద్యారంగంపై ఎవరూ ఊహించనిరీతిలో పెట్టుబడులు పెడుతుంది
- విద్యపై పెట్టుబడి రాష్ట్ర ప్రగతికి ఉపయోగపడుతుందని ప్రజా ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తుంది

## మేడిగడ్డ మూడు పిల్లర్లకే కాంగ్రెస్ రాద్ధాంతం చేస్తోంది



రేవంత్ రెడ్డి సర్కార్ పై విరుచుకుపడ్డ హరీశ్ రావు

ఏడాదిన్నరగా ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీత

## సోనియా గాంధీ ఓటరు నమోదుపై ఢిల్లీ కోర్టులో నేరారోపణ ఫిర్యాదు



సోనియాగాంధీకి కొత్త చిక్కులు..

పౌరసత్వం రాకముందే ఓటరుగా నమోదయ్యారంటూ ఫిర్యాదు!

పౌరసత్వం పొందకముందే ఓటరు జాబితాలో పేరు చేర్చారని ఆరోపణ

1983లో పౌరసత్వం, 1980లోనే ఓటరుగా నమోదు అయ్యారని పిటిషన్

నకిలీ పత్రాలతో ఫోర్జరీ జరిగిందని ఫిర్యాదుదారు వాదన

సెప్టెంబర్ 10వ తేదీకి తదుపరి విచారణ వాయిదా

ఇదే అసలైన ఎన్నికల మోసమంటూ బీజేపీ విమర్శలు

### ‘ఈజ్ ఆఫ్ జస్టిస్’ కోసం వర్చువల్
## హియరింగ్స్ అవసరం: సీఎం చంద్రబాబు
విశాఖలో అంతర్జాతీయ మధ్యవర్తిత్వ సదస్సు



ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు

ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాలపై చర్చ



## ఆధారాలు చూపండి, లేదంటే చర్యలు తప్పవు
### వైసీపీకి అనిత హెచ్చరిక
- ప్రభుత్వంపై వైసీపీ విష ప్రచారం చేస్తోందని హోంమంత్రి అనిత విమర్శ
- ఆధారాలుంటే బయటపెట్టాలని వైకాపాకు సవాల్
- లేదంటే క్రిమినల్, సివిల్ చర్యలు తప్పవని తీవ్ర హెచ్చరిక

## రాష్ట్ర అభివృద్ధికి పూర్తి సహకారం
# ఇవ్వాలని ప్రధాని హామీ

➤రాష్ట్రంలో పెట్టుబడులకు సహకరించాలి

➤ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు చేయూతనివ్వాలని వినతి

➤విద్యా రంగ సంస్కరణలకు మార్గనిర్దేశం చేయాలని కోరిక

➤ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన మంత్రి నారా లోకేశ్... ఏపీ అభివృద్ధిపై కీలక చర్చ

➤హస్తినలో ప్రధాని మోదీ తో మంత్రి నారా లోకేష్ సమావేశం

➤సెమీ కండక్టర్ యూనిట్ మంజూరుకు ప్రధానికి కృతజ్ఞతలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహకారం కోరే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు హస్తినలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, రాష్ట్రంలోకి భారీగా పెట్టుబడులను ఆకర్షించేందుకు కేంద్రం అండగా నిలవాలని లోకేశ్ ప్రధానిని కోరారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో కొత్త పరిశ్రమల స్థాపనకు చేయూత ఇవ్వాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే రాష్ట్రానికి సెమీ కండక్టర్ యూనిట్‌ను మంజూరు చేసినందుకు ఆయన ప్రధానమంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర విద్యా రంగంలో తాము చేపడుతున్న సంస్కరణల గురించి ప్రధానికి వివరించిన లోకేశ్, ఉన్నత విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు మిగతా.. 2లో

### కూటమి ప్రభుత్వ వైఫల్యానికి
## తురకపాలెం మరణ మృదంగమే నిదర్శనం

గుంటూరు జిల్లా తురకపాలెంలో 8 నెలల వ్యవధిలో 32 మంది మృతి

అనుమానాస్పద మరణాలతో గ్రామస్థుల్లో తీవ్ర భయాందోళనలు

కలుషితమైన క్వారీ కుంట నీరే కారణమని ప్రాథమిక అనుమానం

ప్రభుత్వ వైఫల్యం వల్లే మరణాలని వైఎస్ షర్మిల తీవ్ర ఆరోపణ

మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్

వైద్యారోగ్య శాఖపై ఉన్నతస్థాయి కమిటీ వేయాలని కాంగ్రెస్ విజ్ఞప్తి



అమరావతి: గుంటూరు జిల్లాలోని తురకపాలెం గ్రామంలో అంతుచిక్కని మరణాలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. గత ఎనిమిది నెలల వ్యవధిలో ఏకంగా 32 మంది గ్రామస్థులు అనుమానాస్పద రీతిలో మరణించడంతో స్థానికులు భయంతో వణికిపోతున్నారు. ఒకరి తర్వాత ఒకరు మృత్యువాత పడుతుండటంతో అసలేం జరుగుతుందో తెలియక తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ వరుస మరణాలపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతుండగా, ఇది ప్రభుత్వ వైఫల్యమేనని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వివరాల్లోకి వెళితే, తురకపాలెం ఎస్సీ కాలనీలో సుమారు 250 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఈ కుటుంబాలన్నీ తాగునీటి అవసరాల కోసం మిగతా.. 2లో

# సోనియా గాంధీ ఓటరు నమోదుపై ఢిల్లీ కోర్టులో నేరారోపణ ఫిర్యాదు

ఢిల్లీ: ఓటరు నమోదు వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ తాజాగా న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నారు. ఆమెకు భారత పౌరసత్వం అధికారికంగా లభించడానికి ముందే అంటే 1980లోనే ఆమె పేరు ఓటరు జాబితాలో చేరిందంటూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఒక నేరారోపణ ఫిర్యాదు దాఖలైంది. ఇందుకోసం నకిలీ పత్రాలను ఉపయోగించి ఉంటారని, ఇది శిక్షార్హమైన నేరమని పిటిషనర్ ఆరోపించారు. వికాస్ త్రిపాఠి అనే వ్యక్తి దాఖలు చేసిన ఈ ఫిర్యాదుపై అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ వైభవ్ చౌరాసియా నిన్న ప్రాథమిక వాదనలు విన్నారు. అనంతరం తదుపరి విచారణను సెప్టెంబర్ 10వ తేదీకి వాయిదా వేశారు. ఈ వ్యవహారంపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని ఫిర్యాదుదారు కోర్టును అభ్యర్థించారు. ఈ అంశంపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్రంగా స్పందించింది. అసలైన ఎన్నికల మోసం ఇదేనంటూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించింది. రాజస్థాన్ బీజేపీ అధ్యక్షుడు మదన్ రాథోడ్ మాట్లాడుతూ "ఆమె 1980లోనే ఓటరుగా నమోదయ్యారు, కానీ పౌరసత్వం పొందింది 1983లో. ఇంతకంటే పెద్ద దొంగతనం ఏముంటుంది?" అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓడిపోయిన ప్రతిసారీ కాంగ్రెస్ పార్టీ సాకులు వెతుకుతుందని ఆయన విమర్శించారు. "మేము ఓట్ల దొంగతనానికి పాల్పడితే రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, అశోక్ గెహ్లాట్ వంటి కాంగ్రెస్ నేతలు ఎలా గెలిచారు? గెలిచినప్పుడు సంబరాలు చేసుకుని, ఓడినప్పుడు మాత్రం ఇతరులపై ఆరోపణలు చేయడం కాంగ్రెస్‌కు అలవాటు" అని ఆయన అన్నారు. ఏళ్ల తరబడి కాంగ్రెస్ పార్టీయే ఓటరు జాబితాలను తారుమారు చేస్తూ నకిలీ పేర్లను చేర్చిందని కూడా ఆయన ఆరోపించారు.

# 'ఈజ్ ఆఫ్ జస్టిస్' కోసం వర్చువల్ హియరింగ్స్ అవసరం: సీఎం చంద్రబాబు

అమరావతి: వివాదాల పరిష్కారానికి కోర్టుల బయట ప్రత్యామ్నాయ మార్గాలను ప్రోత్సహించాలని, న్యాయవ్యవస్థలో ఆధునిక సాంకేతికతను విరివిగా ఉపయోగించాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ మధ్యవర్తిత్వ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాల (ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్) ద్వారా ప్రజలకు న్యాయం మరింత వేగంగా, సమర్థవంతంగా అందుబాటులోకి వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. 'ఈజ్ ఆఫ్ జస్టిస్' ప్రక్రియలో భాగంగా వర్చువల్ హియరింగ్స్, ఈ-ఫైలింగ్, మొబైల్ ద్వారా కేసు అప్‌డేట్స్ వంటి సౌకర్యాలు కల్పించడం అత్యవసరమని స్పష్టం చేశారు. ఈ సాంకేతిక మార్పులతో న్యాయ ప్రక్రియ సామాన్యులకు మరింత చేరువవుతుందని అన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ పీఎస్ నరసింహలతో పాటు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కూడా హాజరయ్యారు. వీరితో పాటు పలువురు ఇతర న్యాయమూర్తులు, సీనియర్ న్యాయ నిపుణులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

# దేశంలోనే గణేశ్ ఉత్సవాలకు ఖైరతాబాద్ ప్రసిద్ధి

మొదటి పేజి తరువాయి

అత్యంత ప్రతిష్టాత్మకంగా ఖైరతాబాద్ బడా గణేష్ ఉత్సవాలను జరుపుతున్నారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు నిర్వాహకులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలను ఒకసారి చేయడమే కష్టమవుతున్న ఈ కాలంలో ఎన్ని ఉపద్రవాలొచ్చినా తట్టుకుని నిలబడి నిర్వహిస్తున్న ఖైరతాబాద్ గణపతికి పోటీ లేదన్నారు. హైదరాబాద్‌లో 1 లక్షా 40 వేల విగ్రహాలను ప్రతిష్టించుకుని ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకుంటున్నామని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్పారు. భక్తుల మనోభావాలను గౌరవించే విధంగా నగరంలో పోలీసు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, ఇతర శాఖలు తోడ్పాటును అందిస్తున్నాయని చెప్పారు. అన్ని మతాలను గౌరవిస్తూ హైదరాబాద్ నగరం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ట్యాంక్‌బండ్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని, ప్రజలంతా భక్తి శ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమం పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# కూటమి ప్రభుత్వ వైఫల్యానికి తురకపాలెం మరణ మృదంగమే నిదర్శనం

మొదటి పేజి తరువాయి




ఈ కుటుంబాలన్నీ తాగునీటి అవసరాల కోసం స్థానికంగా ఉన్న ఒక క్వారీ కుంటపైనే ఆధారపడి ఉన్నాయి. అయితే, ఈ నీరు కలుషితం కావడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయా? లేక మరేదైనా అంతుచిక్కని వ్యాధి ప్రబలిందా? అనే కోణంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. కలుషిత నీటి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం పంపారు. నివేదికలు వచ్చిన తర్వాతే మరణాలకు గల కచ్చితమైన కారణం తెలుస్తుందని అధికారులు చెబుతున్నారు. అయితే, నెలలు గడుస్తున్నా మరణాలు ఆగకపోవడంతో గ్రామస్థుల్లో భయం రెట్టింపవుతోంది.

ప్రభుత్వంపై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు

ఈ విషాద ఘటనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యానికి తురకపాలెం మరణాలే నిదర్శనమని ఆమె విమర్శించారు. "గత 5 నెలలుగా వరుస మరణాలు సంభవిస్తుంటే రాష్ట్రంలో వైద్యారోగ్య శాఖ ఉన్నట్లా? లేనట్లా? ఇప్పటికి 35 మంది ఒకే విధంగా చనిపోతే కారణం కనుక్కోని, నివారించకపోవడం సిగ్గుచేటు" అని ఆమె మండిపడ్డారు. ప్రజలు ప్రాణభయంతో విలవిల్లాడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రభుత్వాన్ని పలు డిమాండ్లు చేశారు. "తురకపాలెం మృత్యుఘోషపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. వైద్యారోగ్య శాఖ తరఫున ఉన్నతస్థాయి కమిటీ వేసి, గ్రామంలోని ప్రతి ఒక్కరికీ అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలి. పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి" అని షర్మిల కోరారు. మరణాలకు కలుషిత నీరా, కల్తీ సారా కారణమా, లేక పారిశుద్ధ్య లోపమా అనేది వెంటనే తేల్చి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు కోల్పోయిన ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల చొప్పున పరిహారం అందించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు.

# రాష్ట్ర అభివృద్ధికి పూర్తి సహకారం ఇస్తామని ప్రధాని హామీ

మొదటి పేజి తరువాయి

లోకేశ్, ఉన్నత విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కేంద్రం మార్గనిర్దేశం చేయాలని అభ్యర్థించారు. గడిచిన 15 నెలలుగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కేంద్రం అందిస్తున్న సహకారానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. 'వికసిత్ భారత్ - 2047' లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్ కూడా భాగస్వామి అవుతుందని ఆయన స్పష్టం చేశారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది మందికి మేలు చేకూర్చినందుకు ప్రధానికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలోని తాజా పరిణామాలను కూడా ఆయన ప్రధానికి వివరించినట్లు సమాచారం. మంత్రి లోకేశ్ విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన ప్రధాని మోదీ, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ భేటీ ముగింపులో, 'యోగాంధ్ర' నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను లోకేశ్ ప్రధానికి బహుమతిగా అందజేశారు.

# 2309 విలేజ్ హెల్త్ క్లినిక్స్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం ఆమోదం.. గ్రామీణ ఆరోగ్యానికి పెద్దపీట

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ వైద్య సేవలను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2,309 విలేజ్ హెల్త్ క్లినిక్‌ల (ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు) నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఈ మేరకు, జాతీయ ఆరోగ్య మిషన్ కింద రూ.217.10 కోట్ల నిధులను విడుదల చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. వీటికి అదనంగా, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకం కింద మరో 696 కొత్త భవనాల నిర్మాణానికి కూడా అనుమతి లభించింది. ప్రతి హెల్త్ క్లినిక్ యూనిట్ నిర్మాణానికి మొత్తం రూ.55 లక్షలు ఖర్చు చేయనున్నారు. ఇందులో భవన నిర్మాణం కోసం రూ.42 లక్షలు కేటాయించగా, ప్రహరీ గోడ, నీటి సరఫరా, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కోసం మరో రూ.13 లక్షలు వినియోగించనున్నారు. గ్రామీణ, ఏజెన్సీ, గిరిజన ప్రాంతాల్లో నివసించే నిరుపేద ప్రజలకు మెరుగైన, సులభతరమైన వైద్య సేవలను అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ క్లినిక్‌ల ద్వారా ప్రజలకు ఆరోగ్య సమస్యలు రాకుండా నివారించవచ్చని, అదే సమయంలో ఆరోగ్య సంబంధిత అంశాలపై ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలు కలుగుతుందని వారు భావిస్తున్నారు.

మధ్యవర్తిత్వంతో సమస్యకు సత్వర పరిష్కారం: సీఎం చంద్రబాబు

న్యాయవ్యవస్థ అత్యంత ముఖ్యమైనదని.. దీనిపై ప్రజలకు అపారమైన నమ్మకముందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఈ సదస్సును ఏసీఐఏఎం, భోపాల్ నేషనల్ లా యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ మధ్యవర్తిత్వం నిర్వహించేందుకు మెలకువలు అవసరమని.. దీని ద్వారా సమస్యకు సత్వర పరిష్కారం లభిస్తుందని చెప్పారు. న్యాయం పొందడం తమ హక్కు అని ప్రజలు భావించి కోర్టులకు వస్తుంటారన్నారు. నూతన సాంకేతికత వినియోగంలో భారత్ పరుగులు పెడుతోందన్నారు. క్వాంటమ్ వ్యాలీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందని చెప్పారు. అవసరమైన ఎకో సిస్టమ్ తీసుకురావాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నామని సీఎం తెలిపారు.

# ఆ దేశాలను లక్ష్యంగా చేసుకుంటాం: పుతిన్ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: ఉక్రెయిన్‌తో యుద్ధం కొనసాగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, తమకు వ్యతిరేకంగా వ్యవహరించే దేశాలను చట్టబద్ధమైన లక్ష్యాలుగా పరిగణించే అధికారం తమకు ఉంటుందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పష్టం చేశారు. ఉక్రెయిన్‌కు మద్దతుగా ఆ దేశంలో తమ సైనిక దళాలను మోహరించే ఏ దేశాలనైనా తమ సైన్యం లక్ష్యంగా చేసుకుంటుందని ఆయన హెచ్చరించారు. ఉక్రెయిన్‌కు అనుకూలంగా బలగాలను మోహరించడం దీర్ఘకాలిక శాంతికి ఏ మాత్రం దోహదం చేయదని పుతిన్ అభిప్రాయపడ్డారు. పశ్చిమ దేశాలతో ఉక్రెయిన్ కొనసాగిస్తున్న సన్నిహిత సైనిక సంబంధాలే ప్రస్తుత సంఘర్షణకు ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు సఫలమై యుద్ధం ముగిస్తే, ఉక్రెయిన్‌కు మద్దతుగా ఇతర దేశాల సైనిక దళాలను మోహరించాల్సిన అవసరం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నిజంగానే దీర్ఘకాలిక శాంతిని కాంక్షిస్తే సైనిక బలగాలు మోహరింపు అవసరం లేదని పుతిన్ తేల్చి చెప్పారు. రష్యా... చేసుకున్న ఒప్పందాలకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు. ప్యారిస్‌లో 26 యూరప్ దేశాల నేతలు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో సమావేశమైన నేపథ్యంలో పుతిన్ ఈ విధంగా స్పందించారు.

# సీబీఐ చేతికి కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎపిసోడ్‌లో కీలక పరిణామం

హైదరాబాద్: సీబీఐ చేతికి కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎపిసోడ్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని కోఠి సీబీఐ కార్యాలయంలో అధికారులతో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై విచారణ నేపథ్యంలో సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ పర్యటనపై ప్రాధాన్యత నెలకొంది. కాళేశ్వరం ప్రాజెక్టు కేసు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వెళ్లింది. రాష్ట్రంలో రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీసిన ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. కాగా ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను రాష్ట్ర హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఈ నెల 1న సీబీఐ డైరెక్టర్‌కు, కేంద్ర హోంశాఖకు పంపారు. ఈ క్రమంలో సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ హైదరాబాద్ రావడం చర్చాంశనీయంగా మారింది.

# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిసిన మంత్రి రామానాయుడు దంపతులు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. తన కుమార్తె వివాహానికి హాజరు కావాలంటూ పవన్ ను స్వయంగా ఆహ్వానించారు. మంగళగిరిలోని డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో పవన్ కల్యాణ్ తో మంత్రి నిమ్మల సతీసమేతంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా, ఈ నెల 24వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో జరగనున్న తన కుమార్తె శ్రీజ వివాహ వేడుకకు రావాలని కోరుతూ పవన్ కల్యాణ్ కు వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ భేటీ ఎంతో ఆత్మీయంగా సాగింది. ఈ విషయాన్ని మంత్రి నిమ్మల రామానాయుడు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. పవన్ కల్యాణ్ ను తన కుమార్తె పెళ్లికి ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి సంబంధించిన వీడియోను కూడా ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు.

# బెంజ్ కారుపై, హవాయి చెప్పులపై ఒకే జీఎస్టీ వేయలేం కదా ఒకే పన్ను విధానంపై నిర్మలా సీతారామన్

ఢిల్లీ: దేశవ్యాప్తంగా 'ఒకే దేశం-ఒకే పన్ను' విధానాన్ని అమలు చేయడం ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యం కాదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. విలాసవంతమైన బెంజ్ కారుపై, సామాన్యుడు వాడే హవాయి చెప్పులపై ఒకే రకమైన పన్ను విధించడం ఎంతమాత్రం సమంజసం కాదని ఆమె తేల్చి చెప్పారు. దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ఆర్థిక అభివృద్ధిలో తీవ్ర అసమానతలు ఉన్నాయని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను రేటును అమలు చేయడం ఆచరణ సాధ్యం కాదని ఆమె పేర్కొన్నారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీని ప్రవేశపెట్టిన దివంగత నేత అరుణ్ జైట్లీతో తనకు జరిగిన సంభాషణను ఈ సందర్భంగా ఆమె గుర్తుచేసుకున్నారు. "బెంజ్ కారును, హవాయి చెప్పులను ఒకే గాటన కట్టి ఒకే పన్ను విధించగలమా? అని జైట్లీ గారు అనేవారు. బెంజ్ కారు కొనే వ్యక్తి ఎక్కువ పన్ను చెల్లించగలడు. కానీ, హవాయి చెప్పులు కొనే సామాన్యుడు అంత భారం మోయలేడు. అందుకే ప్రస్తుతానికి దేశంలో ఒకే జీఎస్టీ రేటు లేదు. అలా చేయడం అన్యాయం అవుతుంది" అని నిర్మల వివరించారు. దేశంలోని అన్ని ప్రాంతాలు సమానంగా ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడు మాత్రమే ఒకే పన్ను విధానం గురించి ఆలోచించగలమని ఆమె తెలిపారు. ప్రభుత్వం తగ్గించిన పన్నుల ప్రయోజనాలు పూర్తిగా వినియోగదారులకు చేరేలా కఠినమైన పర్యవేక్షణ ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. ఇదే సమయంలో, పరిశ్రమ వర్గాల నుంచి డిమాండ్లు వస్తున్నప్పటికీ పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకువచ్చే ఆలోచన ప్రస్తుతానికి లేదని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అలాగే, రియల్ ఎస్టేట్ డెవలపర్లకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) పునరుద్ధరించే ప్రణాళికలు కూడా లేవని ఆమె తేల్చి చెప్పారు.

# ట్రంప్ పిలిచాడు, కానీ నేనే వెళ్లలేదు: ఎలాన్ మస్క్

స్పేస్ ఎక్స్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం టెక్ దిగ్గజాలతో సమావేశమైన విషయం విదితమే. ఈ సమావేశానికి ట్రంప్ మాజీ సహచరుడు, స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ హాజరు కాలేదు. దీనిపై మీడియాలో చర్చ జరుగుతుండటంతో మస్క్ తాజాగా స్పందించారు. ఆ సమావేశానికి ప్రెసిడెంట్ ట్రంప్ యంత్రాంగం నుంచి తనకు ఆహ్వానం అందిందని ఆయన పేర్కొన్నారు. అయితే, అనివార్య కారణాల వల్ల తాను వెళ్లలేకపోయానని వివరణ ఇచ్చారు. తనకు బదులుగా తన కంపెనీ నుంచి ఓ ప్రతినిధిని పంపించానని మస్క్ తెలిపారు. ట్రంప్ సమావేశంపై రాయిటర్స్ సంస్థ ఓ కథనం ప్రసారం చేస్తూ.. ఈ మీటింగ్ కు ట్రంప్ యంత్రాంగం ఎలాన్ మస్క్ కు ఆహ్వానం పంపలేదని పేర్కొంది. ఆహ్వానితుల జాబితాలో మస్క్ పేరు లేదని తెలిపింది. మస్క్ తాజా వివరణ నేపథ్యంలో టెస్లా, స్పేస్ ఎక్స్ కంపెనీల తరఫున ఎవరైనా హాజరై ఉండొచ్చని పేర్కొంది. అయితే, మస్క్ ప్రతినిధి హాజరుపై అటు ట్రంప్ యంత్రాంగం కానీ, ఇటు మీడియా సంస్థలు కానీ ఎలాంటి నిర్ధారణ ప్రకటన చేయకపోవడం గమనార్హం. అమెరికా అధ్యక్ష ఎన్నికల సందర్భంగా ట్రంప్ గెలుపు కోసం మస్క్ నిధులు సమకూర్చడంతో పాటు ప్రచార కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. ట్రంప్ రెండో పర్యాయం అధ్యక్ష బాధ్యతలు చేపట్టడానికి మస్క్ కృషి కూడా తోడయిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక కూడా మస్క్ చురుగ్గా వ్యవహరించారు. ట్రంప్ ప్రభుత్వ సలహాదారుగా సేవలందించిన మస్క్... ట్రంప్ తో విభేదాల కారణంగా తన బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ఇటీవలి కాలంలో ట్రంప్, మస్క్ మధ్య విభేదాలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే టెక్ దిగ్గజాలతో ట్రంప్ సమావేశం కావడం, ఈ సమావేశానికి మస్క్ హాజరుకాకపోవడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది.

# భారత్, రష్యాలను చైనాకు కోల్పోయాం ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

అమెరికా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్, రష్యాలను అమెరికా పూర్తిగా కోల్పోయిందని, ఆ దేశాలు ఇప్పుడు 'చీకటి చైనా'కు దగ్గరయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు. "మనం భారత్, రష్యాలను చీకటి చైనాకు కోల్పోయినట్టు కనిపిస్తోంది. ఆ మూడు దేశాలు కలిసికట్టుగా సుదీర్ఘకాలం వర్ధిల్లాలని కోరుకుంటున్నా" అంటూ ట్రంప్ తన పోస్ట్‌లో వ్యంగ్యంగా రాసుకొచ్చారు. ఈ వారం ప్రారంభంలో చైనాలోని టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) సదస్సు నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆతిథ్యం ఇచ్చారు. ఈ ముగ్గురు నేతలు ఇంధనం, భద్రత వంటి పలు కీలక రంగాల్లో సహకారంపై చర్చించారు. ఉక్రెయిన్ యుద్ధం, అంతర్జాతీయ వాణిజ్యం వంటి అంశాల్లో ఈ మూడు దేశాలు అమెరికాతో విభేదిస్తున్న విషయం తెలిసిందే. ఢిల్లీ, మాస్కో, బీజింగ్‌ల మధ్య బలపడుతున్న బంధాన్ని ట్రంప్ ఇంత బహిరంగంగా అంగీకరించడం ఇదే తొలిసారి. దశాబ్దాలుగా చైనా ప్రభావాన్ని అడ్డుకోవడానికి భారత్‌ను ఒక వ్యూహాత్మక భాగస్వామిగా అమెరికా చూస్తోంది. రిపబ్లికన్లు, డెమొక్రాట్లు అనే తేడా లేకుండా అన్ని అమెరికా ప్రభుత్వాలు న్యూఢిల్లీతో సంబంధాలను బలోపేతం చేసుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చాయి. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడు అయిన తర్వాత ఆయన నిర్ణయాలతో పరిస్థితి సమూలంగా మారిపోయింది. సుంకాల మీద సుంకాలు విధిస్తుండడంతో ఇరుదేశాల మధ్య ఎడం పెరిగిపోయింది.

# ఇందిరమ్మ రాజ్యమంటే వేధింపులు, బెదిరింపులా?

హైదరాబాద్: రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. యూరియా గురించి ప్రశ్నిస్తున్న వారిని వేధిస్తున్నారని మండిపడ్డారు. యూరియా కొరతపై ప్రశ్నించడమే నేరమా? అని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యమంటే వేధింపులు, బెదిరింపులా? అని అడిగారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో యూరియా కొరతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రైతు లక్ష్మణ్ యాదవ్ నిలదీశాడని పోలీసులు ఇంటికి వెళ్లి వేధింపులకు గురిచేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నాయకుడు ఫిర్యాదు చేయడమే ఆలస్యం అన్నట్టుగా పోలీసులు చట్టవ్యతిరేక చర్యలకు దిగుతున్నారని విమర్శించారు. ఇలాంటి దారుణాలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని అన్నారు. పాలకుల మెప్పుకోసం ప్రజలను ఇబ్బంది పెడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందనే విషయం గుర్తు పెట్టుకోవాలని కవిత హెచ్చరించారు.

# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు తెలంగాణ అడుగులు

హైదరాబాద్: మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు తెలంగాణ రాష్ట్రం వేగంగా అడుగులు వేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో మోతిలాల్ ఓస్వాల్ ఎగ్జిక్యూటివ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. యువ రాష్ట్రం ప్రపంచంతో పోటీపడుతోందని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఐఎస్‌బీ విద్యార్థులు సహకరించాలని కోరారు. ప్రభుత్వం విద్యారంగంపై ఎవరూ ఊహించనిరీతిలో పెట్టుబడులు పెడుతుందని తెలిపారు. విద్యపై పెట్టుబడి రాష్ట్ర ప్రగతికి ఉపయోగపడుతుందని ప్రజా ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తుందని చెప్పారు. రాష్ట్ర విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను పూర్తి ఉచితంగా అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్ల పెట్టుబడితో ఒక్కో పాఠశాల నిర్మిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 104 పాఠశాలల నిర్మాణం ప్రారంభించినట్లు వివరించారు. విద్యార్థులు కళాశాల విద్య పూర్తి చేసుకొని బయటకు వెళ్లగానే ఉద్యోగం పొందేలా స్కిల్ యూనివర్సిటీలో సిలబస్ రూపొందించి అమలు చేస్తున్నట్టు తెలిపారు. స్కిల్ యూనివర్సిటీలో సిలబస్ ఎలా ఉండాలి అనేది పారిశ్రామికవేత్తలతో మాట్లాడి రూపొందిస్తామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం నేర్చుకోవడానికి ఇష్టపడతారని... రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఐఎస్‌బీలో 5 రోజులపాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం రూపొందించి అమలు చేయాలని నిర్వాహకులను డిప్యూటీ సీఎం కోరారు.

# మేడిగడ్డ మూడు పిల్లర్లకే కాంగ్రెస్ రాద్ధాంతం చేస్తోంది

హైదరాబాద్: తెలంగాణ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై లండన్ వేదికగా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మేడిగడ్డ బ్యారేజీలోని కేవలం మూడు పిల్లర్లు కుంగిపోతే, దానిని పట్టుకుని రేవంత్ రెడ్డి సర్కార్ అనవసర రాద్ధాంతం చేస్తోందని ఆయన ఆరోపించారు. లండన్‌లో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్ రావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా ప్రజలకు చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. ఏడాదిన్నర కాలంగా ప్రభుత్వం ఏం చేస్తోంది? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. వానాకాలంలో విద్యుత్ డిమాండ్ తక్కువగా ఉంటుందని, ఆ సమయంలో 'బాహుబలి' మోటార్లతో సులభంగా నీటిని ఎత్తిపోసుకోవచ్చని హరీశ్ చెప్పారు. కాంగ్రెస్ పాలన కారణంగా హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలిపోయిందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎన్నారైలు ముందుకు రావడం లేదని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ గురించి మాట్లాడుతూ, బీఆర్ఎస్‌కు అధినేత కేసీఆరే సర్వస్వం అని హరీశ్ స్పష్టం చేశారు. ఏ విషయంలోనైనా పార్టీదే తుది నిర్ణయమని తేల్చిచెప్పారు. ప్రజలకు సేవ చేయడం ఎలాగో తనకు కేసీఆర్ నేర్పించారని ఆయన పేర్కొన్నారు.

# ఆధారాలు చూపండి, లేదంటే చర్యలు తప్పవు

అమరావతి: ప్రభుత్వంపై సోషల్ మీడియా వేదికగా వైసీపీ విష ప్రచారం చేస్తోందని, ఇలాగే కొనసాగితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా హెచ్చరించారు. వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలకు ఏవైనా ఆధారాలు ఉంటే వాటిని బయటపెట్టాలని ఆమె సవాల్ విసిరారు. అలా ఆధారాలు చూపించలేని పక్షంలో సివిల్, క్రిమినల్ చర్యలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్' ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిన వైసీపీ... ఇప్పుడు ప్రభుత్వంపై నిర్లక్ష్యంగా బురద జల్లడమే పనిగా పెట్టుకుందని అనిత విమర్శించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం కించపరిచే ఉద్దేశంతో నేతలపై దుష్ప్రచారం చేయడం సరికాదని హితవు పలికారు. కల్పిత కథనాలను, అబద్ధాలను ప్రచారం చేయడాన్ని వాక్ స్వాతంత్ర్యంగా పరిగణించలేమని ఆమె తేల్చి చెప్పారు. తాము ఎప్పుడూ న్యాయమైన రాజకీయ చర్చను స్వాగతిస్తామని, కానీ ఉద్దేశపూర్వకంగా చేసే అసత్య ప్రచారాలను మాత్రం సహించే ప్రసక్తే లేదని ఆమె పేర్కొన్నారు. "ఉద్దేశపూర్వక తప్పుడు ప్రచారాన్ని సహించేది లేదు. న్యాయమైన రాజకీయ చర్చను మేం స్వాగతిస్తాం. కానీ ఉద్దేశపూర్వక అబద్ధాలపై చట్టం పూర్తిస్థాయిలో కఠినంగా వ్యవహరిస్తుంది" అని మంత్రి అనిత తన పోస్టులో స్పష్టం చేశారు.

# నాకు స్వార్థం ఉంది.. నేను రెండోసారి ముఖ్యమంత్రి కావాలనుకుంటున్నా!

మొదటి పేజి తరువాయి

విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్యను అందిస్తామని అందరం ప్రతిజ్ఞ చేద్దామని అన్నారు. ప్రతి సంవత్సరం 200 మంది ఉపాధ్యాయులను విదేశాలకు పంపించి అక్కడి విద్యా విధానాన్ని అధ్యయనం చేసేలా ప్రోత్సహిద్దామని ఆయన అన్నారు. ఢిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి అధికారంలోకి రావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణమని వ్యాఖ్యానించారు. నేను కూడా విద్యాభివృద్ధి కోసం ఉపాధ్యాయులు ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తానని హామీ ఇచ్చారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలని ముఖ్యమంత్రి అన్నారు. చాలాచోట్ల కేజీ టు పీజీ ఉచిత విద్య అందడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే అన్నారు. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని తాను ఈ స్థాయికి వచ్చానని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. గతంలో గురుపూజోత్సవం జరిగిందా? అందులో ముఖ్యమంత్రి పాల్గొన్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ఉపాధ్యాయుల సహకారం కావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు. ప్రైవేటు స్కూళ్ల టీచర్ల కంటే ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ అని వ్యాఖ్యానించారు. విద్యాశాఖను తీసుకోవద్దని, ఆ శాఖ వివాదాస్పదం అని తనకు సూచించినా, తానే స్వయంగా ఆ శాఖను తన వద్ద ఉంచుకున్నట్లు చెప్పారు.

**తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలి: సీఎం రేవంత్‌రెడ్డి**



విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళావేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నానని చెప్పారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముందని, తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. "ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్య అందిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి.. అక్కడి విద్యా విధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తాం. ఢిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణం. నాకూ స్వార్థం ఉంది. టీచర్లు బాగా పని చేస్తే నేనూ రెండోసారి సీఎం అవ్వాలనుకుంటున్నా. మీతోపాటే నేనూ కష్టపడతా. నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటా.. మళ్లీ సీఎంను చేయండి అని అనట్లేదు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా. ఐటీఐలు అప్‌డేట్ చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చాం. ఏటీసీలో టాటా కంపెనీ కల్పించిన సదుపాయాలు చూస్తే నాకే మతిపోయింది. 140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్.. ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణం సాధించలేదు. దక్షిణ కొరియాలో ఒక్క యూనివర్సిటీకి చెందిన వారే 16 స్వర్ణపతకాలు సాధించారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయండి. వారికి ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుంది. క్రీడల్లో రాణించిన క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్ డీఎస్పీ అయ్యారు" అని రేవంత్ తెలిపారు. "చాలా చోట్ల కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు తమ సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకున్నారు? నేనూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఈ స్థాయికి వచ్చాను. గతంలో గురుపూజోత్సవం ఎప్పుడైనా జరిగిందా..? అందులో సీఎం పాల్గొన్నారా? తెలంగాణ పునర్నిర్మాణంలో టీచర్ల సహకారం కావాలి. పిల్లలు ఎక్కువ సమయం టీచర్ల వద్దే ఉంటారు. పిల్లలతో కలిసే టీచర్ల మధ్యాహ్న భోజనం చేయాలి. వర్సిటీలకు వీసీలను నియమించడానికి గత ప్రభుత్వానికి తీరిక లేదు. ప్రస్తుతం ప్రభుత్వం, టీచర్ల చొరవతో కొత్తగా 3 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ప్రైవేట్ స్కూళ్ల టీచర్ల కంటే.. ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ. వివాదాస్పదమైన విద్యాశాఖ తీసుకోవద్దని నాకు కొందరు సూచించారు. అయినా వినకుండా ఈ శాఖను నా వద్దే ఉంచుకున్నా"అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## పేద ప్రజల సొంతింటి కల సాధ్యమవుతుంది

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి.



గద్వాల, లోకల్ గైడ్:పేద ప్రజల సొంతింటి కల సాధ్యమవుతుందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని దౌదరపల్లి సమీపంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరిశీలించారు. శనివారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం నెలకొంది. లబ్ధిదారులు ఆనందంతో ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల రేపు 6 న లబ్ధిదారులకు నెరవేర బోతుందన్నారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులకు గృహప్రవేశం చేసే అన్ని మౌలిక సదుపాయాలతో అన్ని ఏర్పాటు జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, పీ ఏ సీ ఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జడ్పిటిసి లు రాజశేఖర్, ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్రమోదీ కి పాలాభిషేకం



గద్వాల, లోకల్ గైడ్ :జీఎస్టీ తగ్గింపుపై సంతోషం వ్యక్తం చేస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలో వైఎస్సార్ చౌక్ దగ్గర బీజేపీ పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు రామాంజ నేయులు, బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధా రెడ్డి హాజరయ్యారు. దేశంలోని అన్ని రంగాల ప్రజలకు ప్రభుత్వం ద్వారా సమున్నత స్థానం కల్పించడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని అన్నారు. ప్రజలకు, వ్యాపారస్తులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ మోదీ ప్రభుత్వం ముందుకు దూసుకుపోతుందన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ రైతులు వాడే వివిధ ఎరువులపై, వ్యవసాయ పనిముట్లపై, ప్రజలు వాడే దీర్ఘకాలిక వ్యాధుల మందులపై, క్లాత్ స్టోర్స్, నిత్యావసరాల వస్తువులపై జివిస్టి తగ్గింపుపై వివిధ రంగాల ప్రజలు సంతోషం వ్యక్తం చేయడం జరిగిందని అన్నారు. ఈ రేట్ల తగ్గింపుల వల్ల ప్రభుత్వానికి ఏటా రూ.48వేల కోట్ల ఆదాయం తగ్గుతుందన్నారు. మొన్న రాహుల్ గాంధీ గారూ నరేంద్ర మోదీ తల్లిపై మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని, లేదంటే భవిష్యత్ లో మీరు, మీ కాంగ్రెస్ పార్టీ అడ్రస్ గల్లంతు అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర్ పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శులు రవి కుమార్ ఎక్బోటే, శ్యామ్ రావ్, కేకే. రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు, అక్కల రమాదేవి, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెం దొడ్డి వెంకటేశ్వర రెడ్డి, దామ నాగరాజు, రాష్ట్ర మహిల మోర్చా ఉపాధ్యక్షురాలు బండల పద్మావతి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షులు సమత, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మీర్జా పురం వెంకటేశ్వర రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు అనిల్ మాజీ ఐటీ సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్, బిజెపి నాయకులు పాల్వాయి రాముడు, పాండు బాలేశ్వర్ రెడ్డి, గాంజా సాయి, మోహన్ రెడ్డి, శంకర్, గంజి పెట తిమ్మన్న, మండల అధ్యక్షులు శ్రీనివాసులు, తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎల్లయ్య మరణం కార్మిక రంగానికి తీరని లోటు

-ఎల్లయ్య పార్తివ దేహానికి ఘన నివాళులు

-అర్పించిన ఎమ్మెల్యే గూడెం..మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): కార్మిక నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఎల్లయ్య మరణం కార్మిక రంగానికి తీరని లోటని పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఎల్లయ్య మరణ వార్త తెలిసిన వెంటనే అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని కృష్ణారెడ్డిపేట గ్రామ పరిధిలో గల ఎల్లయ్య నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించారు. బిహెచ్ఈఎల్ తో పాటు వివిధ పరిశ్రమలలో కార్మికుల సంక్షేమం, హక్కుల కోసం తుదికంటూ పోరాడిన మహోన్నత నాయకుడు ఎల్లయ్య అని కొనియాడారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు



## బొల్లారంలో 41 కిలోల లడ్డు వినాయకుడికి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): బొల్లారం మున్సిపల్ పరిధిలోని పోచమ్మ బస్తిలో వినాయక నవరాత్రుల సందర్భంగా 41 కిలోల లడ్డును ఏర్పాటు చేశారు. భాగ్యశ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జరుగుతున్న ఈ కార్యక్రమంలో జీవన్, జగన్ బ్రదర్స్ గత నాలుగేళ్లుగా లడ్డును సమకూరుస్తున్నా రు. వినాయక చవితి సందర్భంగా ప్రతీ ఏడాది లాగానే ఈసారి కూడా స్థానికులకు లడ్డును పంపిణీ చేస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల్, యోగేష్, సుందర్ రావు, అనిల్, జగదీశ్, హరీష్, శివ, గురునాథ్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## మక్తా హనుమాన్ యూత్ విఘ్నేశ్వరుని లడ్డు వేలం పాట



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తా మహబూబ్‌పేట్ హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిత్యపూజల అనంతరం విఘ్నేశ్వరుని లడ్డూ ప్రసాదం వేలం పాట ఘనంగా జరిగింది. పోటాపోటీగా సాగిన ఈ వేలంలో తొలి పెద్ద లడ్డూను అసోసియేషన్ సభ్యులు 2 లక్షల 50 వేలకు దక్కించుకున్నారు. రెండవ లడ్డూను సారా జీవన్, సంతోష్ తమ కుటుంబ సభ్యులతో కలిసి 1 లక్ష 32 వేలకు పొందారు.1983 నుండి ప్రతి సంవత్సరం విశేష భక్తి శ్రద్ధలతో స్వామి వారి నవరాత్రి మహోత్సవా లు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. లడ్డూ దక్కించుకున్న వారి కుటుంబాలకు విఘ్నాలు తొలగి విజయాలు సాధించాలని స్వామి కటాక్షం ఉండాలని ఆశీర్వదించారు.అదే విధంగా స్వామి వారి మెడలో వేసిన కండువా, పట్టు పంచే, కలశాన్ని పి. రాజేష్ గౌడ్ 15 వేల1వంద కు సొంతం చేసుకున్నారు. వారికి కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు

-తెలిపిన బిఆర్ఎస్ మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్..రవి యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి డివిజన్ కి చెందిన ప్రముఖ బిఆర్ఎస్ నాయకులు, మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్, మజీద్ బండ వాస్తవ్యులు అయిన మరబోయిన రవి యాదవ్ మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం సందర్భంగా ముస్లింలందరికీ హృదయపూర్వక మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ. .మానవ శ్రేయస్సు, శాంతి, సామరస్యాల కోసం తన జీవితం అంకితం చేసిన ప్రవక్త మోహమ్మద్ సాహెబ్ బోధనలు అందరికీ మార్గదర్శకాలని పేర్కొన్నారు. ఈ పర్వదినాన్ని భక్తి భావంతో జరుపుకోవాలని, సమాజంలో ఐక్యత, సోదరభావం, నైతిక విలువలు పెంపొందించు కుందామని పిలుపునిచ్చారు

## తెలంగాణ ఉద్యమ యోధుడు

-భేల్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడిగా

-సేవలందించిన ఎల్లయ్య కన్నుమూత



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): భేల్ ఐఎన్ టియుసి అధ్యక్షులుగా ఎన్నో సంవత్సరాలు ఉద్యోగులకు సేవ చేసిన, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఎల్లయ్య ఇక లేరు. భేల్ ఆర్టిజన్ ఉద్యోగాల రిక్రూట్మెంట్ సమయంలో, స్థానికులకు ఉద్యోగాలు రావాలని యాజమాన్యంతో పోరాడి, అనేక సార్లు అరెస్టులు ఎదుర్కొన్నారు. ఢిల్లీ వరకు వెళ్లి ధర్నాలు చేసి, తెలంగాణ యువతకు న్యాయం చేయించేందుకు కష్టాలు పడ్డారు. అలాంటి మహానుభావుడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం.స్వర్గ ప్రాప్తిరస్తు ఎల్లయ్య

## గణేష్ నిమజ్జనాలపై ట్రాఫిక్ ఆంక్షలు

-సైబరాబాద్ పరిధిలో సెప్టెంబర్ 4 నుంచి 6 వరకు అమలు

-సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ట్రాఫిక్..డాక్టర్ గజారావు భూపాల్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో గణేష్ నిమజ్జనాల సందర్భంగా ముఖ్యమైన ట్యాంకులు, సరస్సుల వద్ద ట్రాఫిక్ ఆంక్షలు అమలులోకి వస్తాయి. ఐడిఎల్ లేక్, కూకట్‌పల్లి, ఐడిఎల్ ట్యాంక్ రోడ్ మూసివేత, ట్రాఫిక్‌ను జెఎన్‌టియు, ఫోరమ్ మాల్, కెపిహెచ్‌బి 4వ దశ రోడ్ల మీదుగా మళ్లింపు, ప్రగతినగర్ లేక్, కెపిహెచ్బి శ్రీనివాస స్టీల్, మూడు కోతుల జంక్షన్ వరకు రహదారి మూసివేత. ట్రాఫిక్ నిజాంపేట్ రోడ్ మీదుగా మళ్లింపు, గంగారం సరస్సు, ఆర్‌సి పురం, పఠాన్ చేరు నుండి వచ్చే భారీ వాహనాలను బిహెచ్ఇఎల్, తెల్లాపూర్, గోపన్‌పల్లి మీదుగా మళ్లింపు. కట్టమైసమ్మ ట్యాంక్, జీడిమెట్ల, భారీ వాహనాలను బహదూర్‌పల్లి, జెఇటిఎల్, సూరారం, బౌరంపేట రూట్ల మీదుగా మళ్లింపు. పత్తికుంట ట్యాంక్, రాజేంద్రనగర్ : బుద్వేల్, హిమాయత్ సాగర్ రహదారి మూసివేత. గచ్చిబౌలి, ఎల్‌బి నగర్ ట్రాఫిక్ ఓఆర్ఆర్ ఎగ్జిట్ 16, 17 ద్వారా మళ్లింపు. ప్రజలు తమ ప్రయాణ ప్రణాళికలు ముందుగానే వేసుకుని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి.

## రామచంద్రపురంలో వినాయక మండపాలను

-దర్శించుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాలను గురువారం సాయంత్రం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ..వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. శనివారం నిర్వహించనున్న నిమజ్జనం సందర్భంగా అన్ని చెరువుల వద్ద పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శాంతి యుత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు నగేష్ యాదవ్, పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, రాజు, మండపాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు

## రవాణా శాఖాధికారి చేతులమీదుగా ప్రెస్ క్లబ్ బ్రోచర్ ఆవిష్కరణ

జిల్లా ప్రెస్ 33 మంది ప్రతినిధులకు

శుభాకాంక్షలు తెలిపిన ఆర్ టీ వో వెంకటరమణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణని వారి చాంబర్లో జిల్లా ప్రెస్ క్లబ్ స్టాఫ్ రిపోర్టర్ల బృందం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ లో ఉన్న 33 మంది జిల్లాస్టాఫ్ రిపోర్టర్ల తో ఉన్న బ్రోచర్ని ఆర్టీవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేస్తున్న జిల్లా ప్రెస్ క్లబ్ మీడియా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ స్టాప్ రిపోర్టర్లు కత్తి బాలకృష్ణ, జే పల్గుణ, ఎన్ ఎస్ డీ నూర్ రబ్బాని, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య విస్తృత పర్యటన

రూ 1 కోటి 20 లక్షల వ్యయంతో పలు గ్రామాలలో సీసీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన

పలు గ్రామాలలో నిర్మాణం పూర్తైన గ్రామ పంచాయితీ భవనాలు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే కనకయ్య పల్లె ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు : లోకల్ గైడ్ :ఇల్లందు మండలం పర్యటనలో భాగంగా బొజ్జాయిగూడెం, లచ్చగూడెం, సీ ఎస్ పీ బస్తీ, మిట్టపల్లి గ్రామాలలో రూ 80 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి అయిన గ్రామ పంచాయితీ భవనాలను ప్రారంభోత్సవం చేసి, రూ 1 కోటి 20 లక్షలలి రూపాయల వ్యయంతో బొజ్జాయి గూడెం, సుదిమళ్ళ, పుబెల్లి, పొలారం, కొమరారం, మాణిక్యారం, ముత్తారపు కట్ట గ్రామాలలో నిర్మించ తలపెట్టిన నూతన సిసి రోడ్లకు ఇల్లందు నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు కోరం కనకయ్య శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, ఇల్లందు మండల మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, సొసైటి చైర్మెన్ మెట్ల క్రిష్ణ, మాజీ ఎంపీపీలు చీమల నాగరత్నంజాని, మోకాళ్ళ వెంకటమ్మ, మాదుగుల సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీను, ఈసం లక్ష్మణ్, చెన్నూరి శ్రీను, ధారవత్ చంద్రశేఖర్, సొసైటి వైస్ చైర్మెన్ పుసల నాగేశ్వరావు, కిన్నెర నర్సయ్య, అరెం కిరణ్, చీమల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ క్రిష్ణ ప్రసాద్, జోగా శ్రీకాంత్, మూతి క్రిష్ణ, కల్తీ పద్మ, బానోత్ శారద, బండి ఆనంద్, దండుగుల శివ, కాకటి భార్గవ్, కొడెం క్రిష్ణ ప్రసాద్, చీమల బక్కయ్య, రావుల అయిలయ్య, నెల్లూరి వెంకటేశ్వర్లు, గుగులోత్ నాగార్జున్, సూర్నపాక వెంకటేష్, బొర్రా రమేష్, ధారవత్ తులిశ్యా, వెంకన్న, అశోక్ తదితరులు పాల్గోన్నారు.



## గల్లీక గణేష్ ఉత్సవ కమిటీ లడ్డు వేలం పాటలో రికార్డు ధర



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): గల్లీక గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి పూజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నిన్న రాత్రి జరిగిన లడ్డు వేలం పాటలో గణనాథుడి లడ్డూ 2లక్షల10 వేలు రూపాయలకు గుంటి యాదగిరి సాగర్ కైవసం చేసుకున్నారు. రెండవ లడ్డు 1 లక్ష 8 వేల రూపాయలకు దయాకర్ సాగర్ సొంతం చేసుకున్నారు. కమిటీ సభ్యులు లడ్డూలను అందజేసి వారిని అభినందించారు. అనంతరం వినాయకుని అనుగ్రహం ఎల్లప్పుడూ వారి కుటుంబాలపై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, భక్తులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేసినందుకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజనుల పై జరుగుతున్న అన్యాయలు

సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు అంగోతు రాంబాబు నాయక్



షాద్ నగర్లోకల్ గైడ్ :లంబాడీలపై జరుగుతున్న కుట్రలో కాంగ్రెస్ పార్టీ పాత్రపై స్పష్టత అవసరం ఉందని అంగోతు రాంబాబు అన్నారు. లంబాడీ/బంజారా సమాజం గౌరవం, హక్కులు, భవిష్యత్తు కాపాడుకోవడానికి పోరాడుతున్న ఈ సమయంలో కొన్ని రాజకీయ నాయకులు చేస్తున్న కుట్రలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ కుట్రల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రమేయం ఉందన్న అనుమానాలు బలంగా వ్యక్తమవుతున్నాయి.ఈ నేపథ్యంలో సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షులు అంగోతు రాంబాబు నాయక్ రాష్ట్ర నాయకులు రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని ప్రత్యక్షంగా కలిసి లంబాడీలపై జరుగుతున్న అన్యాయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన డిమాండ్లు లంబాడీలపై జరుగుతున్న కుట్రలో కాంగ్రెస్ పార్టీకి ఏమైనా సంబంధం ఉందా లేదా అనే అంశంపై తక్షణమే ప్రజల ముందు స్పష్టత ఇవ్వాలి. కుట్రలో నేరుగా పాలుపంచుకుంటున్న సోయం బాబురావు మరియు తెల్లం వెంకట్రావు లను పార్టీ నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలి. లంబాడీ/బంజారా సమాజాన్ని మభ్యపెట్టే, హక్కులు హరించే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ బహిరంగంగా ఖండించాలి.సమాజానికి సంబంధించిన ప్రతీ అంశంపై స్పష్టమైన హామీ ఇచ్చి, రాతపూర్వకంగా గౌరవం కాపాడే విధంగా పార్టీ విధానాన్ని ప్రకటించాలి.అంగోతు రాంబాబు నాయక్ స్పష్టంగా హెచ్చరిస్తూ అన్నారు:లంబాడీల గౌరవం, హక్కులు ఎప్పటికీ రాజీ పాలు కావు. కాంగ్రెస్ పార్టీ లంబాడీ సమాజంపై జరుగుతున్న కుట్రలకు సంబంధం లేకుంటే వెంటనే నిర్దోషిత్వాన్ని నిరూపించాలి. కుట్రలో పాలుపంచుకున్న నేతలపై కఠిన చర్యలు తీసుకోకపోతే సమాజం బహిరంగ ఉద్యమానికి దిగుతుంది. సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ లంబాడీ/బంజారా సమాజ భవిష్యత్తు కోసం ఎప్పటికీ వెనుకడుగు వేయదని మరోసారి ప్రకటించింది. ఈ కార్యక్రమలో మహాజన్ పొలిటికల్ ఫోరమ్ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ రఘురాం రాథోడ్ సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేఖ్య నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు , రవి నాయక్ , రమేష్ నాయక్ , లక్ష్మణ్ నాయక్, విద్యార్థి విభాగం గ్రేటర్ హైదరాబాద్ గణేష్ నాయక్, రామావత్ శ్రీను నాయక్ తదితరులు పాలొన్నారు.

## మహమ్మద్ ప్రవక్త మార్గం అనుసరణీయం

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న

మైనారిటీ యూత్ అధ్యక్షుడు మాజిద్ ఖురేషీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ : లోకల్ గైడ్ :మహ్మద్ ప్రవక్త మార్గం యావత్ ప్రపంచానికి అనుసరణీయమని మైనారిటీ యూత్ అధ్య క్షులు ఎండీ మాజిద్ ఖురేషీ అన్నారు. మహమ్మద్ ప్రవక్త 1500 వ జన్మ దినాన్ని పురస్కరించుకొని మీలాదున్నబీ సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పాలు, పండ్లు అందజేసారు. అనంతరం మాజిద్ ఖురేషి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జీవితం మానవ హక్కులు సమానత్వపు న్యాయ విప్లవం, నేటి సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గమని, ఆయన చూపిన మానవతా విలువలు బోధనలలోనే ఉన్నదని, వాటిని అనుసరిస్తే సమానత్వం, శాంతి, సోదరభావం కలిగిన సమాజాన్ని నిర్మించుకోగలుగుతామని అన్నారు.మహమ్మద్ ప్రవక్త చేసిన బోధనలు మానవాళి మొత్తానికి వర్తిస్తాయనీ, ఆయన సందేశం జాతి, మతం, వర్గం సరి హద్దులను దాటి విశ్వవ్యాప్త మానవ విలువలగా నిలిచిందని, అందుకే ఆయనను ముస్లింలు మాత్రమే కాకుండా ప్రపంచంలోని అసంఖ్యాక మంది మానవతా వాదులు కూడా గౌరవిస్తారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ దొర, మైనారిటీ నాయకులు గౌస్ పాషా, అబ్జల్, వలీ, షరీఫ్, జానీ, తదితరులు పాల్గొన్నారు.

## జి. ఎస్. టి తగ్గింపుతో పేదలకు తగ్గిన పన్నుల భారం

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన

ఎమ్మెల్యే లు మహేశ్వర్ రెడ్డి, రామరావ్ పటేల్



నిర్మల్ : లోకల్ గైడ్ :పేదల సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం పాటు పడుతుందని బిజెఎల్పి నేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిలి ఎమ్మెల్యే ఎమ్మెల్యే ముధోల్ పవార్ రామరావ్ పటేల్ అన్నారు. శుక్రవారం భైంసా లోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీ లో వ్యవసాయ యంత్రాల పరికరాలు,విత్తనాలపై, ఇతర వస్తువులపై కేంద్రం 12 శాతం నుండి 5 శాతానికి తగ్గించడం తో బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్ర పటానికి పాలభిషేకం చేసిన సందర్భంగా మాట్లాడారు.జి. ఎస్. టి. సంస్కరణలతో రోజు వారి అవసరాలు, పేదలకు ఆరోగ్య పరంగా ఊరట లభించిందన్నారు. కేంద్రం రైతుల ఆదాయం రెట్టింపు అయ్యే విధంగా అనేక సంక్షేమ పథకాలు రూపొంది స్తుందన్నారు. పేద మధ్య తరగతి పిల్లలకు విద్యా పరంగా భారం పడకూడదన్న ఉద్దేశంతో విద్యా ఖర్చులు తగ్గేలా రూపకల్పన చేసిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ హయంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, మాజీ మున్సిపల్ చైర్మన్ బి. గంగాధర్,బిజెపి మండల అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి, నాయకులు సొలంకి భీంరావ్, చిన్నారెడ్డి అప్పాల రాకేష్, భూమేష్, పండిత్ రావ్, కిష్టయ్య, చంద్రకాంత్ పటేల్,బద్దం గంగారెడ్డి,ఆయా మండలాల బిజెపి నాయకులు పాల్గొన్నారు

## వికలాంగుల, వృద్ధుల, వితంతువుల, ఒంటరి మహిళల,పెన్షన్లు వెంటనే పెంచాలి...

సిఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు,చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీనీ నెరవేర్చాలి..

ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, గట్టగల్ల ప్రశాంత్ మాదిగ

పి. ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్:శుక్రవారం ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి, వికలాంగుల హక్కుల పోరాట సమితి,వికారాబాద్ జిల్లా సమావేశం జిల్లా కేంద్రంలోనీ క్లబ్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి వికారాబాద్ జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, పాల్గొన్నారు..అనంతరం జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ,ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్ మాదిగ,ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ, మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎలక్షన్ టైమ్ లో ఇచ్చిన హామీ వికలాంగులకు 6వేలు, వృద్ధులకు, వితంతువులకు, చేయూత పెన్షన్ దారులకు 4వేలు పెన్షన్ వెంటనే పెంచాలనీ డిమాండ్ చేశారు..కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20నెలలు గడిచిన పెన్షన్ హామీ ఇంకా నెరవేర్చలేదన్నారు... సీఎం రేవంత్ రెడ్డి వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంచడంలో నిర్లక్ష్యం వాయిస్తే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో బారి మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది అని అన్నారు...కాంగ్రెస్ పార్టీ పెన్షన్లు పెంపు పై నిర్లక్ష్యం వాయిస్తే భవిష్యత్తులో బారి ఉద్యమాలకు పిలుపునిస్థమనీ ఎమ్మార్పీఎస్ ప్రభుత్వన్ని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రకాష్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ఉప అధ్యక్షుడు జింగుర్తి నర్సింలు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, జిల్లా కార్యదర్శి డప్పు మహేందర్ మాదిగ, పరిగి నియోజకవర్గం ఇంచార్జి గుట్టకింది రవి కుమార్ మాదిగ, వి ఎచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు వెంకటయ్య,ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ, జిల్లా మహిళా నాయకులరాలు పుష్పరాణి మాదిగ, సునీత, వికారాబాద్ మండల ఇంచార్జి చిడిగిద్ద కిష్టన్న మాదిగ,కో ఇంచార్జి శ్రీనివాస్ మాదిగ,చేయుత పెన్షన్ దారుల జిల్లా ఉప అధ్యక్షురాలు సుశీల, వికారాబాద్ మండల మహిళా ఇంచార్జి పద్మమ్మ, ఎమ్మార్పీఎస్ పెద్దేముల్ మండల అధ్యక్షుడు ఉమ శంకర్ మాదిగ,కోటపల్లి మండల ఇంచార్జి భరత్ మాదిగ, బంటారం మండల అధ్యక్షుడు శ్రీశైలం మాదిగ, యాలాల్ మండల అధ్యక్షుడు సూర్య ప్రకాష్ మాదిగ, పూడూరు మండల అధ్యక్షుడు యేసు మాదిగ, సీనియర్ నాయకుడు లాజర్ మాదిగ, అనంతయ్య మాదిగ, రత్నం మాదిగ, రాజేందర్, ఒంటరి మహిళలు మణెమ్మ, సావిత్ర, నిర్మల, అంజమ్మ,తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు.

- ముస్లిం యూత్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.
- సయ్యద్ ఇమ్రాన్ అధ్యక్షతన 30 మంది రక్త దానం.



లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను ముస్లిం యూత్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో,మిలాద ఉన్ నబి పర్వదినం సందర్భంగా, మంబాపూర్ ముస్లిం యూత్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ మేరకు,ముస్లిం యూత్ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, ఉపాధ్యక్షుడు కచ్చి అయాజ్ ఆధ్వర్యంలో ఆయుష్ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో సుమారు 30 మంది ముస్లిం యువకులు రక్తదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జామ్యా మస్జిద్ అధ్యక్షులు ఎండి ముజీబ్, ఎండి మైపూస్, ఎండి ఖలీల్, ఎండి మోహిద్, షేక్ మొజుద్దీన్, సయ్యద్ ఇబ్రహీం, ఫెరోజ్, సయ్యద్ నిసార్, తాజుద్దీన్, మహమ్మద్, ఎండి సజాద్, ఎండి గౌస్, షేక్ మైనుద్దీన్, ఎండి ఖలీద్ మస్జిద్, ఎండి సోఫి, ఎండి బషీర్, ఎండి అఖిల్, ఎండి ఖలీల్, విజకుమార్, ఎండి సిరాజ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన మహానీయుడు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్.



నిర్మల్ : లోకల్ గైడ్ : జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.భోజన్న సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవనీయమైన ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేసి, ఉపాధ్యాయ వృత్తి నుంచి అంచలంచెలుగా ఎదిగి, భారత రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన గొప్ప మహానుబావుడుడని కొనియాడారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ గురించి, వారి జీవిత విశేషాలు గురించి, తెలియజేసి, ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణ గారని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అందరూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉన్నతమైన భావాలు, ఆశయాలు అందిపుచ్చుకొని ఉపాధ్యాయ వృత్తికి పూర్తి న్యాయం చేకూర్చాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు రాజేశ్వర్, ప్రవీణ్ కుమార్, లింబాద్రి మరియు జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డ్ సహాయ కార్యదర్శి భానుమూర్తి పాల్గొన్నారు.

## శ్రీ వాగ్దేవి సంయుక్త పాఠశాలల ఆధ్వర్యంలో

-ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ వాగ్దేవి, వాగ్దేవి-2, గ్లోరియస్, వ్యాసా పాఠశాలల సంయుక్త ఆధ్వర్యంలో గ్లోరియస్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ వాగ్దేవి పాఠశాల వ్యవస్థాపకుడు ఉదయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. గురువులు సమాజానికి



మార్గదర్శకులు, వారికి సముచిత గౌరవం లభించాలి అని పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల ను, పాత్రికేయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. గ్లోరియస్ పాఠశాల కరెస్పాండెంట్ సింహాచలం, ప్రధానో పాధ్యాయులు పవిత్ర, గంగిరెడ్డి, కిషోర్, వాగ్దేవి పాఠశాలల సహాయకులు సాగరిక, గిరిజ, పవిత్ర, రష్మిత, స్థానిక నాయకులు కెజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహ రెడ్డి, రామకృష్ణ, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## గీతం హైదరాబాదులో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

-ఉత్తమ అధ్యాపకులు, సిబ్బందికి అవార్డులు, నగదు పురస్కారాలు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించు కుని ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును గణితశాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. విజయశేఖర్ జాలిపర్తి అందుకున్నారు. రూ.60 వేలు నగదు పురస్కారం అందజేశారు. అలాగే ఉత్తమ సహాయ సిబ్బంది అవార్డులు సీఎస్ఈ విభాగం సీనియర్ ఎగ్జిక్యూటివ్ కె.సత్య నారాయణ, ఆతిథ్య విభాగం సూపర్ వైజర్ అమర్జిత్ కుమార్లకు లభించాయి. వీరికి చెరో రూ.40 వేలు నగదు బహుమతి ఇచ్చారు.అవార్డులను అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతల అంకితభావాన్ని ప్రశంసించారు. కళాకృతి బృందం నృత్యాలు, లలిత సంగీత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, స్టూడెంట్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్తో పాటు అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం




శేరిలింగంపల్లి, ,(లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ డివిజన్ ఆర్ బిఆర్ అపార్ట్మెంట్ సమీపంలో, జీఎస్టీ తగ్గిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయాలను స్వాగతిస్తూ మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఓబీసీ అధ్యక్షులు నాగేశ్వర్ గౌడ్, జిల్లా సెక్రటరీ మాణిక్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విజేందర్, సీనియర్ నాయకులు కుమారస్వామి, టి.రవి గౌడ్, గుండె గణేష్ ముదిరాజ్, పారినంది నాగులు, కె.ప్రభాకర్ రావు, ప్రభాకర్, డివిజన్ ఉపాధ్యక్షులు సి.అంజయ్య, కె.శివరాజ్, డివిజన్ జనరల్ సెక్రటరీలు జె.శ్రీను, కె.ప్రసాద్, బీజేవైఎం అధ్యక్షులు మన్యం, ఎస్సీ మోర్చా అధ్యక్షులు బసవ శివ, జె.రాము, టి.డేవిడ్, సిద్ధు, వెంకట్, మహేష్, చోటు రామ్, వెంకట్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా ప్రజలకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు

- పవిత్రమైన రోజున అల్లాహ్ దీవెనలు
- ఈద్ ఎ మిలాద్ ఉన్ నబీ ముబారక్ ప్రవక్త బోధనలు శాంతి ధర్మ మార్గంలో నడవాలి

వికారాబాద్ జిల్లా ప్రముఖ వ్యాపార వేత్త ఇక్బాల్



వికారాబాద్ (లోకల్ గైడ్ ప్రతినిధి): శివారెడ్డి పెట్ చెందిన , ప్రముఖ వ్యాపారవేత కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం సందర్భంగా ముస్లింలందరికీ హృదయపూర్వక మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇక్బాల్ మాట్లాడుతూ..మానవ శ్రేయస్సు, శాంతి, సామరస్యాల కోసం తన జీవితం అంకితం చేసిన ప్రవక్త మొహమ్మద్ సాహెబ్ బోధనలు అందరికీ మార్గదర్శకాలని పేర్కొన్నారు. ఈ పర్వదినాన్ని భక్తి భావంతో జరుపుకోవాలని, సమాజంలో ఐక్యత, సోదరభావం, నైతిక విలువలు పెంపొందించు కుందామని ఐక్యత తో ఉండాలన్నారు. పేదవారికి కడుపునిండా అన్నం పండ్లు పంపిణీ చేశారు.

## భద్రాచలం ఒడ్డుకు చేరుకున్న విఘ్నేశ్వరుడు

- గణపతి లడ్డూనును కైవాసం జగ్జీవన్ రావ్ కమిటీ సభ్యులు
- బస్సును జండా ఊపి ఆశీర్వదించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టెపు మల్లారెడ్డి
- భద్రాచలంలో గోదావరి నదిలో వినాయకుడి నిమజ్జనం




వికారాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): చేవెళ్ల నియోజకవర్గం నవాబు పేట్ మండల పరిధిలోని ఏక్ మామిడి గ్రామంలోని జగ్జీవన్ రావ్ కాలనీ లో గణేశ్ మండపంలో చిట్టెపు మల్లారెడ్డి ఆధ్వర్యంలో భద్రాచలం కు వినాయక నిమజ్జనం బయలుదేరిన బస్సు జెండా ఊపి ప్రారంభించారు. తొమ్మిది రోజుల పాటు వినాయకుడికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా, వినాయక నిమజ్జనం సందర్భంగా లడ్డు వేలం కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేలంలో ఈశ్వర్ గనాథుడి లడ్డును కైవసం చేసుకున్నారు. పేరుమీద లడ్డూను కైవసం చేసుకోవడం విశేషం. భక్తి, విశ్వాసానికి ప్రతీకగా ఈశ్వర్ కుటుంబంను గణనాథుడు కాపాడాలని ఈ సందర్భంగా కాలనీవాసులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విఘ్నేశ్వరుడి భక్తులు ఈ కార్యక్రమంలో ఎకమామిడి మాజీ సర్పంచ్ దేవయ్య ముగుల్ జాల లక్ష్మయ్య, కృష్ణ ,ఎన్కపెల్లి అనంతయ్య మొగుల్ జాల అజయ్ కుమార్, నాక్కెర నరసింహులు, బర్ల ప్రభు, శిఖరేష్ ఈశ్వర్ ప్రసాద్ వినాయకుడి ఆశీర్వాదం ఎల్లప్పుడూ వీరి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు.మహిళాలు, భక్తులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ పట్టణంలోని బసవేశ్వర చౌరస్తా వద్ద మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

బిజెపిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి

బిజెపి మండల అధ్యక్షులు శివరాజ్ గౌడ్



వికారాబాద్ జిల్లా( లోకల్ గైడ్ తెలంగాణ )వికారాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున బీజేపీ నాయకులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మోడీ ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంపై హర్షిస్తూ, మండల అధ్యక్షులు శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద్ రెడ్డి మాట్లాడుతూ న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పాల ఉత్పత్తుల నుండి ఆటోమొబైల్స్ వరకు జీఎస్టీ రేట్లపై కీలక నిర్ణయం తీసుకున్నారని పేద , మధ్యతరగతి వారికి చాలా ఉపయోగ పడింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సెన్సార్ బోర్డ్ మెంబర్ బస్వలింగం, కౌన్సిలర్ శ్రీదేవి ,మాజీ సర్పంచులు విజయ్ రాజ్ , బుచ్చిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శులు గోపాల్ ,శ్రీశైలం, యాదగిరి మరియు నాయకులు పాల్గొన్నారు

## తెలంగాణ ఆడబిడ్డలకు ముఖ్యమంత్రి కానుక ఇందిరమ్మ చీరలు..



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళకు రెండు ఇందిరమ్మ చీరలు అందించనున్న కాంగ్రెస్ ప్రభుత్వం..గత ప్రభుత్వాల నాసిరకం చీరలు కాకుండా ఒక్కొక్కటి ?800 విలువ గల రెండు నాణ్యమైన చీరలు అందించనున్న ప్రజాప్రభుత్వం.. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల చీరల పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు..ఈ పథకం ద్వారా 6000 మందికి పైగా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించి,తెలంగాణ చేనేత రంగాన్ని కాపాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ అన్నారు..పండుగ పూట ఆడబిడ్డల కండ్లల్లో సంతోషం నింపుతున్న ప్రజాప్రభుత్వం అని తెలిపారు.

## మక్తా హనుమాన్ యూత్ విఘ్నేశ్వరుని లడ్డు వేలం పాట



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:శేరిలింగంపల్లి మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తా మహబూబ్ పేట్ లోని హనుమాన్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని వద్ద గురు వారం సాయంత్రం నిత్య పూజలు అందుకున్న లడ్డు ప్రసాదం ల వేలం పాటలు పోటా పోటీగా నడిచాయి స్వామి వారి మొదటి పెద్ద లడ్డూ ను హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు 2,50,000 లకు దక్కించుకోగా రెండవ లడ్డూ ను 1,32,000 లకు సారా జీవన్, సంతోష్ లు వారి మాతృమూర్తి సారా నవనీత వారి కుటుంబ సభ్యులు వేలం పాట లో పాల్గొని స్వామి వారి లడ్డు ను దేజిక్కించు కొన్నారు. 1983 నుండి అనవాయితీ గా ప్రతీ సంవత్సరం విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల మహోత్సవం ను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. స్వామి వారి లడ్డు ప్రసాదం ను దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు విఘ్నాలు తొలగించి విజయాలు సాధించేలా స్వామీ వారి కృపా కటాక్షములు ఉండాలని ఆకాంక్షించారు. వారికి శాలువా తో సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే స్వామి వారి మెడలో వేసిన కండువా, పట్టు పంచే, కలశం ను పి. రాజేష్ గౌడ్ 15,100 కు వేలంపాట పాడి తీసుకున్నారు. వారిని కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి, స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళ వారి కుటుంబ సభ్యులకు ఉండాలి అని ఆకాంక్షించారు.

## వినాయక చవితి ఉత్సవాల్లో ప్రజలతో కలిసి అన్నదానంలో

-పాల్గొన్న..కాట సుధా శ్రీనివాస్ గౌడ్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): వినాయక చవితి వేడుకల సందర్భంగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాయి భగవాన్ కాలనీ, సాయి ధామమ్ అపార్ట్మెంట్స్, పటేల్‌గూడ గ్రామంలోని హవేలీ టౌన్షిప్ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక మహిళా నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మండపాల వద్ద భక్తులతో కలిసి గణనాథుని ఆశీస్సులు తీసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం నిర్వాహకులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో స్వయంగా పాల్గొని ప్రజలతో కలిసి భోజనం చేశారు. ప్రజలతో కలిసి భక్తి సాన్నిహిత్యం పంచుకోవడం ద్వారా ఉత్సవాల ఆనందాన్ని మరింత పెంచారు. వినాయక మండప నిర్వాహకులు, కాలనీ వాసులు ఆమెను ఘనంగా పూలదండలతో, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సుధా గారు మాట్లాడుతూ..వినాయక చవితి అనేది ప్రజల ఐక్యతకు, భక్తి భావానికి ప్రతీక. ప్రతి ఇంటా, ప్రతి కాలనీలో ఈ ఉత్సవం ఆనందోత్సాహాలతో జరగాలని, గణనాథుడు అందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షనే ఉంటూ వారి అవసరాలు, సమస్యలకు అండగా నిలుస్తుందని ఆమె స్పష్టం చేశారు

## వర్ధన్నపేటలో మోడీ చిత్రపటానికి చిత్రపటానికి పాలాభిషేకం

- పేద ప్రజల సంక్షేమమే దేశ సంక్షేమం అన్న సిద్ధాంతంతో బిజెపి ప్రభుత్వం పని చేస్తుంది
- ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్



వరంగల్ (లోకల్ గైడ్ ) : వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి బిజెపి శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ హాజరై మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో కనీ,వినీ ఎరుగని స్థాయిలో నిత్యవసర సరుకులకు పై జీఎస్టీ సుంకాన్ని 18% నుండి 5% వరకు , మరికొన్నిటికి పూర్తి మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వానికి, నరేంద్ర మోడీ నాయకత్వానికి దేశ ప్రజలు మూకుమ్మడిగా కృతజ్ఞలు తెలియజేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.ముఖ్యంగా నిత్యవసర సరుకులకు మెజారిటీ మొత్తంలో జీఎస్టీ సుంకాన్ని తొలగించడం వల్ల అట్టడుగున ఉన్న పేద నిరుపేద ప్రజలకు ఎంతో మేలు చేకూరిందని భారతీయ జనతా పార్టీ ఏర్పాటే అంత్యోదయ యోజన సిద్ధాంతానికి అనుగుణంగా పనిచేస్తుందో అది అక్షరాల ఈ జీఎస్టీని తగ్గించడం వల్ల నిజమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, మాజీ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు నాంపల్లి యాకయ్య, మాజీ పట్టణ అధ్యక్షులు పెద్దూరి రాజకుమార్, సీనియర్ నాయకులు బోయినపల్లి దేవేందర్ రావు, ఐత రవి,తేజ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి సింగం శ్రీనివాస్, మండల కార్యదర్శి శ్రీ రాముల సంపత్, ఎస్సి మోర్చా మండల అధ్యక్షులు భుక్య శ్రీనివాస్ దోలి సతీష్, మల్లిపాక అనిల్, దేవేందర్ భాజపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గని ప్రమాద కారుణ్య వారసులకు డిగ్రీ ఉంటే గ్రేడ్-3 క్లర్క్ పోస్టులకు అర్హత



భద్రాద్రి కొత్తగూడెం (లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి ) గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల్లో పట్టభద్రులైన అభ్యర్థులకు క్లరికల్ గ్రేడ్-3 పోస్టులను ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించిన నేపథ్యంలో సంస్థ ఛైర్మన్ %c% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ మరియు డైరెక్టర్(పా) గౌతమ్ పొట్రు, ఆదేశాల మేరకు శుక్రవారం సింగరేణి ప్రధాన కార్యాలయ జీఎం(పర్సనల్) ఐఆర్ %c%పీఎం ఛాంబర్ నందు సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో యాజమాన్యం ద్వైపాక్షిక ఒప్పందం చేసుకుంది. 2009 లో జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం టెక్నికల్ డిగ్రీలైన మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజనీరింగ్, డిప్లొమా(మైనింగ్, మెకానికల్ , ఎలక్ట్రికల్), ఐటీఐ(ఎలక్ట్రికల్, ఫిట్టర్, వెల్డర్) కోర్సులతో పాటు తాజాగా ఈ ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం డిగ్రీ అర్హతను కూడా చేర్చి గ్రేడ్ -3 క్లర్క్ ఉద్యోగాలను కల్పించడానికి నిర్ణయించడం జరిగింది. గని ప్రమాదంలో మరణించిన ఉద్యోగి కుటుంబంలో అర్హులైన టెక్నికల్ డిగ్రీ ఉన్న వారసులు లేనిపక్షంలో ఏదైనా డిగ్రీ అర్హత ఉన్న వారిని గ్రేడ్ 3 క్లర్క్ పోస్టుకు అర్హత కలిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సంస్థలో గ్రేడ్ 3 క్లర్క్ పోస్టుల ఖాళీలను బట్టి కంపెనీ వీలుకోసం నిర్వహించే ప్రత్యేక పరీక్షలో డిగ్రీ అర్హత గల వారసులు పాల్గొనాల్సి ఉంటుందని పరీక్షలో పొందిన మార్కుల మేరకు గ్రేడ్ 3 క్లర్క్ పోస్టులు నియామకానికి అర్హత సాధిస్తారు. గ్రేడ్ 3 క్లర్క్ పోస్టుల అర్హత పరీక్షలో ఉత్తీర్ణులు కాని వారసులను క్యాటగిరి ఒకటి జనరల్ అసిస్టెంట్ గుర్తింపు ఉద్యోగ అవకాశం లభించనున్నది.ఈ కార్యక్రమంలో సింగరేణి యాజమాన్యం తరపు న జీఎం(పర్సనల్) ఐఆర్ పీఎం కవితా నాయుడు, జీఎం(యాజ్) వై.రాము రామి రెడ్డి, జీఎం(వెల్ఫేర్) వెంకట రామి రెడ్డి, జీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం (ఏఐటీయుసి) తరపున అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ కే.రాజ్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు కే.సారయ్య, వై.వి.రావు, ఏజీఎం(పర్సనల్) కే.అజయ్ కుమార్ మరియు ఏఐటీయుసి కేంద్ర ఉపాధ్యక్షులు వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ సెక్రెటరీ ఎస్.రమణ మూర్తి పాల్గొన్నారు.

## వికారాబాద్ పట్టణంలో మిలాద్ -ఉన్ -నబి సంబరాలు

ఈద్ ముబారక్ పవిత్రమైన రోజు అలాహ్ దీవెనలు మీ కుటుంబాలపై మెండుగా ఉంటాయి

మైనార్టీ సోదరులందరూ ఐక్యతతో కలసికట్టుగా ర్యాలీ



వికారాబాద్ నియోజకవర్గ లోకల్ గైడ్ :మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ సర్ఫరాజ్ నవాజ్ వికారాబాద్ కేంద్రంలోని ఆలంపల్లి దర్గా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహిస్తూ ఈద్ ఏ మిలాద్ ఉన్ నబి ముబారక్ ప్రవక్త బోధనలు శాంతి ధర్మ మార్గంలో నడిపిస్తాయి ప్రవక్త మహమ్మద్ జ్ఞానం మీ హృదయాలను ప్రశాంతవంతం చేస్తాయి ఈద్ ముబారక్ పవిత్రమైన రోజున అల్లాహ్ దీవెనలు మీ కుటుంబానికి పుష్కలంగా ఉంటాయి ఈద్ మీ జీవితంలో ఆధ్యాత్మిక ఎదుగుదల ఆనందాన్ని ప్రవక్త పుట్టిన రోజున ప్రేమ ఆనందం కృతజ్ఞతలు మీ పైన మెండుగా ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో శుక్రవారం మిలాద్-ఉన్-నబి సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న మైనార్టీ నాయకులు గయాస్ షఫీ సర్ఫరాజ్ ఖలీద్ జాహురోద్దీన్ మైనార్టీ మత పెద్దలతో మరియు యువకులతో కలిసి పాల్గొనడం జరిగింది

## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్ నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మి నర్సింమా స్వామి దోస్తీ టీ స్టాల్ షాపు ను షాద్ నగర్ ఎమ్మెల్యే , ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.అనంతరం షాపు యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు అగ్గనూరు బస్వం,చెంది తిరుపతి రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, అన్వర్, దయానంద్ గుప్తా, దర్శన్ ,తదితరులు పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబీ సందర్భంగా జనగామ ఏరియా హాస్పిటల్ లో మహా రక్తదాన శిబిరం



జనగామ జిల్లా. లోకల్ గైడ్):-ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా టీఎస్ మేసా మరియు హం సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిలాద్-ఉన్ నబి మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా జనగామ ఏరియా హాస్పిటల్ లో మహా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా జనగామ డిసిపి రాజా మహేంద్ర నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఇట్టి శిబిరాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని రక్తదానం చేయడం వల్ల ఎందరో ప్రాణాలు కాపాడిన వాళ్ళం అవుతామని రక్తదానం శిబిరం నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు అలాగే జనగామ ప్రాంత ప్రజలకు మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలియజేశారు. హమ్ సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులుమహమ్మద్ యాకుబ్ పాషా మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా శుక్రవారం రక్తదాన శిబిరంలో కుల మతాలకు అతీతంగా పాల్గొని రక్తదానం చేయడం ఆదర్శప్రాయమని ఇది ఒక గంగా జమున తహజీబ్ అని ఇట్టి రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రక్తదాన శిబిరం నిర్వహించామని రాబోయే రోజుల్లో కూడా ఇలాగే కొనసాగిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టిఎస్ మేసా జిల్లా అధ్యక్షులు అంకుషావలి., హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకూబ్ పాషా. తహసీన్ ఇస్మాయిల్ . అజారుద్దీన్. మల్లిగారి రాజు. గౌస్ భాయ్. జాంగిర్. హర్షత్ రహమాన్. ఖదీర్ భాయ్ టీచర్, అలీమ్. జాంగిర్. అలిమ్. సయ్యద్ రిజ్వాన్. సాజిద్ భాయ్ .ఆసిఫ్. భాయ్. తదితరులు పాల్గొన్నారు

## రఘు చిల్డ్రన్ మరియు జనరల్ హాస్పిటల్ ను ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్ నగర్ పట్టణంలోని మహబూబ్ నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన రఘు చిన్న పిల్లల మరియు జనరల్ హాస్పిటల్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అగ్గనూర్ బస్వం,చెంది తిరుపతి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,అన్వర్,విజయ కుమార్ రెడ్డి,చిన్నారెడ్డి, జయవర్ధన్ రెడ్డి,రఘునందన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## చంద్రగ్రహణం సందర్భంగా మల్లికార్జున స్వామి ఆలయం మూసివేత



వరంగల్ ( లోకల్ గైడ్ ) : వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఐనవోలు మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు చంద్ర గ్రహణం సందర్భంగా సెప్టెంబర్ 07 ఆదివారం రోజున మధ్యాహ్నం 1:00గంటలకు దేవాలయం మూసి, స్వామి వారి దర్శనము, ఆర్జిత సేవలను నిలిపివేయబడును. తిరిగి దేవాలయమును సెప్టెంబర్ 8 సోమవారం రోజున ఉదయం 6:00గంటలకు దేవాలయ సంప్రోక్షణ అనంతరం భక్తులకు దర్శనం కల్పించబడునని దేవాలయ కార్యనిర్వహణాధికారి కె.సుధాకర్, ఛైర్మన్ కమ్మగోని ప్రభాకర్ తెలిపారు. ఇట్టి విషయాన్ని భక్తులు గమనించగలరని సూచించారు.

## సర్వ మానవాళికి ప్రవక్త విశ్వ కారుణ్యమూర్తి మహమ్మద్ ప్రవక్త

సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

1500సం జన్మదినం సందర్భంగా ఎఎస్డబ్ల్యు,ఎఎస్జె, రైల్వే మస్జిద్ కమిటీ పండ్లు పంపిణీ




కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):అంజుమన్ వెల్ఫేర్ సొసైటీ మరియు ఐలే సున్నత్ వల్ జమాత్, రైల్వే మస్జిద్ కమిటీ కలిసి మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా శుక్రవారం కొత్తగూడెం జిల్లా ఏరియా ఆసుపత్రిలో రామవరం మాతా శిశు ఆసుపత్రిలో పేషెంట్లకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా చేతుల మీదుగా ప్రారంభించి అందించరు. ఈ కార్యక్రమంలో ఏఎస్జె చైర్మన్ ఎంఎ రజాక్, ఏడబ్ల్యుఎస్ అధ్యక్షులు ఎండీ అమీర్ ఖాద్రి, ఎస్.కె ఖాజా బాబా, కరీం ఖాద్రి, హుస్సేన్, యూసుఫ్, ఖమర్, బాబు జాని ఖాన్, జమాల్, అక్బర్, నయీమ్,యాసీన్, అన్వర్ ఖాద్రి, యాకూబ్ ఖాద్రి, షఫీ ఖాద్రి , మహబూబ్ ఖాద్రి, శమీయుద్దీన్, యూసుఫ్ మరియు మజీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రారంలోని శ్రీ గణేష్ గడ్డ ఆలయంలో వినాయక నవరాత్రుల

-ప్రత్యేక పూజలు పాల్గొన్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి దంపతులు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా రుద్రారం గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ గణేష్ గడ్డ ఆలయంలో వినాయక నవరాత్రుల సందర్భంగా కుటుంబ సమేతంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో లావణ్య, ఆలయ అర్చకులు, పెద్దలు సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. భక్తులు విశేషంగా పాల్గొని, విఘ్నేశ్వరుని కృపతో ప్రజలందరూ ఆరోగ్య సౌఖ్యాలతో, సుఖశాంతు లతో ఉండాలని ప్రార్థనలు చేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నిండుగా కనిపించింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వర స్వామి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )లో నవ భారత్ గణేష్ మండల్ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడు వద్ద షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా 8వ, 22వ వార్డులో ప్రతిష్టించిన గణనాథుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,అగ్గనూర్ బస్వం, శ్రీకాంత్ రెడ్డి,రఘుమ రెడ్డి, నల్లమోని శ్రీధర్,యాదిగిరి యాదవ్, జయ ప్రకాష్,శంకర్, అనిల్ కుమార్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే గాంధీని కలిసిన

-శ్రీరామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పిఎస్సి చైర్మన్, ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీని శ్రీరామ్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి కాలనీలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వివరించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వాటిని త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తుల శివకుమార్ఎమ్మెల్యే గాంధీకి అభిమాన సూచికగా తన పెయింటింగ్ బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు టి.వి.రమణ, ప్రసాద్ రావు, డాక్టర్ మల్లేష్, శ్రీనివాస్, పుల్లయ్య, ఈశ్వరయ్య, రంగనాయకు లు, రఫీ, రత్నరాజు, రంగారెడ్డి, ధనుజయ్, శ్రీరామ్‌నగర్ యూత్ సభ్యులు కార్తీక్ శ్రీనివాస్, వీరన్న, వెంకటేష్, శివ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు



## ఈనెల10న జరగబోయే హెల్త్ క్యాంపునుజయప్రదం చేయండి

అధ్యక్షుడు మాలే రాజేందర్ గౌడ్ కొల్లాపూర్ టియుడబ్ల్యూజే (ఐజేయు)



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :ఏశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ నెల 10న జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల మెగా హెల్త్ క్యాంపుయూనియన్లకు సంఘాలకు అతీతంగా జర్నలిస్టులు తరలిరండీబికొల్లాపూర్ నియోజక వర్గంలోని జర్నలిస్టులు అందరూ మెగా హెల్త్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు.నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘం (ఐజేయు) యూనియన్ కొల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు మాలే.రాజేందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బోల్గ0.వెంకటస్వామి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సమాజం కోసం అనునిత్యం పాటు పడుతున్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరిరక్షణ కోసం యశోద ఆసుపత్రి వారి సంపూర్ణ సహకారంతో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( ఐజేయు ) ఆధ్వర్యంలో ఈనెల 10న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే ఉచిత మెగా హెల్త్ క్యాంపును జర్నలిస్టు కుటుంబాలందరూ యూనియన్లకు అతీతంగా సద్వినియోగం చేసుకోవాలని అధ్యక్షుడు మాలే.రాజేందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బోల్గ0.వెంకటస్వామి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలకు ప్రజలకు వారదులుగా పనిచేస్తున్న జర్నలిస్టులు ఉరుకుల పరుగుల నిత్య జీవితంలో వారి ఆరోగ్యాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తించి టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కమిటీ ఉచితంగా మెగా హెల్త్ క్యాంప్ ను నిర్వహించాలని తలపెట్టినట్లు తెలిపారు.హైదరాబాద్ యశోద ఆసుపత్రి మలక్ పేట బ్రాంచ్ వారిచే రక్త, మూత్ర పరీక్షలు,గుండె పరీక్షలు,ఈసిజీ,టుడిఈకో, ఎముకల్లోని కాల్షియం ( బిఎండి) వంటి వాటికి ఉచితంగా టెస్టులు జరిపి గైనకాలజిస్ట్ స్త్రీల వైద్య నిపుణులు,జనరల్ మెడిసిన్,గుండె సంబంధిత వైద్యులు,న్యూరాలజీ,ఎముకల వైద్య నిపుణులతో ఉచిత మందులు ఉచిత వైద్యం అందించనున్నట్లు తెలిపారు.జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో ఉదయం 9 గంటలకు జర్నలిస్టుల మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభం అవుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర కమిటీ ముఖ్యులు హాజరవుతారని అన్నారు.ఈ మెగా హెల్త్ క్యాంపును యూనియన్లకు అతీతంగా కొల్లాపూర్ నియోజకవర్గంలోని కొల్లాపూర్ కోడెర్,పెంట్ల వెల్లి, పెద్దకొత్తపల్లి, చిన్నంబావి,విపనగండ్ల, పానగల్ మండలలాలకు చెందిన జర్నలిస్టు కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఒక గురువు ప్రేరణతోనే తాను ఐఏఎస్

విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణ శిల్పులు

కలలని నిజం చేసే గురువులు

స్ఫూర్తిదాయక వ్యక్తులుగా సర్వేపల్లి రాధాకృష్ణ, అబ్దుల్ కలాం,

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా,తరగతి గదిలో ఉపాధ్యాయుడి బోధనలే విద్యార్థి జీవితానికి మార్గదర్శకం అవ్వాలి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్,నాగర్ కర్నూల్ జిల్లా గిరిజన ఆశ్రమ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు ఐటీడీఏ పరిధిలో శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని పటేల్ ఫంక్షన్ హాల్ లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలకు చెందిన 151 మంది ఉత్తమ ఉపాధ్యాయులను



జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పిఓ ఐటీడీఏ రోహిత్ గోపిడి, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చందన, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర స్పోర్ట్స్ అధికారిని జ్యోతి లతో కలిసి ఆశ్రమ పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులను కలెక్టర్ శాలువాలతో సత్కరించారు,నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.. ఒక వ్యక్తి కష్టపడి సాధన చేస్తే ఏ స్థాయికి అయినా ఎదగవచ్చని సాక్షాత్కార రూపం సర్వేపల్లి రాధాకృష్ణ గారేనని అన్నారు. ఆయన జీవితాన్ని ఒక స్ఫూర్తిదాయక గాథగా వర్ణిస్తూ, ఆ స్థాయికి చేరుకోవడానికి శ్రమ, అంకితభావం, విద్యపై ఉన్న అపారమైన ప్రేమ ప్రధాన కారణాలని వివరించారు. ఉపాధ్యాయ వృత్తి సాధారణ ఉద్యోగం కాదని, అది ఒక నోబెల్ వృత్తి అని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. మన జీవిత దిశను నిర్దేశించే, మన వ్యక్తిత్వాన్ని మలిచే గొప్ప శక్తి ఉపాధ్యాయుడి చేతుల్లోనే ఉంటుందని, ఈ సత్యంపై ఎటువంటి సందేహం లేదని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మరో గొప్ప వ్యక్తిని కూడా గుర్తు చేసుకున్నారు. భారత దేశం గర్వించదగిన శాస్త్రవేత్త, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం గారు కూడా ఒక ఆదర్శ ఉపాధ్యాయుడని, ఆయన తన జీవితమంతా విద్యార్థులకోసం, వారి కలలకోసం అంకితం చేశారని అన్నారు. కలాం గారి వినయంతో కూడిన వ్యక్తిత్వం, ఆయన బోధన పట్ల ఉన్న ప్రేమ ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుందని గుర్తుచేశారు.విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల ప్రభావం ఎప్పటికీ చెరిగిపోదని ఆయన మరోసారి హృదయపూర్వకంగా పేర్కొన్నారు. వారు బోధించే అంశాలు, పాఠాలు తెలిసో తెలియకో విద్యార్థుల మనసుల్లో జీవితాంతం నిలిచిపోయే ముద్ర వేస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఒక గురువు ఉంటాడని, ఆ గురువు ప్రేరణతోనే చాలా మంది గొప్ప స్థానాల్లోకి ఎదుగుతారని స్పష్టం చేశారు.తన వ్యక్తిగత జీవిత అనుభవాన్ని పంచుకుంటూ, నాకు కూడా ఒక గురువు ఇచ్చిన ప్రేరణ, బోధనలే నన్ను ఈ రోజు ఐఏఎస్ అధికారిగా మార్చాయి. అది నా జీవితంలోనే గొప్ప గర్వకారణం అని అన్నారు. తన ప్రసంగాన్ని ముగిస్తూ, ఉపాధ్యాయుల సేవలు, వారి త్యాగం, వారి కృషి సమాజ నిర్మాణానికి ఎంత ముఖ్యమో ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చందన మాట్లాడుతూ..... గిరిజన పాఠశాలల విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి చేయాలని, మారుమూల గిరిజన ప్రాంత విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడి, వారి జీవితంలో వెలుగులు నింపేలా మార్గదర్శకం అవ్వాలని ఆమె ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సూచించారు.పిఓ ఐటీడీఏ రోహిత్ గోపిడి మాట్లాడుతూ.... ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసే విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడాలని, ప్రతి విద్యార్థి ఎదుగుదల వెనుక ఒక ఉపాధ్యాయుడు ఉంటాడని, విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ సహాయ అధికారిని యాదమ్మ, ఐటీడీఏ ఆశ్రమ పాఠశాలల పర్యవేక్షణ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగిస్తే ఇక తిరుగుబాటే..!

**గిరిజన యువ నేత ఆకాష్ నాయక్ ప్రభుత్వంపై ఆగ్రహం**

**గిరిజనుల భవిష్యత్తుతో చలగాటమాడితే ఖబర్దార్...! లంబాడాలపై అసత్య ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యేలను కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేయాలి . తెల్లం వెంకట్రావు,సోయం బాబురావులపై తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలి**



(లోకల్ గైడ్ షాద్ నగర్ )ఎస్టీ జాబితా నుంచి బంజారా, లంబాడీ, సుగాలి గిరిజనులను తొలగించాలన్న కుట్రను ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని గిరిజన యువ నాయకుడు ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు. 1976లో అధికారికంగా ఎస్టీ జాబితాలో చేర్చబడిన లంబాడీలను, ఇప్పుడు రాజకీయ లాభాల కోసం వెనక్కి నెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మా గిరిజన హక్కులను కాజేయాలని చూస్తే ఇక మేము నిశ్చలంగా కూర్చోము. లంబాడీలు, గిరిజనులు, బంజారాలు ఒకే గొంతుతో ఐక్యమత్యంగా ఉద్యమిస్తారు. ఈ అన్యాయం జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా ఆందోళనలు రగులుతాయి. రాస్తారకాలు, బందులు, నిరసనలు తప్పవు. మా భవిష్యత్ తరాలకు అన్యాయం జరగకుండా చివరి వరకు పోరాడతామని ఆకాష్ నాయక్ స్పష్టం చేశారు.ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలతో గిరిజన సమాజాన్ని విభజించకూడదని హెచ్చరించిన ఆయన, మా ఉనికి, మా గుర్తింపు, మా హక్కుల కోసం అవసరమైతే తిరుగుబాటుకే సిద్ధం అవుతాము. ఇది కేవలం లంబాడీల సమస్య కాదు, ఇది గిరిజనుల గౌరవం, భవిష్యత్తు అని గట్టిగా పేర్కొన్నారు.గిరిజన సమాజం మొత్తం ఈ అంశంపై అప్రమత్తంగా ఉండాలని, ఎస్టీ జాబితా నుంచి తొలగించే ప్రయత్నాలను అడ్డుకునేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని ఆకాష్ నాయక్ పిలుపునిచ్చారు.

## కనకదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నప్రసాద కార్యక్రమం



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):శుక్రవారం రోజు దుర్గా కాలనీ రోడ్ నెం.1, శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ 29 వ సంవత్సర లుగా గణేష్ ఉత్సవాలు ఘనంగా జరుపు తున్నారు శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో దుర్గ కాలనీ వాసులు దాదాపు 500 మంది హాజరైయ్యారనీ



తెలిపారు.విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులతో కాలని వాసుల ఆరోగ్యం, ఆనందం, సౌభాగ్యం కలగాలని ఆ దేవుడిని కృప కటాక్షం కలగాలని మొదట కుంకుమ పూజ నిర్వహించి, అనంతరం అన్నప్రసాదా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ అన్నప్రసాద కార్యక్రమ నిర్వాహకులు గా బైరి శ్రీనివాస్- రమ బైరి సంతోష్ కుమార్- కీర్తన, బైరి శ్రీరామ్, బైరి రతన్, రణ జై ఇండ్ల కమల్ కుమార్, అనిల్ కుమార్, కిరణ్ కుమార్(పెద్ద), ఇండ్ల కిరణ్ కుమార్ (చిన్న) ధ్రువ తేజ్, ప్రజ్వల్ తేజ్ యలుగు జితిన్ కుమార్, నెలల ప్రశాంత్ , గీత్ చరణ్ కుమార్ జై చరణ్ కుమార్ జయదీప్, రణదీప్, గుడిపోయిన అనిల్, దామెర శ్రీధర్, దామర సతీష్, రాహుల్ సాయి, కలిమి నిఖిల్, కలిమి వినయ్, దామెర మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామలోని పిఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ బాయ్స్ లో పనిచేసిన మిర్యాల రమేష్ హిందీ కి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు.




జనగామ జిల్లా. లోకల్ గైడ్ ప్రతినిధి ):-సెప్టెంబర్ 5 గురు పూజోత్సవం సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ హిందీ గా పనిచేసి ఆగస్టు 31వ తేదీన పదవీ విరమణ పొందిన మిరియాల రమేష్ మూడు దశాబ్దాలకు పైగా తన ఉత్తమ విద్యా బోధనతో ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దినందుకు మరియు తను ఏర్పాటు శాలలో పనిచేసిన ఆ పాఠశాలలోని మౌలిక వసతుల అభివృద్ధికి దాతలను ప్రోత్సహిస్తూ నిధులను సమకూర్చినందుకు గాను రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శుక్రవారం శిల్పకళా వేదిక లో ఏర్పాటుచేసిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొల్లం మహిపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు బొగ్గారపు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఎండి జలీల్ రాష్ట్ర బాధ్యులు కేశవ రెడ్డి షఫీ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ లో గణేష్ నిమజ్జన శోభాయాత్ర కు విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు .

**180 సీసీ కెమెరాలు, 508 మంది పోలీసులతో కట్టు దిట్టమైన భద్రత.**

**డీజేలు పరిమితికి లోబడి వినియోగించాలి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల.**



నిర్మల్ : లోకల్ గైడ్ :నిర్మల్ పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్రను శాంతియుత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. దీంట్లో భాగంగా జిల్లా ఎస్పీడా. జి. జానకి షర్మిల శోభాయాత్ర వెళ్ళే మార్గాన్ని,పర్యవేక్షించారు.పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద,నిమజ్జన ఘాట్ల వద్ద 180 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని నేరుగా కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయడం జరిగింది.ప్రతి కదలికపై డేగ కన్ను వేసి పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను నియమించారు. మొత్తం 508 మంది పోలీసు సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా బందోబస్తు ఏర్పాటు చేయగా, ఇందులో జిల్లా ఎస్పీ తో పాటు, ఒక అడిషనల్ ఎస్పీ, ఇద్దరు ఏ ఎస్పీ లు,11 మంది ఇన్స్పెక్టర్లు,31 మంది ఎస్ఐ లు,106 మంది ఏ ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్,323 మంది కానిస్టేబుల్స్,31 మంది మహిళా పోలీసులు ఉన్నారు.రూట్‌మ్యాప్ ప్రకారం ప్రతి మలుపు వద్ద అదనపు సిబ్బందిని నియమించారు.శోభాయాత్ర మార్గంలో ధార్మిక స్థలాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు. డీజే సౌండ్ వ్యవహారంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు నియమ నిబంధనల ప్రకారమే వినియోగించుకోవాలని హెచ్చరించారు. ఆదేశాలు ఉల్లంఘించినవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నిమజ్జన శోభాయాత్రలో ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. ప్రజలు పోలీసులు ఇచ్చిన సూచనలను పాటించి, శాంతియుత



వాతావరణంలో గణేష్ నిమజ్జన ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలియజేశారు.ఈ పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తో పాటు, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన, పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఆర్ ఐ (అడ్మిన్) రామ్ నిరంజన్, సిబ్బంది ఉన్నారు.

## పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని వినాయకుని నిమజ్జనం.



పాలకుర్తి (లోకల్ గైడ్)పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొలువుదీరిన మట్టి వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు శోభాయమానంగా కొనసాగి ఈరోజుతో ముగిశాయి. నవరాత్రుల చివరి రోజు సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో గణపతిని కదిలించి నిమజ్జనానికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఏటా గణనాథుని ఆశీస్సులతోనే మన ప్రాంతానికి శ్రేయస్సు చేకూరుతుంది. ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని కోరుకుంటున్నాను. సామరస్యంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో నవరాత్రి ఉత్సవాలను ముగించడం ఆనందదాయకం అని తెలిపారు.టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల మధ్య ఐకమత్యాన్ని పెంపొందించే శుభ సందర్భాలు నేటి యువతలో భక్తి, సాంప్రదాయ విలువలను పెంపొందించడంలో ఇలాంటి వేడుకలు ముఖ్య పాత్ర పోషిస్తాయి అని అన్నారు.తరువాత గణపతిని ఘనమైన ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ ఊరేగింపులో పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. డప్పులు, భక్తిగీతాలు, సాంప్రదాయ నృత్యాలతో ఊరేగింపు మరింత ఉత్సాహభరితంగా సాగింది.గణనాథుని నిమజ్జనంలో నియోజకవర్గ ప్రజలు కూడా భారీగా పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. చివరగా గణనాథుని నిమజ్జనం జరిపి నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా ముగించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల స్థాయి నాయకులు, పార్టీ శ్రేణులు, మహిళా నాయకులు, అనేక మంది భక్తులు పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

## దేవాదుల లేకపోతే జనగామ ఎడారే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి (లోకల్ గైడ్)లింగాల ఘనపూర్ మండలం నవాబ్ పేట రిజర్వాయర్ నుండి నీటి విడుదల కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల్ల కిరణ్ కుమార్, పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్వినిరెడ్డి పాల్గొన్నారు. రిజర్వాయర్ గేట్లను ప్రారంభించి నీటిని విడుదల చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. ఆనాడు దేవాదుల నిర్మాణం దేవతలకే సాధ్యం కాదని అన్నారు. ఈనాడు దేవాదుల లేకపోతే జనగామ ప్రాంతం ఎడారిగా మారేది. రైతుల కోసం ఈ ప్రాజెక్టు ఎంత ముఖ్యమో ప్రతి ఒక్కరూ గ్రహించాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం పెండింగ్ పనులన్నీ పూర్తి చేసి రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించేందుకు కట్టుబడి ఉంది" అని తెలిపారు. గత ప్రభుత్వం దేవాదులను పట్టించుకోలేదు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ పాలసీ. అందులో భాగంగానే దేవాదుల ప్రాజెక్టు మిగిలిన పనులకు పెద్దపీట వేస్తున్నాం. దేవాదుల మూడో దశలో ఆరవ ప్యాకేజీ సవరించిన అంచనాలకు క్యాబినెట్ ఆమోదం లభించింది. రూ.1015 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ పనులు పూర్తైతే నాలుగు నియోజకవర్గాల్లో 78 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. నవాబ్ పేట రిజర్వాయర్ ద్వారా మూడు మండలాల్లో 43 వేల ఎకరాలు లాభపడతాయి. దేవరుప్పుల, లింగాల ఘనపూర్, గుండాల మండలాల్లో ఒక్క పంటకే కాకుండా రెండు పంటలకు సాగునీరు అందించగలుగుతాం. ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీరు విడుదల అవుతుంది కాబట్టి రైతులు సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, దేవాదుల చీఫ్ ఇంజనీర్ సుధీర్, ఈఈలు, ఆర్డీవోలు, తహసీల్దార్, ఎంపీడీవోలు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు. నీటి విడుదలతో ప్రాంతీయ రైతుల్లో ఆనందం నెలకొంది.

## జిఎస్టి తగ్గింపుతో... కోట్లాది పేద కుటుంబాలకు ఊరట.



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :ప్రధాని నరేంద్ర మోడీ చారిత్రాత్మక నిర్ణయం వల్ల ఈ దేశంలోని పేద మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందని రూరల్ మండల అధ్యక్షులు కేతూరి నారాయణ అన్నారు.శుక్రవారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో బస్టాండ్ చౌరస్తాలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందిఈ సందర్భంగా.మాజీ మండల అధ్యక్షులు తమటం సాయికృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో ఆరోగ్య భీమా, మెడికల్ పరికరాలపై 0% %+ు% మోదీ అద్భుతమైన నిర్ణయమని కొనియాడారు.వ్యవసాయం, విద్య, రవాణా రంగాల్లో %+ు% తగ్గింపుతో రైతులకు వ్యాపారులకు,పేద మధ్యతరగతి ప్రజలకు భారీ ఊరట అని అన్నారు.%+ు% తీసుకొచ్చినప్పుడు పేదప్రజలపై మోదీ గబ్బర్ సింగ్ ట్యాక్స్ అంటూ ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ... నేడు మోదీ నిర్ణయంతో పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుంటే, జీఎస్టీ రేట్లు సవరించడం వల్ల రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని మొండి వాదనకు కాంగ్రెస్ నాయకులు తెరలేపారు. కాంగ్రెస్ పార్టీకి పేదలపై చిత్తశుద్ధి ఉంటే బహిరంగంగా ఈ నిర్ణయం స్వాగతించాలని బిజెపి డిమాండ్ చేస్తుంది.

## వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి

20వ వార్డు మాజీ కౌన్సిలర్ జైదుపల్లి మురళి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): వికారాబాద్ పట్టణ కేంద్రంలోని రాజీవ్ గృహకల్ప లో భజరంగ్ దళ్ శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం 20వార్డ్ రాజీవ్ గృహకల్ప లో జైదుపల్లి మురళి ఆధ్వర్యంలో బజరంగదళ్ యూత్ కమిటీ ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వికారాబాద్ నియోజకవర్గ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జిల్లా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ..... గణనాథుడి ఆరాధనతో ప్రతి ఇంట సంతోషం,ఐశ్వర్యం, అభివృద్ధి నిండాలని కోరుకున్నన్నారు.ఈ పండుగ మనలో భక్తి,శక్తి మాత్రమే కాక ఐకమత్యం, స్నేహభావాన్ని పెంపొందిస్తుందన్నారు. పర్యావరణానికి హాని కలగకుండా మట్టి గణపతులను ప్రతిష్ఠించడం ఆనందదాయకమన్నారు. యువత పూజలతో పాటు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో తెలంగాణ



ప్రాంతమంతా మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు.నవరాత్రి ఉత్సవాల్లో ప్రజలందరికీ పూజ ఫలితం కలగాలని ఆయన కోరుకున్నారు.ఈ పూజ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,యూత్ నాయకులు, 20 వార్డు కౌన్సిలర్ జైదిపల్లి మురళి బజరంగ్ దళ్ యూత్ కమిటీ సభ్యులు ప్రవీన్, ఎలియా, రుద్ర భరత్ రాజీవ్ గృహకల్ప కాలనీ వాసులు,భక్తులు పాల్గొన్నారు.

## మాల మహానాడు ఉపాధ్యక్షులుగా వికారాబాద్ జిల్లా వాసి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) తెలంగాణ రాష్ట్ర మాలమహానాడు ఉపాధ్యక్షులుగా కె. అనంత రాములు నియామకం, జాతీయ మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండలం మద్గుల్ చిట్టంపల్లి గ్రామానికి కు చెందిన కొత్తగాడి అనంతరాములు ను నియమించడం జరిగింది. అలాగే అనంతరాములు మాట్లాడుతూ, జాతీయ మాల మహానాడు కమిటీ అంత పెద్ద బాధ్యత అప్పగిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది అలాగే బడుగు బలహీన వర్గాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వాళ్ల అభ్యున్నతి కోసం పాటుపడతానని ఇంత పెద్ద బాధ్యతను నాపై ఉంచినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. మరియు తెలంగాణ రాష్ట్రములో మాల జాతి హక్కుల కోసం మరియు బహుజనుల హక్కుల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలుపడం జరిగింది

## కార్మిక హక్కులు రక్షిస్తేనే కొమురయ్యకు మనమిచ్చే ఘననివాళి

**సింగరేణి కార్మికుడు అనుభవించే ప్రతిహక్కు కొమరయ్య పోరాట ఫలమే**

**కొమురయ్య పోరాట స్ఫూర్తితో హక్కులు కాలరాసే కేంద్రంపై ఉద్యమించాలి**

**వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెంలో ఘనంగా కొమరయ్య 29వ వర్ధంతి**



కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):ఎన్నో పోరాటాలు, ప్రాణత్యాగాలతోని ాధించుకున్నసాధించుకున్న హక్కులను రక్షించుకుంటూ, నూతన హక్కులు సాదించుకుంటేనే యూనియన్ కొమురయ్యకు మనమిచ్చే ఘన నివాళి అని, ఆ దిశగా యూనియన్ కార్యకర్తలు కార్మికుల పక్షాననిలబడి పోరాడాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి, యూనియన్ వ్యవస్థాపక సభ్యులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు మనుబోతుల కొమురయ్య 29వ వర్దంతిని ఏఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సింగరేణి ప్రధాన కార్యాలయం వద్ద కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం రుద్రంపూర్ ఏరియాలో నూతనంగా ఏర్పాటుచేసిన కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం యూనియన్ కొత్తగూడెం బ్రాంచి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ సింగరేణి కార్మికవర్గానికి కొమురయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని, నేడు కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక కొమురయ్య పోరాటం, త్యాగం ఉందని కొనియాడారు. సింగరేణిలో ఎనిమిది గంటల పనివిధానాన్ని సాధించిన ఘనత కొమురయ్యదేనన్నారు. విచ్చలవిడిగా కొనసాగుతున్న కాంట్రాక్టు విధానాన్ని కొమురయ్య పోరాటాల ఫలితంగానే వెనక్కు పంపించగలిగాడని, ఆనాడు బావుల్లో పనిచేసే మహిళా కార్మికులకు సర్ఫేస్ ఉద్యోగాలు కల్పించడంలో, పది సంవత్సరాలలోపు పిల్లలతో పనిచేయించుకునే విధానాన్ని వ్యతిరేకించిబాల కార్మిక వ్యవస్థకు అనాడే స్వస్థిపలికించాడని కొనియాడారు. రేగే, జాదవ్ కమిటీల ద్వారా, ముజుందాస్, దాస్గుప్తా, రఘునాథ్ రెడ్డి అవార్డుల ద్వారా, పలు జాతీయ వేతన ఒప్పందాలు, సమ్మెపోరాటాల ద్వారా కార్మికులకు ఎన్నో హక్కులు సాధించిపెట్టిన ఘనత కేవలం కొమురయ్యకే దక్కుతుందని పేర్కొన్నారు. నేటి పాలకులు, యాజమాన్యాలు తిరోగమనరీతిలో పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కాంట్రాక్టీకరణ, ప్రైవేటీకరణవైపు పయనిస్తూ కార్మికులను కష్టాల్లోకి నెట్టుతున్నారని, వారి విధానాలకు చరమగీతం పాడటానికి సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరగబోయే పోరాటాలు, ఉద్యమాల్లో కార్మికులు పాల్గొని సింగరేణి సంస్థను కాపాడుకోవాలని, కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రంపై తిరగబడి హక్కులు, చట్టాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్, ఉప ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, కేంద్రకమిటీ నాయకులు జి వీరాస్వామి, వైవి రావు, జి వీరాస్వామి, వంగ వెంకట్, వి. మల్లికార్జున్, ఎస్ వి రమణమూర్తి, ఎస్ సుధాకర్, జె గట్టయ్య, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, కిష్టాఫర్, ఎస్ నాగేశ్వరావు, సముద్రాల సుధాకర్, హుమాయూన్, కృష్ణయ్య, సందెబోయిన శ్రీనివాస్, తోట రాజు, కొమురయ్య కుటుంబ సభ్యులు డాక్టర్ శైలజ, సాత్విక్, తదితరులు పాల్గొన్నారు.

## లింగారెడ్డిగూడ లో ఒకే ఒక్క గణపతి

43 సంవత్సరాలుగా ఒకే ఒక్క గణపతి

ఇది లింగారెడ్డిగూడెం గ్రామస్తుల ప్రత్యేకత..

గ్రామస్తుల ఐక్యతకు, ప్రత్యేకతకు నిదర్శనం

భజన పాటలతో ప్రత్యేక పూజలు





( లోకల్ గైడ్ షాద్ నగర్ )గల్లి గల్లిలో గణపయ్య.. వార్తలు మనం తరచూ చూస్తుంటాం.. పట్టణాన్ని వదిలి పల్లెకు పాకిన ఈ సంస్కృతి విస్తరించి గ్రామాలకు కూడా వ్యాపించింది. ప్రస్తుతం ప్రతి గ్రామంలోని వీధివీధిలో వినాయకుడు దర్శనమిస్తున్నాడు. కానీ లింగారెడ్డిగూడెం రూటే వేరు.. 43 ఏళ్లుగా ఈ గ్రామంలో గణపయ్య ఒకే ఒక్కడుగా ఏకచిత్రాధిపత్యాన్ని కొనసాగిస్తున్నాడు. పార్టీలు వేరైనా, విధానాలు వేరైనా గణపతి విషయంలో మాత్రం గ్రామస్తులంతా ఒకే తాటిపై నిలబడి తమ ప్రత్యేకతను చాటుతున్నారు. సరిగ్గా 43 సంవత్సరాల క్రితం రెడ్డి సంఘం భవనంలో వినాయకుడి ప్రతిమను ప్రతిష్టించడం జరిగింది. గ్రామ పెద్దలు చల్లా సుదర్శన్ రెడ్డి, చల్లా పెద్ద వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిరాటంకముగా కొనసాగుతూ వచ్చింది. ప్రస్తుతం అమరలింగేశ్వర భజన మండలి ఆధ్వర్యంలో ఇక్కడి గణపయ్య పూజలు అందుకుంటున్నాడు. మాజీ ఎమ్మెల్యేలు భీష్వ కిష్టయ్య, బక్కని నర్సింలు, మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి తదితర నాయకులు ఉన్న ఈ గ్రామం ఇద్దరు ఎమ్మెల్యేలను నియోజకవర్గానికి ఇచ్చింది. కానీ ఎన్ని రాజకీయ పార్టీలు ఉన్నా కలిసికట్టుగా భక్తిశ్రద్ధలతో ఊరంతా ఒక్కటై ఒకే ఒక్క వినాయకుని ప్రతిష్టించి కలిసి మెలసి కార్యక్రమాన్ని జరుపుకుంటుండడం విశేషం. ఈ సంప్రదాయాన్ని ఇలాగే కొనసాగించాలని, ఇతర గ్రామాలలో ఇది ఆదర్శంగా మారాలని కాంగ్రెస్ సీనియర్ నేత లింగారెడ్డిగూడెం అశోక్ ఆకాంక్షించారు. లింగా రెడ్డిగూడెం తన స్వగ్రామ్ అయినందుకు తను గర్వపడుతున్నట్లు తెలిపారు. తమ గ్రామంలో వినాయక వారోత్సవాల సందర్భంగా డీజేలు, మైకులు ఎలాంటి శబ్ద కాలుష్యం ఉండదని కేవలం భజనలు పూజలు మాత్రమే చేస్తామని పేర్కొన్నారు..

# కామ్రేడ్ కొమురయ్య సేవలు చిరస్మరణీయం

## -సిపిఐ కార్యదర్శి సయ్యద్ సలీం



అశ్వారావుపేట : లోకల్ గైడ్: సిపిఐ అశ్వారావుపేట మండల సమితి ఆధ్వర్యంలో సయ్యద్ మియా జానీ భవన్లో కామ్రేడ్ మనుబోతుల కొమరయ్య 29 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం మాట్లాడుతూ కామ్రేడ్ మనుబోతుల కొమరయ్య ఎన్నో ప్రజా ఉద్యమాలలో, ఏఐటియుసి ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర పోషించారని, సింగరేణి లో యూనియన్ ఏర్పడడానికి ఎంతో కృషి చేశారని, సామాన్య వ్యక్తి స్థాయి నుండి సిపిఐ, ప్రజా సంఘాలలో జాతీయ నాయకునిగా ఎదిగిన ఆయన ప్రస్థానం స్ఫూర్తిదాయకమన్నారు. కొమురయ్య సింగరేణిలో కార్మిక సంఘం నిర్మించి కార్మికుల అందరిని ఒకే గొడుగు కిందికి తీసుకురావాలని సంకల్పంతో 1942 మే 1న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ స్థాపించిన వారిలో ఒకరిగా యూనియన్ ద్వారా కార్మిక వర్గ శ్రేయస్సుకు నిరంతరం పాటుపడిన గొప్ప వ్యక్తి కొమరయ్య అని కొనియాడారు. ఆయన పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని మనమందరం ముందుకు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గన్నిన రామకృష్ణ, సిపిఐ అశ్వారావుపేట మండల కార్యదర్శి వగ్గెల అర్జునరావు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ జాకీర్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జక్కం బలరాం, ఏఐటియుసి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ముత్తు, ఏఐటియుసి లారీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్కే లాలు, పి చిన్నారావు, ఎస్.కె నాగు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గద్ద సూర్యకుమారి, పాలవలస రోహిణి, యువజన సంఘం నాయకులు కలపాల రమేష్, దూదిగం విజయ్, రాజేష్, సిపిఐ నాయకులు సత్యనారాయణ మరియు సిపిఐ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రవక్త జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం.. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా అన్నదానం...



లోకల్ గైడ్: బంట్వారం మండలంలోని తోర్మామిడి గ్రామంలో మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకోని తోర్మామిడి మైనార్టీ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చెయ్యండమైంది ఇందులో భాగంగా కులమతాలకు అతీతంగా అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా తోర్మామిడి జమే మస్జిద్ కమిటీ సదర్ మహమ్మద్ సలీం మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబీ శుభసందర్భంగా గ్రామస్థులు అందరు కలిసి మెలసి సంతోషంగా పాల్గొని మానవతా సందేశాన్ని ఇవ్వడం జరిగిందని అదే విధంగా ప్రవక్త మహమ్మద్ సల్లెలహు అలైహి వసల్లం అడుగుజాడల్లో నడవాలని పేదలకు అన్నదానం మరియు అభాగ్యులకు ఆదుకోవాలని తోటి వారితో ప్రేమానురాగాలతో ఉండాలని శాంతి, సోదరభావం, ప్రేమ మరియు న్యాయంగా ఉండాలని మంచి సందేశాన్ని ఇచ్చారని మానవాళికి దైవ సందేశాన్ని అందించిన ముహమ్మద్ ప్రవక్త జీవితం అందరికీ ఆదర్శం కావున ప్రతి ఒక్కరు ప్రవక్త జీవితాన్ని చదవాలని అదే విధంగా ఆచరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ యువకులు, గ్రామస్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి జీవితం నేటి తరానికి ఆదర్శం జిల్లా గ్రంథాలయ చైర్మన్ వీరబాబు





భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం నేటి తరానికి ఆదర్శంగా నిలవాలని పిసిసి సభ్యులు నాగ సీతారాములు, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు అన్నారు. సర్వేపల్లి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యాపక వృత్తి నుండి మొదలైన ఆయన ప్రస్థానం భారత దేశ ఉప రాష్ట్రపతిగా రాష్ట్రపతిగా ఎదిగే వరకు సాగిందని, భారత దేశ రాజకీయాల్లో ఆయన చెరగని ముద్ర వేసుకున్నారనీ, అలాంటి విద్యా కోవిధుని జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. విషయ పరిజ్ఞానం సమయస్ఫూర్తి, వాక్చాతుర్యం అత్యుత్తమ బోధన పరిణితి గల సర్వేపల్లి జీవితం నేటి తరానికి దిక్సూచి కావాలని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎందరో విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దుతూ ఉద్యోగాలు సంపాదించడానికి కృషి చేసిన గ్రంథపాలకురాలు మృదులను సన్మానించరు.

# హైదరాబాద్ కు ప్రత్యేక బస్సుల్లో .....!



కామారెడ్డి ,లోకల్ గైడ్ : హైదరాబాదులోని హైటెక్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను పొందేందుకు ఉమ్మడి నిజామాబాదు ,కామారెడ్డి జిల్లాల్లో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు . అందులో భాగంగా కామారెడ్డి జిల్లాలో గ్రామ పాలనాధికారులుగా ఎంపికైన వారిని శుక్రవారం జిల్లా కేంద్రం నుంచి హైదరాబాద్ కు 7 ప్రత్యేక బస్సుల ద్వారా రెవెన్యూ అధికారులు తీసుకువెళ్లారు. ఆ బస్సులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టర్ కార్యాలయం నుండి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. గతంలో రెవెన్యూ డిపార్ట్మెంట్లో విఆర్వోలుగా మరియు విఆర్ఏ లుగా పనిచేసి ప్రస్తుతం ఇతర డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న వారికి ప్రభుత్వం తిరిగి రెవెన్యూ డిపార్ట్మెంట్ లోకి గ్రామ పాలన అధికారులుగా నియమించడానికి పరీక్ష నిర్వహించింది. ఆ పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని కామారెడ్డి జిల్లాకు 363 మందిని ప్రభుత్వం కేటాయించింది. వారికోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి 335 మందికి హైదరాబాదుకు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో పనిచేస్తూ మళ్లీ మాతృశాఖ అయిన రెవెన్యూ శాఖలో నియామకం పొందుతున్నందుకు అభినందించి, రెవెన్యూ శాఖకు ఉత్తమ సేవలందించి మంచి గుర్తింపు పొందాలని సూచించారు. ఈ బస్సులలో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి, కలెక్టరేట్ ఏవో సయ్యద్ మసూద్ తదితరులు వెళ్లారు

# సమాజ మార్గనిర్దేశకులు ఉపాధ్యాయులు

## రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం





హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ డీఈవో, తదితరులు,హనుమకొండ: సమాజ మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులేనని రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ జిల్లా పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో పూర్వ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ని పురస్కరించుకుని గురు పూజోత్సవం, ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి డాక్టర్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, డీఈవో వాసంతి, తదితరులు పూలమాలలు వేసిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర శాసనమండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ మాట్లాడుతూ విద్య ఇచ్చిన గొప్ప అవకాశం తోనే ఈ స్థాయికి ఎదిగామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులే తనను ప్రభావితం చేశారని అన్నారు. పాఠశాల నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు తన ఉపాధ్యాయులు, అధ్యాపకుల బోధనలతో తీర్చిదిద్దడం వల్లనే ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. జిల్లాలో 1,45,294 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తుండడం చాలా గొప్ప విషయం.. అభినందనీయమని అన్నారు. కొన్ని జిల్లాల్లో చదువుకునే వారి సంఖ్య తక్కువ శాతం ఉందని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండడానికి గల కారణాలను గతంలో పరిశీలించిన అనంతరం జిల్లాలో దాదాపు 22 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసులకు నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో మాదిరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ డిజిటల్ విద్యా బోధన విధానం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. కొన్ని గ్రామాలలో వివిధ కారణాల వల్ల ఉపాధ్యాయుల సంఖ్య ఉన్నప్పటికీ విద్యార్థులు లేరని అన్నారు. శాసనమండలి సమావేశాలలో ఒకరోజు విద్య పైనే సమావేశం పెట్టామని, ఆ సమావేశంలో ముఖ్యమంత్రి సహా పాల్గొన్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. విద్యారంగంలో మనం చేయాల్సిన కృషి ఇంకా ఎంతో ఉందన్నారు. సమాజం పట్ల ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సమాజ లక్ష్యాలను చేరుకునే విధంగా విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యసన సామర్థ్యాలు మరింత మెరుగుపడాలన్నారు. అభ్యసన పద్ధతులను ఉపాధ్యాయులు మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాఠ్యాంశాలను విద్యార్థులకు అర్థమైనరీతిలో ఉపాధ్యాయులు బోధించాలన్నారు. స్ఫూర్తిగా నిలిచే ఉపాధ్యాయుల కథనాలను చదివి అదే నమూనాలో విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధనను అందించాలని కోరుకుంటామని అన్నారు. ఎంతోమంది ఉపాధ్యాయులు తమ ప్రభుత్వ పాఠశాలలకు సదుపాయాలు, విద్యార్థులకు సహాయం చేస్తుండడం చూస్తుంటామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గ నిర్దేశకుడిగా, సలహాదారుగా వ్యవహరించాలని కోరారు. విద్యారంగానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలు విజయవంతంగా అమలు కావాలన్నారు. జిల్లాలో సైన్స్ ఫెయిర్ బాగా జరుగుతున్నాయని, గతంలో మాదిరిగానే సృజనోత్సవం కార్యక్రమాలను తిరిగి ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదీన నిర్వహించాలని సూచించారు. సృజనోత్సవం కార్యక్రమం నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను బయటకు తీసుకురావడానికి దోహదపడుతుందన్నారు. ఈ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా నిలిచిన ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జీవితంలో అనుకున్న లక్ష్యం సాధించడానికి, ఎదగడానికి విద్యనే సహాయపడుతుందని అన్నారు. దేశానికి ఐఏఎస్, ఐపీఎస్, అధికారులు, వివిధ రంగాల వారిని అందించే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ఉపాధ్యాయులు ఒక్క విద్యారంగంలోనే కాకుండా ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలలో భాగస్వాములు అవుతున్నారని అన్నారు. తన దృష్టిలో ప్రతి టీచర్ బెస్ట్ యేనని, ఆర్డినరీ టీచర్ అంటూ ఎవరు ఉండరని అన్నారు. తాను వచ్చినప్పటి నుండి ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను చూస్తున్నానని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకత ప్రతిభను గుర్తించి వారిని ముందుకు నడిపేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. విలువలు కలిగిన సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఒక దేశం అభివృద్ధి చెందటం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యత పైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏదైతే బోధిస్తారో అది గుర్తుండి పోతుందన్నారు. ప్రతి టీచర్ ఏదో ఒక విషయంలో గొప్పగా ఉంటారని అందుకే ప్రతి టీచర్ ఉత్తములేనని పేర్కొన్నారు. సమాజం బాగుపడాలంటే అది ఉపాధ్యాయుల కృషితోనే సాధ్యమని అన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి డి. వాసంతి మాట్లాడుతూ పాఠశాల విద్యలో హనుమకొండ జిల్లా ముందుందని అన్నారు. జిల్లాలో 873 పాఠశాలలు ఉన్నాయని, ఒక




లక్షకు పైగా విద్యార్థులు అభ్యసిస్తున్నారని తెలిపారు. విలువలతో కూడిన భావి భారత పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యారంగంలో దేశంలోనే జిల్లాకు మంచి స్థానంలో నిలబెట్టే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. హనుమకొండ జిల్లాలో 45 పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించామని, 500 వరకు ప్రవేశాలు జరిగాయన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రవేశాలు పెరగనున్నాయని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, విద్యార్థుల పురోగతికి జిల్లా కలెక్టర్ అందిస్తున్నారని అన్నారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అనుకున్న వాటికంటే ఎక్కువ అడ్మిషన్స్ రావడం చాలా సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రగతి వివరాల నివేదికను వివరించారు. సమావేశం అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 55 మంది ఉపాధ్యాయులను డాక్టర్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , డీఈఓ వాసంతి శాలువాలు, ప్రశంసా పత్రం, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో భాగంగా ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని తెలియజేస్తూ పలువురు ఉపాధ్యాయులు స్ఫూర్తి గీతాలను ఆలపించారు. హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హై స్కూల్ విద్యార్థినులు చేసిన స్వాగతం నృత్యం ఆకట్టుకుంది. ఈ సమావేశంలో మైనారిటీ కమిషన్ సభ్యులు దర్శన్ సింగ్, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానసరాంప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, పాఠశాల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ గణపతి పూజలో అర్బన్ ఎమ్మెల్యే







నిజామాబాద్ ,లోకల్ గైడ్ : నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో నెలకొల్పిన గణేష్ మండపం వద్ద అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంగ్లేయుల కాలంలో హిందువుల ఐక్యత కోసం గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించి జనసమీకరణ చేసి స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారన్నారు. నేడు దేశంలో ఏ వాడ చూసిన గణపతి మండపాలతో కళకళలాడుతున్నాయన్నారు.ప్రతినిత్యం విధి నిర్వహణలో తీరిక లేకుండా ఉండే జర్నలిస్టులు తొమ్మిది రోజులు నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా తొమ్మిది రోజులు ప్రెస్ క్లబ్ వినాయకునికి విశేష పూజలు జరిపించిన పూజారి నరసింహమూర్తిని శాలువతో సత్కరించారు. తొమ్మిది రోజుల ఉత్సవాలలో సేవలందించిన గణపతి పూజా కమిటీ, ఫుడ్ కమిటీ, డెకరేషన్ కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ను ఘనంగా సన్మానించారు.

### లడ్డు వేలం పాట-దక్కించుకున్న సిరిగాద ప్రసాద్

ప్రెస్ క్లబ్ గణేష్ వద్ద తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న “లడ్డు” వేలం జరిగింది. వేలం పాటలో పోటాపోటీగా పలువురు పాల్గొన్నారు . గత ఏడాది రూ : 11,111 లకు ప్రెస్ క్లబ్ కోశాధికారి సందీప్ దక్కించుకున్నారు . ఈ సారి లడ్డు వేలంలో సిరిగాధ ప్రసాద్ ( చట్టం )12500 రూపాయలు పాడి ప్రెస్ క్లబ్ లడ్డును దక్కించుకున్నాడు. నిమజ్జన ఊరేగింపు తొమ్మిది రోజుల పాటు నిత్య పూజలందుకున్న ప్రెస్ క్లబ్ వినాయక వద్ద ప్రతి రోజు అన్న ప్రసాద వితరణ జరిపారు . లడ్డు వేలం పాట అనంతరం శుక్రవారం సాయంత్రం నిమజ్జనం నిర్వహించారు . నిర్వహించారు . ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఊరేగింపుగా తీసుకెళ్లారు . బ్యాండ్ మేళా ,పాటల జోష్ లో డాన్సులు చేస్తూ ప్రెస్ క్లబ్ సభ్యులు ఆనందోత్సహాలతో ఈ వినాయక నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్నారు

# : మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గమే సన్మార్గం

## వక్త మౌలానా ఉస్మాన్ రజా యజ్దాని

## -నాగర్ కర్నూల్ లో ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదినం



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లాప్రపంచంలోని సర్వ మానవాళికి మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గమే సన్మార్గమని మౌలానా ఉస్మాన్ రజా యజ్దాని అన్నారు. శుక్రవారం మొహమ్మద్ ప్రవక్త జన్మదినం”మిలాద్ ఉన్ నబీ” నీ పురస్కరించుకొని గురువారం రాత్రి జామా మస్జిద్ లో ప్రత్యేక ధార్మిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వక్త మౌలానా ఉస్మాన్ రజా యజ్దాని ఆధ్యాత్మిక బోధన చేస్తూ ప్రపంచ మానవాళికి దేవుడు పంపించిన చివరిదూత ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చూపిన మార్గమే సన్మార్గం అన్నారు. భూమి ఆకాశం ఉన్నంతవరకు ఈ భూగోళం మీద ప్రవక్త జన్మదిన జరుపుకుంటామన్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కోసమే అల్లాహ్ ఈ సృష్టిని సృష్టించాడని ఆయన అన్నారు. పవిత్ర ఖురాన్ గ్రంథం తో పాటు ఈ భూమి మీదికి కోటి 24 లక్షల మంది ప్రవక్తలను అల్లాహ్ భూమి పైకి పంపగా మహమ్మద్ ప్రవక్త చివరి ప్రవక్తగా వచ్చారన్నారు. అప్పటివరకు ప్రవక్తలు ఆధ్యాత్మిక బోధనలు సమాజానికి వివరించడం జరిగిందన్నారు. ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భూమి పైకి వచ్చిన తర్వాతే ఇస్లాం మతం గొప్పదనం ఏమిటో సమాజానికి తెలిసిందన్నారు. సర్వ మానవాళికి ఒక గొప్ప జీవితాన్ని అందించిన మహమ్మద్ ప్రవక్త సర్వ మానవాళికి దేవుడు పంపిన మార్గదర్శకుడని ఆయన వివరించారు. దీంతోపాటు ప్రవక్త గొప్పదనాలను ఇస్లాం ధర్మానికి ప్రవక్త చూపిన సన్మార్గాలను కళ్ళకు కట్టినట్లు వివరించారు. జామా మస్జిద్ కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ ఖాదర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. శుక్రవారం ఉదయం మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఫాతిహాలతో ప్రారంభించారు. ప్రవక్త వస్తువుల ప్రదర్శనమహమ్మద్ ప్రవక్త మూహే ముబారక్( వెంట్రుకలు,బట్టలు), ప్రవక్త ఉపయోగించిన వస్తువులు కొన్నింటిని జామా మస్జిద్ ఆవరణలో ప్రదర్శించారు. మధ్యాహ్నం వరకు పురుషులకు ఆ తర్వాత మహిళలకు దర్శనం కోసం సౌకర్యాలు కల్పించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని మస్జిద్లను అత్యంత సుందరంగా అలంకరించారు. భక్తులు వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక నమాజ్ అనంతరం ప్రవక్త ప్రవచనాలను వక్తల ద్వారా విని భక్తి పారవశ్యంతో పులకరించారు. అన్నదాన కార్యక్రమంనాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వక్ఫ్ కాంప్లెక్స్ ముందు ముస్లిం యువకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా పట్టణ ప్రజలకు అందరికీ అన్నదానాన్ని నిర్వహించారు. నెల రోజులపాటు ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలతో పాటు ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ముస్లిం పెద్దలు చెప్పారు.

## ట్రంప్ విందుపై స్పందించిన ఎలాన్ మస్క్



**న్యూఢిల్లీ,:** వైట్‌హౌస్ వేదికగా గురువారం ట్రంప్ టెక్ సీఈవోలందరికీ ప్రత్యేక విందు ఇచ్చారు. దిగ్గజ సీఈవోలందరూ విందుకు హాజరయ్యారు. కానీ టెస్లా అధినేత ఎలాన్ మస్క్ హాజరుకాకపోవడంపై అంతర్జాతీయంగా వార్త చక్కర్లు కొట్టింది. ఎలాన్ మస్క్‌ను ట్రంప్ ఆహ్వానించలేదంటూ మీడియాలో.. సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది. మొత్తానికి ఈ ప్రచారంపై ఎలాన్ మస్క్ స్పందించారు. వైట్‌హౌస్ విందుకు తనను కూడా ట్రంప్ ఆహ్వానించారని ఎలాన్ మస్క్ క్లారిటీ ఇచ్చారు. విందుకు ఆహ్వానించలేదంటూ వస్తున్న వార్తలను మస్క్ ఖండించారు. బిల్‌గేట్స్‌ను ఆహ్వానించారు కానీ.. ఎలాన్ మస్క్‌ను పిలవలేదంటూ సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుకు మస్క్ బదులిచ్చారు. 'నాకు ఆహ్వానం అందింది. కానీ దురదృష్టవశాత్తు హాజరు కాలేకపోయాను. నా ప్రతినిధి అక్కడ ఉన్నారు' అని స్పష్టం చేశారు. విందులో మాత్రం మస్క్ ప్రత్యర్థి.. ఓపెన్‌ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్ మాత్రం పాల్గొన్నారు. 2024 అధ్యక్ష ఎన్నికల సమయంలో ట్రంప్ వెంటే మస్క్ కనిపించారు. ఎక్కడకెళ్లినా మస్క్ ఉండేవారు. ఇక ట్రంప్ అధ్యక్ష పీఠంపై కూర్చున్న తర్వాత కూడా ఓవర్ కార్యాలయంలోనే కొడుకును భుజంపై ఎక్కించుకుని కనిపిస్తూ ఉండేవారు. ఈ క్రమంలోనే డోజ్ శాఖ బాధ్యతలు మస్క్‌కు అప్పగించారు. అనంతరం ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయి. ఇక ట్రంప్ తీసుకొచ్చిన బిగ్ బ్యూటిఫుల్ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. సోషల్ మీడియా వేదికగా ట్రంప్‌పై విమర్శలు గుప్పించారు. అనంతరం విమర్శలపై క్షమాపణలు కూడా చెప్పారు. ఇక బిల్లు ఆమోదం పొందగానే కొత్త పార్టీని స్థాపించారు. అప్పటి నుంచి ఇద్దరి మధ్య సంబంధాలు తెగిపోయాయి. తాజాగా ట్రంప్ ఇచ్చిన విందులో మస్క్ కనిపించకపోవడంతో ఈ అంశం తెరపైకి వచ్చింది.

## ప్రతిపక్ష హెూదా ఇవ్వండి
## అసెంబ్లీకి వస్తామంటే ప్రభుత్వం తోక ముడుస్తుంది..!



**అమరావతి,:** ప్రతిపక్ష హెూదా ఇవ్వండి అసెంబ్లీ సమావేశాలకు వస్తామన్న మా డిమాండ్ కు కూటమి ప్రభుత్వం తోక ముడుస్తుందని విమర్శించారు శాసనసభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం.. ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో ఆక్రమాలు చేస్తూ ప్రజల్ని భయభ్రాంతులను చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో లూటీలు గృహ దహనాలు మానభంగాలు జరుగుతున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో దారుణమైన పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయని విమర్శించారు. ఇలాంటి పద్ధతులు కొనసాగితే మంచిది కాదని హితవు పలికారు. రెడ్ బుక్ రాజ్యాంగాలు పనికిరావని, ప్రజాస్వామ్య వ్యవస్థలో వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించకూడదని అన్నారు తమ్మినేని సీతారాం.. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టై రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని ములాఖాత్‌లో కలిశారు శాసనసభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం.. ఆయనతో పాటు కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యేలు ఎన్.ఆర్ విశ్వనాథన్ , టీటీడీ బోర్డు మాజీ డైరెక్టర్ సి. విష్ణు రెడ్డి ఉన్నారు.. అనంతరం రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద తమ్మినేని సీతారాం మీడియాతో మాట్లాడుతూ.. ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయడం ఇది రెండోసారి అన్నారు. నిర్దోషులను దోషులుగా చిత్రీకరించి జైల్లో పెడుతూ.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. ఎంపీ మిథున్ రెడ్డి నిర్దోషి , కచ్చితంగా తన నిర్దోషిత్వాన్ని రుజువు చేసుకొని బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రెడ్ బుక్ రాజ్యాంగం ఎందుకు ? ప్రజాస్వామ్యంలో ఇటువంటివి ఏమీ పనికిరావని అన్నారు. ఇది ప్రభుత్వానికి పద్ధతి కాదని, దీనిని సీరియస్ గా పరిగణిస్తున్నామని అన్నారు. ప్రతిపక్ష హెూదా ఇవ్వండి అసెంబ్లీ సమావేశాలకు వస్తామన్న మా డిమాండ్ కు కూటమి ప్రభుత్వం తోక ముడుస్తుందని ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాలపై అసెంబ్లీలో చర్చించడం ఎందుకు..? అంటూ ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాలు ఎలా అమలు అవుతున్నాయో ప్రజలే చెప్తారని అన్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, శాసనసభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం..

## క్రమంగా పెరుగుతోన్న భక్తుల తాకిడి.. టీటీడీ కీలక నిర్ణయం..



**అమరావతి,:** 1950కి పూర్వం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య వందల్లో ఉంటే ఇప్పుడు లక్షల్లోకి చేరుకుంది. 1943కి పూర్వం తిరుమలకు చేరుకోవడానికి కేవలం నడక దారి మాత్రమే ఉండేది. 1943లో మొదటి ఘాట్ రోడ్‌ను, 1979లో రెండో ఘాట్ రోడ్‌ను నిర్మించింది టీటీడీ. ఘాట్‌రోడ్‌ల నిర్మాణంతో భక్తుల సంఖ్య ఏటా పెరుగుతూ వచ్చింది. 1951లో రోజుకు సగటున 619 మంది భక్తులు ఏడుకొండల వెంకన్నను దర్శించుకున్నారు. ఆ ఏడాది మొత్తం 2 లక్షల 26 వేల మంది భక్తులకు దర్శనభాగ్యం కలిగింది. 1961లో రోజుకు సగటున 3,197 మంది, 1971లో రోజుకు 9,299 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 1981లో రోజువారీ దర్శనాల సంఖ్య ఏకంగా 21 వేల 786కి పెరిగింది. 1991లో రోజుకు 32 వేల 332 చొప్పున ఏడాది పొడవునా స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య కోటి 18 లక్షలు దాటేసింది. 2001లో రోజుకు 65 వేల మంది, 2011లో 70 వేల చొప్పున స్వామిని దర్శించుకున్నారు. 2021లో కోవిడ్ ఇయర్ కావడంతో భక్తుల సంఖ్య తగ్గినా ఆ తర్వాత కాలంలో మళ్లీ పెరిగింది. భక్తుల రద్దీకి అనుగుణంగా ఎప్పటికప్పుడు కొండపై టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది. భక్తులకు క్యూ లైన్ విధానంలో, వసతుల కల్పనలో మార్పులు చేస్తూ వచ్చింది. 1985లో మొదటి వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌ను అందుబాటులోకి తెచ్చింది. 2001లో రెండో క్యూ కాంప్లెక్స్‌ను ప్రారంభించింది. ఈ రెండు కాంప్లెక్స్‌లు చాలకపోవడంతో నారాయణగిరి ఉద్యానవనంలో 2014లో తాత్కాలిక క్యూలైన్లను ఏర్పాటు చేసింది. 2019లో నారాయణగిరి ఉద్యానవనంలో కంపార్ట్‌మెంట్లను అందుబాటులోకి తెచ్చింది. 2024 నాటికి గోగర్భం డ్యామ్ వరకు క్యూలైన్లను పెంచింది. ఇలా క్యూ లైన్‌లోనే 65 వేల మంది భక్తులు వేచి ఉండేలా ఏర్పాట్లు చేసినా..స్వామివారి దర్శనం కోసం భక్తులు 24 గంటల పైబడి వేచి ఉండే సమయాలు ఏడాదికి 100 రోజులు పైగానే ఉన్నాయి. స్వామివారి దర్శనం కోసం వేచి ఉండే సమయాన్ని తగ్గించడానికి దర్శన విధానంలో కూడా ఎప్పటికప్పుడు మార్పులు చేస్తూ వచ్చింది టీటీడీ. మొదట్లో భక్తులను శ్రీవారి ఆలయంలో కుల శేఖర పడి వరకు అనుమతించేవారు. అప్పట్లో రోజుకు 20 వేల మంది వరకు మాత్రమే దర్శించుకోగలిగేవారు. 1983లో లఘు దర్శన విధానాన్ని ప్రవేశపెట్టింది టీటీడీ. భక్తులను రాములవారి మేడ వరకు మాత్రమే అనుమతించేవారు. దీంతో రోజుకు 40 వేల మందికి దర్శనభాగ్యం లభించేది. 2005లో తెచ్చిన మహాలఘు దర్శన విధానంలో జయ విజయల గడప నుంచి రోజుకు 90 వేల నుంచి లక్ష మంది భక్తులు..స్వామిని దర్శించుకునే అవకాశం కలిగింది. మరోవైపు బంగారు వాకిలిలో మూడు క్యూ లైన్‌ల విధానాన్ని 2014లో ప్రవేశపెట్టారు. దీంతో బంగారు వాకిలి లోపల భక్తులు తోపులాట లేకుండా స్వామివారిని దర్శించుకునే సౌలభ్యం లభించింది. గత 11 ఏళ్లలో తిరుమల శ్రీవారిని 25 కోట్ల మంది భక్తులు దర్శించుకున్నారు. 2015 నుంచి చూస్తే 2019లో రికార్డుస్థాయిలో రెండు కోట్ల 76 లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారు. ఈ ఏడాది ఆగస్టు నెలాఖరు వరకు కోటి 76 లక్షల మందికి దర్శనభాగ్యం లభించింది. మిగిలిన నాలుగు నెలల్లో మరో 80 లక్షల మంది దర్శించుకునే అవకాశం ఉంది. ఏటా రెండున్నర కోట్ల మందికి పైగా భక్తులు వస్తుండడంతో మూడో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌ను నిర్మించేందుకు టీటీడీ ప్లాన్ చేస్తోంది.

# శాంతికోసం ఆయుధపాటవం!




జపాన్‌పై చైనా సాధించిన విజయం, ఫాసిస్టు వ్యతిరేక విజయాల 80వ వార్షికోత్సవాన్ని బుధవారం నాడు బీజింగ్‌లో నిర్వహించిన తీరును చూసి యావత్ ప్రపంచం నివ్వెరపోయిందంటే ఆశ్చర్యం లేదు. తన అమ్ముల పొదిలో ఉన్న అనేక అత్యాధునిక అస్త్రాలను ప్రదర్శించారు. రష్యా నేత వ్లదిమిర్ పుతిన్, ఉత్తరకొరియా కిమ్ జోంగ్ అన్‌తో సహా మొత్తం పాతిక దేశాల నేతల సమక్షంలో చైనా తన సత్తా ఏమిటో లోకానికి తెలియచేసింది. సామ్రాజ్యవాదుల దురాక్రమణ, దానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన రెండు కోట్ల మంది చైనీయుల అసమాన ప్రాణ త్యాగాలు, జపాన్ దుర్మార్గాలను 140 కోట్ల తన జనంతో పాటు యావత్ ప్రపంచానికి చైనా కమ్యూనిస్టులు మరోసారి గుర్తు చేశారు.ప్రపంచానికి ఫాసిస్టు, నాజీల ముప్పు 1939లో తలెత్తితే చైనాలోని మంచూరియాను 1931లోనే ఆక్రమించుకొనేందుకు జపాన్ పూనుకుంది. అందుకే దానిపై విజయానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. చైనా మిలిటరీ పెరేడ్‌కు హాజరు కావద్దంటూ జపాన్ బహిరంగంగా పిలుపునిచ్చిందంటే చింత చచ్చినా పులుపు చావలేదన్నట్లుగా జపాన్ ఉందన్నది స్పష్టం. అందుకే మరోసారి యావత్ ప్రపంచ మానవాళి ముందు శాంతా లేక యుద్ధమా, చర్చలా లేక సంఘర్షణా అన్నది ఎంచుకోవాల్సిన అవసరం ఏర్పడిందని, చైనా పౌరులు చరిత్రలో సరైన పక్షాన్నే నిలుస్తారని అధినేత షీ జింపింగ్ స్పష్టం చేశారు. మానవాళి పురోగతి, శాంతియుత అభివృద్ధి, అన్యోన్యమైన భవిష్యత్ కోసం మిగతా ప్రపంచంతో చేతులు కలుపుతామని అన్నారు. శాంతికోసం నిలిచేవారు ఆయుధపాటవాన్ని పెంచుకోవటం, దాన్ని ప్రదర్శించటం ఎందుకన్న ప్రశ్న తలెత్తటం సహజం. ప్రపంచాన్ని చుట్టి చంకలో పెట్టుకోవాలని చూసిన శక్తులు ఆయుధాలను రూపొందించి ప్రతిఘటించినవారి మీద వాటిని ప్రయోగించిన దుర్మార్గ చరిత్ర గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. రెండవ ప్రపంచ యుద్ధంలో అవసరం లేకపోయినా చేతులెత్తేసిన జపాన్ మీద అమెరికా అణుబాంబులు ప్రయోగించింది. తాము ఎంతటి శక్తివంతమైన ఆయుధాన్ని తయారు చేశామో, అది ఎంతటి మారణ కాండను సృష్టిస్తుందో చూడండి అంటూ జనం మీద ప్రత్యక్షంగా ప్రయోగం చేసి ప్రపంచాన్ని భయపెట్టేందుకు పాల్పడిన దుర్మార్గమది. అందుకే దానికి ప్రతిగా సోవియట్ యూనియన్, చైనా అణు బాంబులు, ఆధునిక ఆయుధాలను రూపొందించాల్సిన అనివార్యత ఏర్పడింది. అవి ఆ పనిచేశాయి గనుకనే ఎనిమిది దశాబ్దాలుగా మరొక ప్రపంచ యుద్ధం రాలేదు. అమెరికా, ఇతర పశ్చిమదేశాలు ఆ




యుద్ధం తర్వాత అనేక నూతన ఆయుధాలను రూపొందించాయి. అవెలా పనిచేస్తున్నాయో ప్రత్యక్షంగా చూసేందుకు వియత్నాం, ఇరాన్, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, లిబియా తదితర దేశాలపై ప్రయోగించి నిర్ధారణ చేసుకోవటమే కాదు, వాటిని చూపి బెదిరిస్తున్నాయి. నాటో పేరుతో నాటి సోవియట్ యూనియన్, నేటి రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్, దక్షిణ చైనా సముద్రంలో స్వేచ్ఛా రవాణా పేరుతో చైనాకు వ్యతిరేకంగా పరిసర దేశాల్లో మిలిటరీ కేంద్రాలను ఏర్పాటు చేసిన అమెరికా నిత్యం ఎలా కవ్విస్తున్నదో చూస్తు న్నాం. చైనా, రష్యాల ఆయుధాల తయారీ, ప్రదర్శనలు, విన్యాసాలు తమ జాగ్రత్తలను తాము తీసుకోవటంలో భాగమే. మరోమాటగా చెప్పాలంటే శాంతికోసం బలప్రదర్శన అనవచ్చు. సోవియట్ యూనియన్, తర్వాత రష్యా కొనసాగిస్తున్న ఆయుధాలను అనేక యుద్ధాల్లో ప్రయోగించారు. కానీ చైనా తయారీ ఆయుధాలు తొలిసారిగా ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పాకిస్తాన్ ప్రయోగించటం తప్ప మరోచోట జరగలేదు. అది కూడా చాలా పరిమితంగానే అన్నది తెలిసిందే. దీన్ని అవకాశంగా తీసుకొని చైనా ఆయుధాలు నాణ్యతలేనివని, పనికిరానివి అంటూ అనేక మంది వర్ణిస్తున్నారు.అయితే ఇటీవలి కాలంలో అనేక రంగాల్లో చైనా సాధిస్తున్న శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞాన ప్రదర్శనలను చూసిన తర్వాత కూడా అలాంటి కథనాలను ఎవరైనా నిజమనుకుంటే పప్పులో కాలేసినట్లే. చైనా వస్తువులను కూడా అలాగే చిత్రించి ఇప్పుడు వాటికోసమే వెంపర్లాడుతున్న దేశాలను చూస్తున్నదే. అణ్వాయుధాలను మోసుకుపోగల ఖండాంతర క్షిపణులు, భూమి, సముద్రం, గగనతలం నుంచి ఏకకాలంలో ప్రయోగించగల నియంత్రిత అధునాతన మిసైళ్లు, ఐదవతరం స్వంత యుద్ధ విమానాలు, మానవరహిత డ్రోన్లు,ఇతర ఆయుధాల వంటి వాటిని చైనా ప్రదర్శించింది. ఈ చర్య ఏ దేశాన్ని ఉద్దేశించకపోయినప్పటికీ అమెరికా,దాని అడుగుజాడల్లో నడిచే దేశాలకు హద్దులు మీరితే కబడ్దార్ అనే ఒక హెచ్చరిక ఇది!

# విద్యార్థికి ఉపాధ్యాయుడే ప్రేరణ

ఏ జాతి పురోగమనమైనా విజ్ఞాన వ్యాప్తిపై ఆధారపడి ఉంటుంది. విజ్ఞానం పెంపొందకుండా, వ్యాప్తి చెంద కుండా సమాజ పురోగమనాన్ని ఊహించలేము. అలాంటి విజ్ఞానాన్ని ఆర్జించేందుకు విద్యార్థికి ప్రేరణనిచ్చే ఉపకరణం ఉపాధ్యాయుడు. విజ్ఞాన వ్యాప్తిలో బోధనకు కేంద్రమైన తరగతి గదిలో ఉపాధ్యాయుడిది నిర్ణయాత్మక పాత్ర. ఉపాధ్యాయుడి దృక్పథం తరగతిగది వాతావరణాన్ని సృజిస్తుంది. విద్యార్థి జీవితానికి దిశానిర్దేశం చేయగల అద్భుతశక్తి ఉపాధ్యాయుడిది. చిన్నతనంలోనే భావిపౌరునికవసరమైన ప్రశ్నించే తత్వాన్ని, కొత్త విషయాల్ని నేర్చు కోవడంలో ఆసక్తిని, చేసే పనిలోశ్రద్ధ, కేంద్రీకరణ, తద్వారా ఆలోచించే, గ్రహించే, ఊహించే శక్తిని పెంపొందింప జేస్తాడు. ఆలోచనలను, భావాలను, నిజాయితీగా స్పష్టంగా తెలియజేసేందుకవసరమైన భాషను నేర్పడం లాంటివి ఉపాధ్యాయుడి ద్వారానే పరిపూర్ణ మవుతాయి. గురువు జ్ఞాని, బోధనా నైపుణ్యం కలవాడే ఉండాలి. అజ్ఞాన అంధకారాన్ని దూరం చేసి, జ్ఞాన దీప్తిని వెలిగించే ఉపాధ్యాయుడే సోషల్ ఇంజనీర్‌గా భావించబడతాడు. అతడే విద్యార్థికి స్ఫూర్తి ప్రదాత.అంకితభావం, సేవాతత్పరతతో నిర్వర్తించే వృత్తి అయినందున ఉపాధ్యాయుడు దైవం కన్న మిన్నగా భావించ బడతాడు. "గురువూ, గోవిందుడూ ఇద్దరూ ఎదురైతే మొదటగా గురువుకే మొక్కుతా" నంటాడు సంత్ కబీర్‌దాస్. అలాంటి ఉపాధ్యాయుడి గురించి స్వామి వివేకానంద ఆలోచనల్లో "విద్య అంటే గురువుతో వ్యక్తిగత సంబంధం. ఉపాధ్యాయుడి వ్యక్తిగత జీవితం లేకుండా విద్యకు అర్థం లేదు". ఉపాధ్యాయుడు కేవలం జ్ఞానాన్ని అందించే వ్యక్తిమాత్రమే కాదు. విద్యార్థులపై వ్యక్తిగత స్థాయిలో ప్రభావం చూపే మార్గదర్శి. అతని వ్యక్తిగత జీవితంలోని అనుభవాలు, విలు వలు, జీవనశైలి విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, నైతికతకు పునాది వేస్తాయి. విమర్శనాత్మక ఆలోచన, పరిష్కార నైపుణ్యాలను పెంపొందిస్తాయి. The conditions necessary for the teacher are purity, real thirst after knowledge and Preseverance . Purity in thought, speach and action absolutely necessary అనికూడా చెప్పారాయన. ప్రముఖ తత్వవేత్త జిడ్డుకృష్ణమూర్తి 'విద్యార్థి సృజన శీలుడైన పౌరుడిగా తీర్చిదిద్దబడే క్రమంలో తన చుట్టూ పాటించబడే విలువలను, తాను పాటిస్తున్నాడా లేదా తేడాలున్నాయా? తాను ప్రభావితమవు తున్నాడా లేక ఇతరులను ప్రభావితం చేయగలుగు తున్నాడా అనే విషయాలను అవగాహన చేసుకుని పరీక్షించుకునుటలో ఆ విద్యార్థికి సహాయపడాలంటే ఉపాధ్యాయుడు తనను తాను పరీక్షించుకోవాలి. అప్రమత్తతో తన ఆలోచన, భావాలను లోతుగా గమనించుకోవాలి. తాను చేసే పనులను, ప్రతి స్పందనలను గమనించే జాగృతస్థితి కలిగి ఉండాలి'.




అంటూ ఉపాధ్యాయుడి వృత్తి ఆదర్శాన్ని వివరిస్తారు. అయితే ఉపాధ్యాయులు స్వయం ప్రేరితంగా ఇలాంటి పరివర్తన పొందేందుకు తగిన వాతావరణం నేడు లోపించిందనే చెప్పాలి. ఉపాధ్యాయుడు మారుతున్న కాలానికనుగుణంగా అధ్యాపనం కోసం నిత్యవిద్యార్థిగా సాంకేతికతను అలవరచుకుని ఆధునిక గురువుగాతన పాత్ర పోషించాల్సి వస్తున్నది. పూర్వము విద్యావ్యవస్థ ఆధునిక కాలానికి భిన్నంగా ఉండేది. గురుశిష్యుల మధ్య సంబంధాల్లో గురువుదే అగ్రస్థానంగా ఉండేది. విద్యార్థులు ఏమీ చెల్లించాల్సిన అవసరం లేని కాలం. విద్య లేదా జ్ఞానం పవిత్రమైన దని భావించబడినందున దానినెవ్వరూ అమ్మడానికి కానీ, కొనడానికి కానీ ఆస్కారం లేని కాలం. అంతేకాదు విద్యగడించడానికి వచ్చినవారికి ఉచితంగా భోజన వసతి ఏర్పాటు చేసేవారు. దీనికి ఉన్నతాదాయ వర్గాలు, ధనవంతులు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించేవారు. కానీ నేడు విద్యను వ్యాపార వస్తువుగా చూడడం సాధారణమై పోయింది. పాలకులు బాధ్యతగా అందించాల్సిన "విద్య" దశాబ్దాలానంతరమైనా ప్రాథమిక హక్కుగా చేసి 'అందరికీ నాణ్యమైన విద్య' అంటూ చెప్పుకుంటున్న ప్పటికీ అందించే విద్యలో అంతరాలు గోచరిస్తూనే ఉన్నాయి. విద్యారంగ విలువలు, గురుశిష్యుల సంబంధాలు సైతం తారుమా రయ్యాయి. సంపాదనే ధ్యేయమై పోతున్న కాలంలో సామాజిక స్పృహ సైతం కొరవడుతున్న ఛాయలు కనిపిస్తున్నాయి. వినిమయ సంస్కృతి మొత్తం సమాజాన్నే శాసిస్తున్న పరిస్థితుల్లో ఉపాధ్యాయుడు దానికి అతీతుడుగా ఉండడం కష్టమైన పనే. ఆధునిక జీవన విధానాల ప్రభావం ఉపాధ్యాయునిపై సైతం ఉంటుందనేది వాస్తవం. ఉన్నత విద్యార్హతలు కలిగి ఉపాధ్యాయ వృత్తిని అభీష్టంతో కాకుండా అవకాశం, ఉపాధి అవసరాల రీత్యా చేపట్టినవారు తమకంటే తక్కువ విద్యార్హతలు, సర్వీసు కలిగిన ఉద్యోగులకుండే పదోన్నతులు, పైస్థాయి అధికార పోస్టింగులు చూస్తూ కొంత అసంతృప్తికి గురిఅవుతున్న పరిస్థితులున్నాయి. దానికితోడు ఇద్దరు టీచర్లే ఐదు క్లాసులు, పద్దెనిమిది సబ్జెక్టులు బోధించాల్సిన పరిస్థితి, సబ్జెక్టు టీచర్లకొరత, వివిధ స్థాయిల్లో ఉన్న విద్యార్థులకనుగుణమైన బోధన, మండల, జిల్లాస్థాయి అధికారులు మాటిమాటికీ అడిగే విద్యార్థుల ఇత్యాది వివరములనందించే బోధనేతర పనులతో అష్టావధానంలాగా విసుగు కల్గించే పరిస్థితులు మనకు కనిపిస్తాయి. ఇక బోధనా పద్ధతులకు సంబంధించి ఉపాధ్యాయుల సరైన భాగస్వామ్యం లేకుండానే కేంద్ర,రాష్ట్రస్థాయిలో తీసుకొనే నిర్ణయాలు, తరగతిలో టీచరు స్వేచ్ఛాయుత బోధనకు ఆటంకాలుగా మారుతున్న వైనం షరామాములే. పాఠశాల భౌతిక పరిస్థితులు, మౌలిక సదు పాయాల సమస్యలు దశాబ్దాలుగా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ పరిస్థితులను అధిగమించేందుకు పాలకులపై ఒత్తిడి కోసం సమాజాన్ని జాగృతపరచడం అవసరం. విద్యలో సమాజ సౌభ్రాతృత్వానికి భంగం కలిగించే పెడ ధోరణులకు అడ్డుకట్టవేయాలి. ఉపాధ్యాయుడు తన హెూదాపట్ల సంతృప్తికరమైన భావనతో బోధనకే అంకితమయ్యే పరిస్థితులు అవశ్యం. అప్పుడే మనం యేటా జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవానికి సార్థకత!

# మారిన శ్లాబుల మురిపెం

ఎటు చూసినా నిరాశామయ వాతావరణమే అలుముకుని అంతటా నిర్లిప్తత ఏర్పడిన తరుణంలో బుధవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన ప్రకటన అందరిలోనూ ఉత్సాహం నింపింది. ఈ క్షణం కోసం సామాన్యులు మొదలుకొని రైతులూ, చిరు వ్యాపారులూ, చిన్నా చితకా పరిశ్రమలవారూ ఎనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్నారు. సరుకులు, సేవల పన్ను (జీఎస్‌టీ)ను హేతుబద్ధీకరిస్తూ, సాధారణ ప్రజానీకం వాడే అనేకానేక నిత్యావసరాలకు పన్ను తగ్గించటం లేదా పూర్తిగా ఎత్తేయటం... ఆరోగ్య బీమాకు పన్నుపోటు నుంచి మినహాయించటం తదితరాలు ఇప్పుడున్న గడ్డు పరిస్థితుల్లో ఊరట నిస్తాయి. సామాన్యుల్లో జీఎస్‌టీ 'గబ్బర్‌సింగ్ టాక్స్'గా అపకీర్తి పాలైందంటేనే వారిని ఎంతగా కష్టపెట్టిందో అర్థం చేసుకోవచ్చు. త్వరలోనే పన్నుల హేతుబద్ధీకరణను అమలు చేయబోతున్నామని పదే పదే ప్రకటించటంతో జీఎస్‌టీ మండలి సమావేశమైనప్పుడల్లా అందరిలోనూ ఆశలు చిగురించేవి. తీరా మరిన్ని సరుకుల్ని జీఎస్‌టీ పరిధిలోకి తీసుకురావటంతో వారంతా బిత్తరపోయేవారు. ప్రధాన రాష్ట్రాల ఎన్నికలు జరిగినప్పుడూ, వార్షిక బడ్జెట్‌లు ప్రవేశపెట్టినప్పుడూ జీఎస్‌టీ తగ్గింపుపై ఊహాగానాలు రావటం, చివరకు నిట్టూర్చటం రివాజైపోయింది. ఈ దశలో మొన్నటి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ జీఎస్‌టీని సరళీకృతం చేయబోతున్నామని వెల్లడించారు. మొత్తానికి ఇప్పుడిక 5 శాతం, 18 శాతం పన్నుల విధానం అమలు కాబోతోంది. ఆరంభమైన మొదలుకొని జీఎస్‌టీని ఎవరూ మెచ్చింది లేదు. తమ ఆదాయ వనరు లకు గండి కొట్టిందని రాష్ట్రాలూ, తమ జేబులు కత్తిరిస్తోందని మధ్యతరగతి జీవులూ,ఎంతో కష్టపడి సంపాదిస్తున్నది కాస్తా జీఎస్‌టీ పేరు మీద ప్రభుత్వం తన్నుకు పోతున్నదని వ్యాపారులూ ఆక్రోశిస్తూనే ఉన్నారు. జీఎస్‌టీ చిత్రవిచిత్రాలు పోయింది. వడాపావ్ వెన్నతో తింటే ఒక రకమైన పన్ను, అది లేకుండా తింటే వేరే రకం పన్ను వేయటాన్ని జనం







జీర్ణించుకోలేకపోయారు. ఆ మధ్య నిర్మలా సీతారామన్ సమక్షంలో ఒక వ్యాపారవేత్త జీఎస్‌టీపై వెటకారంగా వ్యాఖ్యానించటం, ఆ వీడియో కాస్తా వైరల్ కావటంతో ఆయన కంగారుపడి మంత్రిని కలిసి క్షమాపణలు చెప్పటం అందరికీ తెలుసు. జీఎస్‌టీ అరాచకం అంతా ఇంతా కాదు. సబ్బు, షాంపూలపై 18 శాతం, స్కూలు పుస్త కాలు, పెన్సిళ్లు, రంగు పెన్సిళ్లు తదితరాలపై 12 శాతం, ఆఖరికి కోచింగ్ తీసుకుంటే 18 శాతం పన్నులతో ఎడాపెడా బాదటం అందరినీ దిగ్భ్రాంతి పరిచింది. అయినా కేంద్రంలో కదలిక రాలేదు. అమెరికా విధించిన 50 శాతం సుంకాల వల్ల ఎదురుకాగల సమస్యల్ని దృష్టిలో ఉంచుకునే కేంద్రంలో కదలిక వచ్చిందని ఆర్థిక నిపుణులంటున్నారు. ఆ సంగతలా ఉంచితే ప్రజల్లో వినిమయాన్ని పెంచి ఆర్థిక వ్యవస్థకు జవజీవాలు తీసుకురావటానికి తాజా నిర్ణయాలు దోహదపడతాయి. ప్రభుత్వాలు ఆదాయాన్ని పెంచుకోవటానికి ఎంతసేపూ పరోక్ష పన్నులపైనే ఆధారపడతాయి. ప్రత్యక్ష పన్నుల ద్వారా వచ్చే ఆదాయంతో పోలిస్తే నిజానికిది చాలా తక్కువ. కానీ పారిశ్రామికవేత్తలనూ, సంపన్నులనూ నొప్పించటం ప్రభుత్వాలకు ఇష్టం ఉండదు. వాళ్లంతా ఉపాధి కల్పనలో పాలుపంచుకుంటున్నారన్న కారణం చెబు తారు. పరోక్ష పన్నుల్ని 'తిరోగమనం'గా అభివర్ణించేవారు కూడా ఉన్నారు. సినిమా టిక్కెట్లపై విధించే వినోదపు పన్నునే వారు ఉదాహరిస్తారు. సామాన్యుడికైనా, కోట్లకు పడగెత్తిన సంపన్నుడికైనా ఆ పన్ను ఒకేలా ఉంటుంది. అయితే పన్ను విధింపులో కాస్తంత హేతుబద్ధత చూపటం ద్వారా సామాన్యుల్ని కూడా సంతుష్టి పరచవచ్చు. అర్థశాస్త్రంలోని 'లేఫర్ కర్వ్' భావన అటువంటిదే. పన్నులు తక్కువగా ఉంటే సామాన్య జనం అధికంగా కొని ఖజానా ఆదాయాన్ని పెంచుతారని ఈ భావన చెబుతుంది. కానీ ప్రభుత్వాలు ఎంతసేపూ అధిక పన్నుల ద్వారా అధికాదాయం అనే ఆలోచనలోనే ఉంటాయి. అధిక పన్నులూ, వాటిని చెల్లించలేదంటూ వేధింపులూ వగైరాలను 'ట్యాక్స్ టెర్రరిజం'గా కొందరు అభివర్ణిస్తున్నారు. ఈ సంస్కరణలు మైలురాయి వంటివా... కాదా అన్నది రానున్న కాలంలో తేలిపోతుంది. పనిలో పనిగా జీఎస్‌టీ వల్ల రాష్ట్రాలకు కలుగుతున్న నష్టాన్ని భర్తీ చేసే యోచన కూడా చేస్తే దేశంలో ఫెడరలిజం వర్ధిల్లుతుంది.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

## సంపాదకీయం

# శాంతికోసం ఆయుధపాటవం!

## (విశ్లేషణ)

జపాన్పై చైనా సాధించిన విజయం, ఫాసిస్టు వ్యతిరేక విజయాల 80వ వార్షికోత్సవాన్ని బుధవారం నాడు బీజింగ్లో నిర్వహించిన తీరును చూసి యావత్ ప్రపంచం నివ్వెరపోయిందంటే ఆశ్చర్యం లేదు. తన అమ్ముల పొదిలో ఉన్న అనేక అత్యాధునిక అస్త్రాలను ప్రదర్శించారు. రష్యా నేత వ్లదిమిర్ పుతిన్, ఉత్తరకొరియా కిమ్ జోంగ్ అన్తో సహా మొత్తం పాతిక దేశాల నేతల సమక్షంలో చైనా తన సత్తా ఏమిటో లోకానికి తెలియచేసింది. సామ్రాజ్యవాదుల దురాక్రమణ, దానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన రెండు కోట్ల మంది చైనీయుల అసమాన ప్రాణ త్యాగాలు, జపాన్ దుర్మార్గాలను 140 కోట్ల తన జనంతో పాటు యావత్ ప్రపంచానికి చైనా కమ్యూనిస్టులు మరోసారి గుర్తు చేశారు.ప్రపంచానికి ఫాసిస్టు, నాజీల ముప్పు 1939లో తలెత్తితే చైనాలోని మంచూరియాను 1931లోనే ఆక్రమించుకొనేందుకు జపాన్ పూనుకుంది. అందుకే దానిపై విజయానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. చైనా మిలిటరీ పెరేడ్కు హాజరు కావద్దంటూ జపాన్ బహిరంగంగా పిలుపునిచ్చిందంటే చింత చచ్చినా పులుపు చావలేదన్నట్లుగా జపాన్ ఉందన్నది స్పష్టం. అందుకే మరోసారి యావత్ ప్రపంచ మానవాళి ముందు శాంతా లేక యుద్ధమా, చర్చలా లేక సంఘర్షణా అన్నది ఎంచుకోవాల్సిన అవసరం ఏర్పడిందని, చైనా పౌరులు చరిత్రలో సరైన పక్షాన్నే నిలుస్తారని అధినేత షీ జింపింగ్ స్పష్టం చేశారు. మానవాళి పురోగతి, శాంతియుత అభివృద్ధి, అన్యోన్యమైన భవిష్యత్ కోసం మిగతా ప్రపంచంతో చేతులు కలుపుతామని అన్నారు. శాంతికోసం నిలిచేవారు ఆయుధపాటవాన్ని పెంచుకోవటం, దాన్ని ప్రదర్శించటం ఎందుకన్న ప్రశ్న తలెత్తటం సహజం. ప్రపంచాన్ని చుట్టి చంకలో పెట్టుకోవాలని చూసిన శక్తులు ఆయుధాలను రూపొందించి ప్రతిఘటించినవారి మీద వాటిని ప్రయోగించిన దుర్మార్గ చరిత్ర గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. రెండవ ప్రపంచ యుద్ధంలో అవసరం లేకపోయినా చేతులెత్తేసిన జపాన్ మీద అమెరికా అణుబాంబులు ప్రయోగించింది.తాము ఎంతటి శక్తివంతమైన ఆయుధాన్ని తయారు చేశామో, అది ఎంతటి మారణ కాండను సృష్టిస్తుందో చూడండి అంటూ జనం మీద ప్రత్యక్షంగా ప్రయోగం చేసి ప్రపంచాన్ని భయపెట్టేందుకు పాల్పడిన దుర్మార్గమది. అందుకే దానికి ప్రతిగా సోవియట్ యూనియన్, చైనా అణు బాంబులు, ఆధునిక ఆయుధాలను రూపొందించాల్సిన అనివార్యత ఏర్పడింది. అవి ఆ పనిచేశాయి గనుకనే ఎనిమిది దశాబ్దాలుగా మరొక ప్రపంచ యుద్ధం రాలేదు. అమెరికా, ఇతర పశ్చిమదేశాలు ఆ యుద్ధం తర్వాత అనేక నూతన ఆయుధాలను రూపొందించాయి. అవెలా పనిచేస్తున్నాయో ప్రత్యక్షంగా చూసేందుకు వియత్నాం, ఇరాన్, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, లిబియా తదితర దేశాలపై ప్రయోగించి నిర్ధారణ చేసుకోవటమే కాదు, వాటిని చూపి బెదిరిస్తున్నాయి. నాటో పేరుతో నాటి సోవియట్ యూనియన్, నేటి రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్, దక్షిణ చైనా సముద్రంలో స్వేచ్ఛా రవాణా పేరుతో చైనాకు వ్యతిరేకంగా పరిసర దేశాల్లో మిలిటరీ కేంద్రాలను ఏర్పాటు చేసిన అమెరికా నిత్యం ఎలా కవ్విస్తున్నదో చూస్తు న్నాం. చైనా, రష్యాల ఆయుధాల తయారీ, ప్రదర్శనలు, విన్యాసాలు తమ జాగ్రత్తలను తాము తీసుకోవటంలో భాగమే. మరోమాటగా చెప్పాలంటే శాంతికోసం బలప్రదర్శన అనవచ్చు. సోవియట్ యూనియన్, తర్వాత రష్యా కొనసాగిస్తున్న ఆయుధాలను అనేక యుద్ధాల్లో ప్రయోగించారు. కానీ చైనా తయారీ ఆయుధాలు తొలిసారిగా ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పాకిస్తాన్ ప్రయోగించటం తప్ప మరోచోట జరగలేదు. అది కూడా చాలా పరిమితంగానే అన్నది తెలిసిందే. దీన్ని అవకాశంగా తీసుకొని చైనా ఆయుధాలు నాణ్యతలేనివని, పనికిరానివి అంటూ అనేక మంది వర్ణిస్తున్నారు.అయితే ఇటీవలి కాలంలో అనేక రంగాల్లో చైనా సాధిస్తున్న శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞాన ప్రదర్శనలను చూసిన తర్వాత కూడా అలాంటి కథనాలను ఎవరైనా నిజమనుకుంటే పప్పులో కాలేసినట్లే. చైనా వస్తువులను కూడా అలాగే చిత్రించి ఇప్పుడు వాటికోసమే వెంపర్లాడుతున్న దేశాలను చూస్తున్నదే. అణ్వాయుధాలను మోసుకుపోగల ఖండాంతర క్షిపణులు, భూమి, సముద్రం, గగనతలం నుంచి ఏకకాలంలో ప్రయోగించగల నియంత్రిత అధునాతన మిసైళ్లు, ఐదవతరం స్వంత యుద్ధ విమానాలు, మానవరహిత డ్రోన్లు,ఇతర ఆయుధాల వంటి వాటిని చైనా ప్రదర్శించింది. ఈ చర్య ఏ దేశాన్ని ఉద్దేశించకపోయినప్పటికీ అమెరికా,దాని అడుగుజాడల్లో నడిచే దేశాలకు హద్దులు మీరితే కబడ్దార్ అనే ఒక హెచ్చరిక ఇది!

# భారత్, చైనాలనే బెదిరిస్తారా?

### శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థలతో వ్యవహరించే తీరు అది కాదు అమెరికాపై పుతిన్ ధ్వజం



బీజింగ్: భారత్, చైనాలపై ఒత్తిడి తెచ్చేలా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నిస్తున్నారని రష్యా అధ్యక్షుడు పుతిన్ విమర్శించారు. శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థలను నడిపే దేశాల నేతలపై వలసవాద కాలంనాటి వ్యూహాలను ప్రయోగించాలని చూడటం తగదని మందలించారు. 'భాగస్వామ్యు'లతో వ్యవహరించాల్సిన తీరు అది కాదని స్పష్టంచేశారు. చైనా ఆయుధ ప్రదర్శనను వీక్షించడానికి బీజింగ్కు వచ్చిన ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత్, చైనాలు రెండూ జనాభాపరంగా పెద్ద దేశాలు. వాటికి రాజకీయ వ్యవస్థలు, సొంత చట్టాలు ఉన్నాయి. శిక్షిస్తామంటూ అలాంటి పెద్ద దేశాలకు చెప్పేముందు వాటికి ఎవరు నాయకత్వం వహిస్తున్నారనేది ఆలోచించాలి. తమ చరిత్రలో క్లిష్ట సమయాలను దాటిన అలాంటి దేశాలు ఎలా స్పందిస్తాయనేది గమనంలో తీసుకోవాలి. సార్వభౌమత్వంపై దాడికి దిగిన వలసవాదులతో దీర్ఘకాలం పోరాడిన చరిత్ర ఈ దేశాలకు ఉంది. వీటిలో ఏ దేశ నేత అయినా బలహీనంగా ఉంటే వారి రాజకీయ ప్రస్థానం ముగిసిపోతుంది. ఆ అంశం వారి వ్యవహారశైలిపై ప్రభావం చూపిస్తుంది. ఈ దేశాలు, వాటి నేతలపై ట్రంప్నకు ఉన్న అవగాహన సందేహమే" అని పుతిన్ అన్నారు.

**మనిషి గరిష్ఠంగా ఎన్నాళ్లు బతకొచ్చో..!**

ఒక మనిషి జీవితకాలం గరిష్ఠంగా ఎన్నేళ్లు ఉండవచ్చనే అంశంపై పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్పింగ్ మధ్య కాసేపు ఆసక్తికర చర్చ నడిచింది. ఆయుధ ప్రదర్శనను వీక్షించేందుకు వెళ్తున్నప్పుడు పుతిన్, జిన్పింగ్ల మధ్య జరిగిన సంభాషణ చైనా అధికారిక మీడియా సహా పలు అంతర్జాతీయ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారమైంది. ఒకప్పుడు 70 ఏళ్లు బతకడం అత్యంత అరుదుగా అనిపించేదని, ఇప్పుడు 70 ఏళ్లలోనూ యువకుడిగా ఉండొచ్చని జిన్పింగ్ అన్నారు. 'సైన్స్ అభివృద్ధి చెందుతున్న కొద్దీ మానవ అవయవాల మార్పిడి జరుగుతూనే ఉంటుంది. ప్రజలు ఎప్పటికీ యువకులుగానే మిగిలిపోతారు. బహుశా అమరత్వాన్ని సాధిస్తారేమో' అని పుతిన్ చెప్పినట్లు అనువాదకుడు వివరించగానే జిన్పింగ్ చిరునవ్వులు చిందించారు. ప్రజలు 150 ఏళ్లు జీవించే రోజులు ఈ శతాబ్దంలోనే వస్తాయేమోనని అన్నారు.

**మోదీతో సంభాషణ రహస్యమేమీ కాదు**

చైనా పర్యటనలో భారత ప్రధాని మోదీ, తాను కలిసి కారులో మాట్లాడుకున్నదానిలో రహస్యమేమీ లేదని విలేకరులకు పుతిన్ స్పష్టంచేశారు. 'అదేం పెద్ద రహస్యం కాదు. అలాస్కాలో ట్రంప్తో జరిగిన చర్చల గురించి మోదీకి వివరించాను' అని చెప్పారు. ఉక్రెయిన్తో యుద్ధం ముగించే అంశంపై చర్చించుకున్నప్పుడు ట్రంప్తో తాను కారులో ఏం మాట్లాడిందీ కూడా వెల్లడించారు. 'ట్రంప్తో 30 సెకన్లే మాట్లాడుకున్నాం. ఆయన ఆరోగ్యంగా ఉండటం చూసి సంతోషంగా అనిపించిందని చెప్పాను' అని తెలిపారు.

# 'డిఫెన్స్ కాదు.. ఇకపై యుద్ధమే'.. ట్రంప్ సంచలన నిర్ణయం

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన పరిపాలనలో మరో సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నారు. అమెరికా రక్షణ శాఖను 'డిపార్ట్మెంట్ ఆఫ్ వార్'గా నామకరణ చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు త్వరలో ఎగ్జిక్యూటీవ్ ఆర్డర్ను పాస్ చేయనున్నారు. అనంతరం, ప్రస్తుతం రక్షణశాఖ మంత్రి పీట్ హెగ్సెత్ ఇకపై డిపార్ట్మెంట్ ఆఫ్ వార్ మినిస్టర్గా పిలిపించుకోనున్నారు. వైట్ హౌస్ ప్రకటన ప్రకారం.. ట్రంప్ త్వరలోనే ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్పై సంతకం చేయనున్నారు. తద్వారా 'డిపార్ట్మెంట్ ఆఫ్ వార్' అనే పదాన్ని అధికారికంగా ఉపయోగించేందుకు అనుమతి లభిస్తుంది. దీంతో పాటు ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన రక్షణ వ్యవస్థగా పేరొందిన పెంటగాన్ రక్షణ కార్యాలయం అధికారిక పోర్టల్స్, సైన్య సంబంధిత బోర్డులు, మీడియా రూమ్లు కూడా ఈ మార్పుకు అనుగుణంగా కార్యకలాపాలు కొనసాగనున్నాయి. డిపార్ట్మెంట్ ఆఫ్ డిఫెన్స్ కాస్తా.. డిపార్ట్మెంట్ ఆఫ్ వార్ మారుస్తూ తీసుకున్న నిర్ణయంపై ట్రంప్, రక్షణశాఖ మంత్రి పీట్ హెగ్సెత్ మీడియాతో మాట్లాడారు. 'డిపార్ట్మెంట్ ఆఫ్ వార్' అనే పేరుతో అమెరికా గతంలో ప్రపంచ యుద్ధాల్లో విజయాలు సాధించింది. 'డిపార్ట్మెంట్ ఆఫ్ డిఫెన్స్' అనే పేరు మారిన తర్వాత ఆ పోరాట స్ఫూర్తి తగ్గిపోయిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. హెగ్సెత్ కూడా ఈ మార్పును సాంస్కృతిక మార్పుగా అభివర్ణించారు. మేము కేవలం రక్షణ మాత్రమే కాదు.. దాడులు కూడా చేస్తాం. వాటికి అనుగుణంగా పేర్లు ఉండటం చాలా ముఖ్యమని వ్యాఖ్యానించారు.

పేరు మార్పు దేనికి సంకేతం

1949 వరకు అమెరికా 'డిపార్ట్మెంట్ ఆఫ్ వార్' అనే పేరుతోనే సైనిక వ్యవహారాలను నిర్వహించేది. తరువాత నేషనల్ సెక్యూరిటీ చట్టం ద్వారా 'డిపార్ట్మెంట్ ఆఫ్ డిఫెన్స్'గా మార్పు జరిగింది. ఇప్పుడు ట్రంప్ ప్రభుత్వం మళ్లీ ఆ చారిత్రక పేరును తిరిగి తీసుకురావాలని భావిస్తోంది. ఈ మార్పు అమెరికా రాజకీయాల్లో, సైనిక విధానాల్లో కొత్త దిశకు సంకేతమా? అనేది కాలమే నిర్ణయించాల్సి ఉంది.

ట్రంప్ వ్యూహమా



రక్షణ శాఖ (డిపార్ట్మెంట్ ఆఫ్ డిఫెన్స్) పేరును యుద్ధ శాఖ (డిపార్ట్మెంట్ ఆఫ్ వార్)గా మార్చడంలో ట్రంప్ వ్యూహం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. డిపార్ట్మెంట్ ఆఫ్ వార్లో 'వార్' అనే పదం రక్షణ కంటే దాడి, శక్తి సూచిస్తుంది. అదే సమయంలో ప్రపంచదేశాల ఎదుట తమ దేశ యుద్ధ సామర్థ్యాన్ని బహిరంగంగా వ్యక్తం చేస్తున్నట్లేనని భావించవచ్చు. ఈ పేరు మార్పు రాజకీయ నాయకుడిగా దేశ భద్రతపై అతని దృష్టిని ప్రతిబింబించవచ్చు. ట్రంప్ ఈ మార్పును ప్రతిపాదించినప్పుడు, ఆయన ఉద్దేశం అమెరికా సైన్యానికి మరింత దృఢత్వాన్ని ఇవ్వడమే అని చెప్పారు. మరికొందరు మాత్రం.. ట్రంప్ యుద్ధాన్ని ప్రోత్సహించే చర్యల్లో భాగమేనంటూ పెదవి విరుస్తున్నారు.

# బిల్లులపై వెంటనే నిర్ణయం తీసుకోవాలి

### గవర్నర్లకు మూడు నెలల కాలపరిమితి చాలా ఎక్కువ సుప్రీంకోర్టుకు మూడు ప్రతిపక్షపాలిత రాష్ట్రాలు వెల్లడి



న్యూఢిల్లీ : గవర్నర్లకు క్లియరెన్స్ కోసం పంపిన బిల్లులకు వెంటనే ఆమోదం తెలపాలని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు సుప్రీంకోర్టుకు తెలిపాయి. బిల్లుల ఆమోదం కోసం ఏప్రిల్లో న్యాయస్థానం విధించిన మూడు నెలల కాలపరిమితి కూడా చాలా ఎక్కువేనని వివరించాయి. ఈ మేరకు పశ్చిమ బెంగాల్, కర్నాటక, హిమాచల్ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయి, జస్టిస్ సూర్యకాంత్ మిశ్రా, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.ఎస్ నరసింహ, జస్టిస్ ఎ.ఎస్ చందుర్కార్లతో కూడిన ధర్మాసనానికి వాదనలు వినిపించాయి. కర్నాటక, హిమాచల్ ప్రదేశ్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉండగా..

పశ్చిమ బెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పరిపాలిస్తున్న విషయం విదితమే.బిల్లులకు సమ్మతి తెలియజేసే విషయంలో గవర్నర్లు, రాష్ట్రపతికి సుప్రీంకోర్టు మూడు నెలల గడువు విధించటంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇప్పటికే అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం విదితమే. అసలు రాష్ట్రపతికి గడువు నిర్దేశించే అధికారం న్యాయస్థానాలకు ఉన్నదా? అని ప్రశ్నిస్తూ.. దీనిపై స్పష్టత ఇవ్వాలని సుప్రీంకోర్టుకు ముర్ము సూచించారు. దీంతో రాష్ట్రపతి రిఫరెన్స్పై సుప్రీంకోర్టు సీజేఐ బి.ఆర్ గవాయి నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం విచారణ ప్రారంభించింది. ఈ రిఫరెన్స్పై న్యాయస్థానం కేంద్రం, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు జులైలో నోటీసులు జారీ చేసింది. అయితే రాష్ట్రపతి రిఫరెన్స్పై జరిగిన విచారణ సందర్భంగా ఈ మూడు రాష్ట్రాలూ తమ వాదనలను వినిపించాయి. ప్రజల అభీష్టాన్ని గవర్నర్ల ఇష్టాయిష్టాల బలిపీఠానికి వదిలేయలేమని స్పష్టం చేశాయి. గవర్నర్ వంటి ఉన్నత రాజ్యాంగ అధికారం బిల్లులను ఆమోదించే విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరి స్తుందని రాష్ట్రా లు భావించాలని కేంద్రం కోరుకుంటే.. అదే మర్యాదను ఉన్నత రాజ్యాంగ అధికారం కలిగిన శాసన సభలకూ విస్తరించాలని మూడు రాష్ట్రాలు కోరాయి.

**బిల్లుల చట్టబద్ధతను పరిశీలించే అధికారం గవర్నర్కు లేదు : పశ్చిమ బెంగాల్**

సుప్రీంకోర్టు విచారణలో భాగంగా పశ్చిమ బెంగాల్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. రాష్ట్ర శాసన సభ ఆమోదించిన బిల్లుల చట్టబద్ధత, రాజ్యాంగబద్ధతను పరిశీలించే, ప్రశ్నించే అధికారం గవర్నర్కు, కేంద్రానికి లేదని చెప్పారు. ఒక చట్టం రాజ్యాంగబద్ధతలను పరీక్షించాల్సింది న్యాయస్థానాలే అని వివరించారు. శాసన నిర్మాణంలో పార్లమెంటుకు ఉన్న అధికారాలే రాష్ట్ర అసెంబ్లీలకూ ఉంటాయని కపిల్ సిబల్ చెప్పారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ ఒక బిల్లుతో విభేదిస్తే..వీలైనంత త్వరగా రాష్ట్ర శాసన సభకు తిరిగి పంపాలని చెప్పారు. సాధ్యమైనంత త్వరగా అంటే 'వెంటనే' అని అర్థం వస్తుందనీ, దీనిని గవర్నర్లు, రాష్ట్రపతికి వర్తించాలని చెప్పారు.

**కేంద్రం వాదన లోపభూయిష్టం..**

**కోర్టులే తుది మధ్యవర్తులు : కర్నాటక, హిమాచల్ప్రదేశ్**

అలాగే కర్నాటక తరఫున గోపాల్ సుబ్రమణ్యం, హిమాచల్ప్రదేశ్ తరఫున న్యాయవాది ఆనంద్ శర్మలు వాదించారు. రాష్ట్ర శాసన సభలు తమ శాసనాధికారాలపై దాడికి అనుమతించవని సుబ్రమణ్యం చెప్పారు. రాష్ట్రపతి, గవర్నర్లకు విస్తృత విచక్షణాధికారాలు ఉన్నాయనే కేంద్రం వాదన ప్రాథమికంగా లోపభూయిష్టంగా ఉన్నదని వాదించారు. రాజ్యాంగం విషయానికొస్తే.. కోర్టులే తుది మధ్యవర్తులనీ, అదే గణతంత్ర బలమని ఆనంద్ శర్మ కోర్టు తెలిపారు. బిల్లుల ఆమోదానికి గడువు విధించటంపై సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని రాష్ట్రపతి కోరటాన్ని వీరు వ్యతిరేకించారు. కాగా ఈ వివాదంపై తదుపరి విచారణ ఈనెల 9న మొదలవుతుంది.

# సింహాద్రిపురం జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయునికి జిల్లా ఉత్తమ అవార్డు



సింహాద్రిపురం, సెప్టెంబర్, 05, : సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల భాష ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న పోచంరెడ్డి పద్మనాభరెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. విద్యారంగ అభివృద్ధికి చేసిన కృషి, పదవ తరగతి ఫలితాల్లో సాధించిన విశిష్ట విజయాలు, ఆధునిక లాంగ్వేజ్ ల్యాబ్ ఏర్పాటు, పాఠశాలలో క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇవ్వడం వంటి సేవలను గుర్తించిన కడప జిల్లా విద్యాశాఖ అధికారులు ఆయనను సన్మానించారు. ఈ అవార్డును జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్.పీ ప్రత్యేక కార్యక్రమంలో బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు రవీంద్ర, జయప్రకాశ్ రెడ్డి, సూర్యచంద్రారెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ ఘనత సింహాద్రిపురం పాఠశాలకు గర్వకారణమని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

## నగరంలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా భారీ ర్యాలీ

**- పాల్గొన్న నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం,తదితరులు**

**- మొహమ్మద్ ప్రవక్త సూచనలతో జీవితాన్ని సార్థకం చేసుకోవాలని పిలుపు**




అనంతపురం, సెప్టెంబర్, 05, : మిలాద్ ఉన్ నబి పండుగను పురస్కరించుకొని అనంతపురం నగరంలో ముస్లింలు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కుల మతాలకు అతీతంగా ముస్లింలు నిర్వహిస్తున్న ర్యాలీ సందర్భంగా అనేకచోట్ల కుల మతాలకు అతీతంగా వారికి సహకారంగా ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేసి ర్యాలీలో పాల్గొన్న వారికి నీరు బిస్కెట్స్ జ్యూస్ అందించి తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మొహమ్మద్ ప్రవక్త ఆచరించిన ఆచరణాల ద్వారా గొప్ప స్థాయికి చేరుకోవచ్చని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అనంతపురం నగరంలో ముస్లింలు భారీ ఎత్తున నిర్వహించిన ర్యాలీలో అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, రాష్ట్రముతవల్లిల అసోసియేషన్ అధ్యక్షులు కేఎం షకీల్ షఫీ, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, కార్పొరేటర్ ఇసాక్, దాదా గాంధీ, అంగడి ఇసాక్, ఆసిఫ్, బాబావాలి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని యావత్ ప్రపంచంలో పండుగ వాతావరణం నెలకొందని కొనియాడారు. ప్రతి ఏటా ఈ ఉత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. పేదలకు సహకారాన్ని అందించడం వారి పట్ల సేవా గుణాన్ని ప్రదర్శించడం వంటి మంచి బోధనల ద్వారా ప్రపంచవ్యాప్తంగా శాంతిని బోధించిన గొప్ప మహనీయుడు మొహమ్మద్ ప్రవక్త అని కొనియాడారు. ఈ సందర్భంగా మొహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అనేకచోట్ల పెద్ద సంఖ్యలో సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

## అశోక్ నాయక్ కు ఉత్తమ ఉపాధ్యాయుడి పురస్కారం



అనంతపురం, సెప్టెంబర్, 05, : భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించిన గురుపూజోత్సవం -2025 సందర్భంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కే. అశోక్ నాయక్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికయ్యారు. ఈ గురుపూజోత్సవం సందర్భంగా అనంతపురం ఆర్ట్స్ కళాశాల డ్రామా హాల్లో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు ను అయన అందుకున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎం ప్రసాద్ బాబు ఆయనను ఘనంగా సన్మానించి, జ్ఞాపికను బహుకరించారు. కే.అశోక్ నాయక్ రెండున్నర దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయుడిగా ఉత్తమ సేవలను అందించారు. తాను పనిచేసిన ప్రతి పాఠశాలలోనూ అభివృద్ధిలో తనదైన ముద్రవేశారు. విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పడంతో పాటు, నాణ్యమైన విద్యా బోధన లో పేరు పొందారు. ప్రస్తుతం ఆయన అనంతపురంలోని మునిసిపల్ పాఠశాలలో సాంఘిక శాస్త్ర సహాయకుడిగా పనిచేస్తున్నారు. ఇక్కడ కూడా పాఠశాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వీటన్నింటిని గుర్తించి ఆయనకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేశారు. గురుపూజోత్సవం సందర్భంగా ఆయనకు అవార్డు లభించడం ఆయన పని చేస్తున్న పాఠశాలలోని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చ

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కు మిత్రుల సన్మానం



అనంతపురం, సెప్టెంబర్, 05, : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే గురుపూజోత్సవం 2025 లో భాగంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన కె. అశోక్ నాయక్ ను శుక్రవారం సాయంత్రం మిత్ర బృందం సన్మానించింది. అనంతపురం నగరంలోని సుభాష్ రోడ్డులో ఉన్న మారుతి లాడ్జిలో ఆయన కు ఈ ఆత్మీయ సన్మానం జరిగింది. ఆయన మిత్రులు వెంకటరమణ సి. సూరి, జెపి దుర్గేష్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మానవతావాది, మంచి ఉపాధ్యాయుడికి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు రావడం హర్షించదగ్గ పరిణామని వారు పేర్కొన్నారు.

## గురువులే సమాజానికి మార్గదర్శకులు

**- గురువులకు పాదాభివందనం చేసిన ఎమ్మెల్యే అమిలినేని**



అనంతపురం, సెప్టెంబర్, 05, : గురువే దైవంగా భావించే దేశం మనది... గురువులు సంతోషంగా ఉంటేనే విద్యార్థులకు మంచి బోధన అందుతుంది వారి భవిష్యత్తుకు బాటలు వేస్తారు అని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. గడిచిన ఐదేళ్లు గురువులకు కనీస గౌరవం కూడా దక్కలేదని, కూటమి ప్రభుత్వం మాత్రం ఉపాధ్యాయ లోకానికి ఎనలేని గౌరవాన్ని ఇస్తోందన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి గురుపూజోత్సవం ౨2025 సందర్భంగా కళ్యాణదుర్గంలోని ప్రజా వేదికలో ఉపాధ్యాయులను ఎమ్మెల్యే సురేంద్రబాబు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉపాధ్యాయులకు వేతనాలు కూడా సమయానికి ఇవ్వకుండా వారిని మానసికంగా క్షోభకు గురిచేసిందన్నారు. ఉపాధ్యాయుల కోసం వారితో చర్చించి కళ్యాణదుర్గంలో ఉపాధ్యాయ భవన్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గురువులందరికి పాదాభివందనం చేస్తున్నా.. గత ప్రభుత్వ హయాంలో సమయానికి వేతనాలు ఇవ్వకుండా, పీఆర్సీ అంటూ చర్చలకు పిలిచి వారిని నిలువునా మోసం చేశారన్నారు. దీంతో ఉపాధ్యాయ సంఘాలు విజయవాడలో ధర్నాకు పిలుపునిస్తే పోలీసులు అడ్డుపెట్టుకుని ధర్నాకు వెళ్లకుండా ఎక్కడకక్కడ ఆపిన ఏమాత్రం బెదరకుండా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో విజయవాడ చేరుకుని వారి సత్తా చూపారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు అడుగులు వేసిన మీరు ప్రభుత్వం దృష్టిలో ఉన్నారని తప్పకుండా ప్రభుత్వం మీకు న్యాయబద్ధంగా అందాల్సిన పీఆర్సీ, డీఏలు అందుతాయన్నారు..ఇప్పుడు ఉన్న ఉపాధ్యాయులపై భారం పడకుండా ఏకంగా 16 వేలకు పైగా ఉపాధ్యాయులను అందించిందని, నారా లోకేష్ కు గురువుల పట్ల నమ్మకం ఉందని ఆయనే విద్యాశాఖ మంత్రిగా ఉన్నారు కాబట్టి గురువులకు న్యాయం జరుగుతుందన్నారు.. మీరు నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తా.. బీటీపీ ప్రాజెక్ట్ నాకు నిద్రపోయినా, ఉదయం లేచినా అదే గుర్తుకు వస్తుందన్నారు. 2018 నుంచి నేటికీ 7ఏళ్ళు



పూర్తయింది.. నాటికి నేటికీ రేటు వ్యత్యాసం ఉంది అయిన పాత రేటుకు మాత్రమే చేస్తున్నామని ఇదే విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కూడా రివైస్ చేసి పనులు చేస్తున్నారా అని అడిగితే లేదు సార్ పాత ధరకే పనులు చేస్తున్నామని చెప్పగా చాలా సంతోషం మంచి నిర్ణయం తీసుకున్నావ్ అని అభినందించారు.. చాలా గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు కారణం రోడ్లు సరిగా లేకపోవడంతో బస్సులు నడపలేమని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.. ఒక గ్రామానికి విద్యార్థుల కోసం బస్సు వేయిస్తే అక్కడ విద్యార్థులు పాసులు ఇబ్బంది అని చెప్పిన వెంటనే ఏడాది పాసులు అందరికి ఇప్పించామన్నారు.

# పేద విద్యార్థుల వైద్య విద్యకు మరణ శాసనం రాస్తున్న చంద్రబాబు

**- మెడికల్ కళాశాలలను తన బినామీలకు కట్టబెట్టే యత్నం**

**- వైద్య విద్యను ప్రైవేటీకరిస్తే చరిత్ర క్షమించదు చంద్రబాబు**

**- ఆరోగ్యశ్రీ ఇన్సూరెన్స్ పరిధిలోకి వెళ్తే పేద ప్రజలకు తీరని నష్టం**

**- తక్షణం క్యాబినెట్ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలి**

**- లేనిపక్షంలో ప్రజాసంఘాలు, ఇతర పక్షాలతో ప్రజా ఉద్యమం**

**- కూటమి ప్రభుత్వానికి వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి అల్టిమేటం**



అనంతపురం, సెప్టెంబర్ 05, : రాష్ట్రంలో పేదల వైద్య విద్యకు మరణ శాసనం రాసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయాలు తీసుకున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తన బినామీలు, అనుచరులకు కట్టబెట్టేందుకే మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైద్య విద్యను ప్రైవేటీకరిస్తే చంద్రబాబును చరిత్ర క్షమించదని దుయ్యబట్టారు. ఆరోగ్యశ్రీ ఇన్సూరెన్స్ పరిధిలోకి వస్తే పేద రోగులకు తీరని నష్టం సంభవించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పేదలకు వైద్య విద్యను దూరం చేసే కుట్రలో భాగంగానే కేబినెట్ నిర్ణయాలు ఉన్నాయన్నారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 15 నెలలుగా ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకుంటోందన్నారు. "పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేయడానికి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొచ్చారు. ఆ తర్వాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. మధ్య తరగతి కుటుంబాలు ఇప్పటి వరకు రష్యా, ఫిలిప్పీన్ వంటి దేశాలకు వెళ్లి వైద్య విద్య అభ్యసించే పరిస్థితి ఉండేవి. ఇలాంటి తరుణంలో వైద్య విద్యకు పెద్దపీట వేస్తూ రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాల ఏర్పాటుకు వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారు. వైసీపీ హయాంలోనే విజయనగరం, ఏలూరు, రాజమహేంద్రవరం, మచిలీపట్నం, నంద్యాల కళాశాలలు ప్రారంభించి 750 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి తెచ్చారు. తాజాగా కూటమి ప్రభుత్వం 10 మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌పరం చేయడానికి కేబినెట్ నిర్ణయం తీసుకోవడం దారుణం. దీన్ని వ్యతిరేకిస్తున్నాం. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ప్రైవేటీకరణ వైపే అడుగులు వేస్తారు. తన కేబినెట్‌లో ఉన్న మంత్రి నారాయణ, విద్యా సంస్థలు నడుపుతున్న వారికి మెడికల్ కళాశాలలను ధారాదత్తం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. పులివెందుల మెడికల్ కళాశాలకు మంజూరైన అనుమతులను కూడా ఈ ప్రభుత్వం రద్దు చేసింది. వెంటనే కేబినెట్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మెడికల్ కళాశాలలు నిర్వహించాలి. వాస్తవానికి 2019 వరకు రాష్ట్రంలో 11 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు మాత్రమే ఉండి అందులో 2185 ఎంబీబీఎస్ సీట్లు మాత్రమే ఉండేవి. వైఎస్ జగన్ సీఎం అయ్యాక 2550 ఎంబీబీఎస్ సీట్లు సమకూర్చేలా 17 మెడికల్ కళాశాలలకు శ్రీకారం చుడితే వాటిలో 10 కళాశాలలను ఈ ప్రభుత్వం ప్రైవేట్ పరం చేస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పెనుకొండలో నిర్మాణంలో ఉన్న కళాశాలను కూడా పీపీపీ పేరుతో ప్రైవేట్‌కు అప్పగిస్తోంది. వైఎస్ రాజశేఖరరెడ్డి పేదలకు వైద్యాన్ని చేరువ చేయడం కోసం తెచ్చిన ఆరోగ్యశ్రీ పథకం దేశానికే రోల్ మోడల్‌గా నిలిచింది. 2019 వరకు 1059 వ్యాధులకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సలు అందిస్తే వైఎస్ జగన్ సీఎం అయ్యాక 3257 వ్యాధులకు చికిత్సలు అందించారు. కోవిడ్ వంటి పరిస్థితుల్లో ఆరోగ్యశ్రీ అండగా నిలిచింది. గతంలో రూ.3 లక్షల వరకు ఆదాయం ఉన్న వారికి మాత్రమే ఆరోగ్యశ్రీ వర్తిస్తే జగన్ హయాంలో దాన్ని రూ.5 లక్షల ఆదాయం ఉన్న వారికి కూడా అందజేశారు. ఆరోగ్యశ్రీ పథకం కవరేజీ కూడా రూ.25 లక్షల వరకు అందజేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది. ఇప్పుడు ఆరోగ్యశ్రీ పథకాన్ని బీమా కిందకు తీసుకొస్తే పేద, మధ్య తరగతి ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం తన నిర్ణయాలను మార్చుకోకపోతే ప్రజా సంఘాలు, ఇతర పార్టీలతో కలిసి ఉద్యమిస్తాం" అని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు.

# అంచనాలకు మించి సూపర్ సిక్స్, సూపర్ హిట్ విజయోత్సవ సభ

**- మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే దగ్గుపాటి, అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు**

**- పార్టీ నేతలతో సమావేశం.. సభా స్థలాన్ని పరిశీలించిన నాయకులు**

**- ఒక్క అనంతపురం నుంచి లక్ష మంది హాజరవుతారు**

**- ఎమ్మెల్యే దగ్గుపాటి ధీమా**

**- వైసీపీ నాయకులు కళ్లు ఉండి చూడలేని కబోదులు**

**- మంత్రి కొల్లు రవీంద్ర**

**- మాపై విమర్శలు చేసే వారి నోళ్లు మూతపడేలా జనం వస్తారు**

**- గన్ని వీరాంజనేయులు**





అనంతపురం, సెప్టెంబర్, 05, : అనంతపురం నగరంలో నిర్వహించబోయే సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభ అంచనాలకు మించి ఉంటుందని.. మంత్రి కొల్లు రవీంద్ర, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. సూపర్ హిట్ సభకు సంబంధించి నగరంలోని మారుతీ నగర్ లో ఉన్న సాయిబాబా కళ్యాణమండపంలో పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ నియోజకవర్గానికి చెందిన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, కర్నూల్ అర్బన్ అథారిటీ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు ఈ సమావేశానికి హాజరై నాయకులకు, కార్యకర్తలకు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో కూటమి పార్టీ నాయకులతో కలిసి సభా స్థలాన్ని పరిశీలించారు. హిందూపురం ఎంపీ బికె పార్థసారథి, అహుడా చైర్మన్ టీసీ వరుణ్, కూటమి నాయకులు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఇంత పెద్ద కార్యక్రమాన్ని అనంతపురంలో నిర్వహించే అవకాశం ఇచ్చినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్త మీద ఉందన్నారు. నగరంలో మొత్తం 12 క్లస్టర్లు 59 యూనిట్లు, 279 మంది బూత్ ఇన్చార్జీలు ఉన్నారని.. వీరంతా బాధ్యత తీసుకుంటే లక్ష మంది రావడం అనేది చాలా చిన్న విషయం అన్నారు. అనంతపురం జిల్లా పై ముఖ్యమంత్రి చంద్రబాబుకు చాలా నమ్మకం ఉందని... పార్టీకి ఇక్కడ ప్రజలు ఎంతో సహకరించారన్నారు. అందుకే 14 నియోజకవర్గాల్లోనూ విజయం సాధించామన్నారు. మూడున్నర లక్షల మంది ఈ సభకు హాజరవుతారని.. ఇందులో లక్ష మందికి పైగా అనంతపురం నుంచి వస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రజలు మాపై నమ్మకంతో 94% మ్యాండేట్ తో గెలిపించారన్నారు. 164 మంది ఎమ్మెల్యేలు గెలవడం అన్నది దేశ చరిత్రలో ఎక్కడా లేదన్నారు. ఐదేళ్లపాటు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు, 11 లక్షల కోట్లు అప్పులు, ప్రభుత్వ ఆస్తులు అమ్మి, తాకట్టు పెట్టిన వైసీపీకి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా ప్రజలు మాకు తీర్పునిచ్చారన్నారు. అందుకే ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామన్నారు. పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. హంద్రీనీవా నీరు కుప్పానికి తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. హామీల అమలుపై ఆనందాన్ని ప్రజలతో పంచుకోవడానికి అనంతపురం నగరంలో ఈ సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తో పాటు కూటమి పార్టీల ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు అంతా హాజరవుతారన్నారు. అర్బన్ నియోజకవర్గంలో తాము అనుకున్న దానికన్నా ఎక్కువ మంది వచ్చే అవకాశం ఉందన్నారు. సుమారు లక్షల మందికి పైగా వచ్చే అవకాశం ఉందన్నారు. ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలే చెబుతున్నారని.. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న రహదారులన్నీ మరమ్మతులు చేశామని, కొత్త రోడ్లు వేస్తున్నామన్నారు. రాయలసీమలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తున్నామని పెట్టుబడులు కూడా పెద్ద ఎత్తున వస్తున్నట్లు చెప్పారు. మద్యం కేసులో అన్ని చట్ట ప్రకారం జరుగుతున్నాయని...ఇందులో అన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కొన్ని బ్రాండ్లు మాత్రమే విక్రయాలు చేసి.. ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడారన్నారు. బార్లకు ఎక్కువ ధరలు పెట్టడం అన్నది జగన్మోహన్ రెడ్డి పాపమేనన్నారు. మద్యం షాపులను కూడా తాకట్టు పెట్టడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందన్నారు. కొందరు రోడ్లపై తాగుతున్నారనే ఉద్దేశంతోనే.. పర్మిట్ రూములు అనుమతించామన్నారు. మెడికల్ కళాశాల ప్రైవేటు పరం చేస్తున్నారన్న దాంట్లో వాస్తవం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో వీటి ద్వారా దోచుకోవాలని చూశారని.. ఇప్పుడు మేనేజ్మెంట్ వారి ఇచ్చిన నిబంధనల ప్రకారం అన్నీ ఉంటాయన్నారు. ఆప్కాబ్ చైర్మన్ వీరాంజనేయులు మాట్లాడుతూ.. ఇటీవల కడపలో మహానాడు కార్యక్రమాన్ని రాయలసీమ ప్రజలు విజయవంతం చేశారని..ఇప్పుడు అనంతపురంలో సూపర్ హిట్ పథకాన్ని సభను సూపర్ సక్సెస్ చేస్తారన్నారు. ప్రతిపక్ష హోదా లేకుండా ప్రతిపక్ష నేతగా చెప్పుకుంటున్న జగన్మోహన్ రెడ్డి కళ్లు బైర్లు కమ్మే విధంగా ఈ సభ ఉంటుందన్నారు. అర్బన్ నియోజకవర్గంలో పదివేల మంది కేఎస్ఎస్ లో ఉన్నారని.. వీరందరు బాధ్యత తీసుకుంటే లక్ష మంది పైగా వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ఇందులో మహిళలు ఎక్కువగా ఈ సభకు రావాలని ఉత్సాహం చూపిస్తున్నారన్నారు. వైసిపి నాయకులు చేస్తున్న దుష్ప్రచారానికి తెరదించే విధంగా ఈ సభ ఉంటుందన్నారు. విమర్శలు చేసిన ప్రతి నోరు మూతపడేలా జనం తరలి వస్తారని వీరాంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, జె ఎల్ మురళీధర్, రాయల్ మురళి, రామలింగ రెడ్డి, ఆలం నరసనాయుడు, వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, కొండన్న, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో రైతాంగానికి తీరని ద్రోహం

**- విత్తనాల నుంచి ఎరువుల వరకు పడరాని పాట్లు**

**- సాగు విస్తీర్ణం తగ్గినా రైతులకు తప్పని యూరియా కష్టాలు**

**- ప్రజాప్రతినిధులు, అధికారుల అండతోనే బ్లాక్ మార్కెట్‌కు యూరియా**

**- సమస్యలపై ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి స్థానంలో ఉండి బెదిరింపులా?**

**- మాపై కాదు.. మీ వ్యవసాయశాఖ మంత్రి, అధికారులపై కేసులు పెట్టండి**

**- హెచ్ఎల్సీ నార్త్, సౌత్ కెనాళ్లకు నీరు విడుదల చేయాలి**

**- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత డిమాండ్**



అనంతపురం, సెప్టెంబర్,05, : ఏ ముహూర్తంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందో అప్పటి నుంచి రైతాంగం పరిస్థితి దయనీయంగా మారిపోయిందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. విత్తనం నుంచి ఎరువుల వరకు రైతులు పడరాని పాట్లు పడాల్సి వస్తోందన్నారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రైతుల జీవితాలు అగమ్యగోచరంగా తయారయ్యాయని ధ్వజమెత్తారు. అన్నదాత ఆక్రందన గురించి ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. గత ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లలో అతివృష్టి, అనావృష్టితో పంటలు తీవ్రంగా దెబ్బతింటే ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ అందించలేదని తెలిపారు. ఈ ఖరీఫ్‌లో కూడా పరిస్థితి అలాగే ఉందన్నారు. జూన్ 10వ తేదీ తర్వాత ఆగస్టు 10వ తేదీ వరకు జిల్లాలో వర్షాలు కురవలేదని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం చేష్టలుడిగినట్లుగా వ్యవహరిస్తోందన్నారు.

ఖరీఫ్ సీజన్‌కు ముందు, ఆ తర్వాత ప్రభుత్వాన్ని అప్రమత్తం చేస్తూ రైతుల పరిస్థితి తెలియజేసినా పట్టించుకోలేదని మండిపడ్డారు. సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనంతపురం జిల్లాలో సాగు విస్తీర్ణం తగ్గినా తగినంత యూరియా ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. 30 వేల మెట్రిక్ టన్నులు వచ్చాయి.. గతం కంటే ఎక్కువ ఇచ్చాం అని ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతున్నారని, మరి వచ్చిన యూరియా అంతా ఎక్కడకు వెళ్లిందని ఆయన ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు, అధికారుల అండతో డిస్ట్రిబ్యూటర్ల నుంచి ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు యూరియా అక్రమంగా తరలిపోయిందని ఆరోపించారు. రైతాంగం సమస్యలపై ప్రతిపక్షాలు ప్రశ్నించినా, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా, పత్రికల్లో కథనాలు రాసినా ముఖ్యమంత్రి స్థానంలో ఉండి బెదిరిస్తారా? అంటూ మండిపడ్డారు. ఆగస్టు 10వ తేదీ వరకు వర్షాల జాడే లేకుంటే వచ్చిన యూరియా ఎక్కడకు వెళ్లిందని సూటిగా ప్రశ్నించారు. "మాపై కేసులు పెడతామని బెదిరించడం కాదు.. మీ వ్యవసాయశాఖ మంత్రి, కమిషనర్, జాయింట్ డైరెక్టర్లు, డిస్ట్రిబ్యూటర్లపై కేసులు పెట్టండి. ప్రజాప్రతినిధుల అండ ఉందన్న ధైర్యంతోనే యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించేశారు. అంతా అయిపోయాక చిన్న వ్యాపారులపై విజిలెన్స్ అధికారులు దాడులు చేస్తున్నారు. డిస్ట్రిబ్యూటర్లపై ఎందుకు కేసులు పెట్టడం లేదు. బ్లాక్ మార్కెట్‌కు తరలించిన సొమ్ము మీకు కూడా అందిందా? లేకపోతే ఎందుకింత ఉదాసీనంగా ఉన్నారు" అని చంద్రబాబును ప్రశ్నించారు. ఇప్పటికే రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర కల్పించలేకపోయారని, ఖరీఫ్ సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై కూడా దృష్టి సారించడం లేదన్నారు. హెచ్ఎల్సీకు నీరు వస్తున్నా నార్త్, సౌత్ కెనాళ్లను నీరు విడుదల చేయలేదని మండిపడ్డారు. తక్షణం నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్నదాతల పట్ల ప్రకృతి చిన్నచూపు చూస్తే ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని తెలిపారు. రైతాంగం సమస్యలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో నిరసన ర్యాలీలు చేపట్టి ఆర్డీఓలకు వినతిపత్రాలు అందించనున్నట్లు చెప్పారు. పెద్ద ఎత్తున రైతులు ర్యాలీలో పాల్గొని ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. అనంతపురం రెవెన్యూ డివిజన్‌కు సంబంధించి సెప్టెంబర్ 9వ తేదీన నగరంలోని జెడ్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న వైఎస్ఆర్ విగ్రహం నుంచి ర్యాలీ ప్రారంభమై సప్తగిరి సర్కిల్ మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు కొనసాగుతుందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందజేయనున్నట్లు చెప్పారు. రైతులు, వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు తరలివచ్చి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని కోరారు.

## ముడా కేసులో సిద్ధరామయ్యకు భారీ ఊరట



బెంగళూరు : ముడా కేసులో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు భారీ ఊరట లభించింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) భూ కేటాయింపుల కేసులో సిద్ధరామయ్య, ఆయన కుటుంబ సభ్యులపై వచ్చిన ఆరోపణలన్నీ నిరాధారమైనవి, అసత్యమైనవనీ జస్టిస్ పి.ఎన్. దేశారు నేతృత్వంలోని ఏకసభ్య విచారణ కమిషన్ తేల్చి చెప్పింది. దీంతో సిద్ధరామయ్యకు కమిషన్ నివేదిక ఉపశమనం కలిగించింది. కాగా, కర్ణాటకలోని ముడా భూముల వ్యవహారంలో.. సిద్ధరామయ్య, అతని కుటుంబ సభ్యులు 14 స్థలాలను అక్రమంగా కేటాంయింపులు జరిపినట్టు బిజెపి నేతలు తీవ్ర ఆరోపణలు చేశారు. అయితే ఈ కేసు విచారణలో సిద్ధరామయ్యపై వచ్చిన ఆరోపణలు అసత్యమని, వాటికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవని, కనీసం చట్ట ఉల్లంఘన కూడా జరగలేదని పి.ఎన్ దేశారు కమిషన్ నివేదికలో పేర్కొంది. డీ-నోటిఫై అయిన భూములను ముడా తిరిగి వినియోగించుకున్నందుకు భూమి యజమానులకు పరిహారంగా స్థలాలు కేటాయించడమైందని, ఇది చట్ట ప్రకారమే జరిగిందని ఈ నివేదిక స్పష్టం చేసింది. తాజాగా ఈ విషయాన్ని న్యాయ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి హెచ్.కె. పాటిల్ వెల్లడించారు. గురువారం జరిగిన కేబినెట్ సమావేశం అనంతరం విధాన సౌధలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జస్టిస్ పీ.ఎన్. దేశారు నేతృత్వంలోని కమిషన్ సమర్పించిన నివేదికకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని చెప్పారు. మరోవైపు కొందరు ముడా అధికారుల పనితీరుపై కమిషన్ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసింది. 2020 నుంచి 2024 మధ్య పనిచేసిన కొంతమంది కమిషనర్లు నిబంధనలకు విరుద్ధంగా, తమకు ఇష్టమొచ్చినట్లు ప్రత్యామ్నాయ స్థలాలను కేటాయించారని పేర్కొంది. ఈ అక్రమాలపై సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

## క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నాం




విశాఖపట్నం : క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నామని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శుక్రవారం విశాఖపట్నంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు ప్రసంగించారు. ఈ సదస్సును ఏసీఐఏఎం, భోపాల్ నేషనల్ లా యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ న్యాయవ్యవస్థ అత్యంత ముఖ్యమైనదని.. దీనిపై ప్రజలకు అపారమైన నమ్మకముందని అన్నారు. మధ్యవర్తిత్వం నిర్వహించేందుకు మెలకువలు అవసరమని.. దీని ద్వారా సమస్యకు సత్వర పరిష్కారం లభిస్తుందని చెప్పారు. న్యాయం పొందడం తమ హక్కు అని ప్రజలు భావించి కోర్టులకు వస్తుంటారన్నారు. నూతన సాంకేతికత వినియోగంలో భారత్ పరుగులు పెడుతోందన్నారు. క్వాంటమ్ వ్యాలీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందని చెప్పారు. అవసరమైన ఎకో సిస్టమ్ తీసుకురావాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నామని సిఎం తెలిపారు.

## దేశంలో తగ్గిన జననాల రేటు , సంతానోత్పత్తి రేటు



న్యూఢిల్లీ : దేశంలో జననాల రేటు తగ్గినట్లు సర్వే తెలిపింది. భారతదేశ జనన రేటు (సిబిఆర్) జనాభాలో ప్రతి వెయ్యిమందికి ఒక ఏడాదిలో జన్మించే చిన్నారుల సంఖ్యను సిబిఆర్‌గా లెక్కిస్తారు. 2022లో 19.1శాతం ఉండగా, 2023లో 18.4కి పడిపోయింది. 2022తో పోలిస్తే ఏడు పాయింట్లు తగ్గినట్లు తాజా శాంపిల్ రిజిస్ట్రేషన్ స్టాటిస్టికల్ సర్వే తెలిపింది. దేశంలోని మొత్తం సంతానోత్పత్తి రేటు (టిఎఫ్ఆర్) రెండేళ్లలో మొదటిసారి 2023లో 1.9కి పడిపోయింది. 2021, 2022లో భారతదేశ టిఎఫ్ఆర్ 2.0 వద్ద స్థిరంగా ఉంది. ఈవారం భారత రిజిస్ట్రార్ జనరల్ కార్యాలయం విడుదల చేసిన నివేదిక ప్రకారం.. బీహార్‌లో సిబిఆర్ అత్యధికంగా 25.8 గా, తమిళనాడులో అత్యల్పంగా 12గా ఉంది. పెద్ద రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల్లో బీహార్ అత్యధిక టిఎఫ్ఆర్ (2.8)గా ఉండగా, ఢిల్లీలో అత్యల్పంగా 1.2గా నమోదైంది. 18రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు 2.1 భర్తీస్థాయి టిఎఫ్ఆర్ కంటే తక్కువ టిఎఫ్ఆర్‌ను నివేదించాయని నివేదిక హైలెట్ చేసింది. దేశంలో ముడి మరణాల రేటు 2023లో 6.4గా ఉందని, ఇది 2022తో పోలిస్తే 0.4పాయింట్ల తగ్గుదల అని నివేదిక పేర్కొంది. 2020-2022 మరియు 2021-2023 మధ్య కాలంలో శిశు మరణాల రేటు జాతీయ స్థాయిలో 1పాయింట్ తగ్గింది. నాలుగేళ్లు ఆలస్యంగా ఈ ఏడాది మేలో 2021 ఏడాదికి సంబంధించి సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (సిఆర్ఎస్), నమూనా రిజిస్ట్రేషన్ సిస్టమ్ (ఎస్ఆర్ఎస్), మెడికల్ సర్టిఫికేషన్ ఆఫ్ కాజ్ ఆఫ్ డెత్ (ఎంసిసిడి) నివేదికలను ఆర్‌జిఐ విడుదల చేసింది. జూన్‌లో 2022కి సంబంధించి ఎస్ఆర్ఎస్, సిఎస్ఆర్, ఎంసిసిడి డేటాను విడుదల చేసింది. 2023కి సంబంధించి ఎస్ఆర్ఎస్ నివేదికను వెల్లడించినప్పటికీ, సిఆర్ఎస్, ఎంసిసిడి డేటాలను వెబ్‌సైట్‌లో పొందుపరచలేదు. ఎస్ఆర్ఎస్ 2023 నివేదిక ప్రకారం.. దేశంలో వృద్ధుల నిష్పత్తి (60 ఏళ్లు పైబడిన వారు) ఒక సంవత్సరంలో 0.7 శాతం పాయింట్లు పెరిగి జనాభాలో 9.7శాతానికి చేరుకుంది. కేరళలో వృద్ధుల జనాభా 15శాతం ఉండగా, అత్యల్పంగా అస్సాం (7.6శాతం), ఢిల్లీ (7.7శాతం), జార?ండ్ (7.6శాతం ) ఉన్నట్లు నివేదిక తెలిపింది.

## భారత్‌పై ట్రంప్ అక్కసు.. సోషల్ మీడియాలో సంచలన పోస్ట్..



భారత్-అమెరికా మధ్య సంబంధాలపై ఆ దేశ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాల మధ్య సంబంధాలపై ఆయన మాట్లాడుతూ.. తాము భారత్, రష్యాలకు దూరమైనట్లే అని పేర్కొన్నారు. షాంఘై సహకార సంస్థ సదస్సులో ప్రధాని మోడీ, పుతిన్, జిన్‌పింగ్‌లు కలిసి ఉన్న ఫొటోను షేర్ చేసిన ట్రంప్.. ఆ మూడు దేశాలు ఉజ్వల భవిష్యత్తు కలిగి ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఇక భారత్, రష్యాలను చైనా కోల్పోయినట్లు కనిపిస్తోంది. ఆ మూడు దేశాలకు సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుతూ, తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్లో వ్యంగ్యంగా పోస్టు చేశారు. ఇక, ప్రతీకార టారిఫ్స్ తో ప్రపంచ దేశాలపై డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడుతున్న వేళ.. తియాన్‌జిన్ వేదికగా జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో రష్యా, చైనా, భారత్ అధినేతలు ఒకే వేదికపై కలిశారు.అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లపై చర్చించి.. తామంతా ఏకతాటిపై ఉన్నట్లు అమెరికాకు సంకేతాలు పంపించారు. వీరి భేటీపై ప్రపంచవ్యాప్తంగా సుదీర్ఘ చర్చ కొనసాగుతుంది. ట్రంప్ తీరుతోనే ఆ మూడు దేశాలు ఒక్కటయ్యాయనే వాదన కూడా యూఎస్ లో వినిపిస్తుంది. ఈ నేపథ్యంలో మిత్ర దేశంగా ఉన్న భారత్ తమకు దాదాపుగా దూరమైనట్లు అని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# వరుణ ప్రకోపంతో ఖరీఫ్ దక్కేనా?



ముందస్తు భారీ వర్షాలు ఈ ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయానికి ఒక వరంగా మొదట రైతుల్లో ఆశల జల్లు కురిపించినప్పటికీ, ఆగస్టు నెల మధ్య నుంచి వరుణుని ప్రకోపంతో కుండపోత వర్షాలు, క్లౌడ్‌బర్స్ట్ సంభవించి వ్యవసాయానికి తీరని నష్టం కలుగుతోంది. ఎడతెరిపి లేని ఈ వర్షాలు పంటలపై చీడపీడలకు, తెగుళ్లకు దారితీస్తున్నాయి. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఖరీఫ్ పంటలపై విపరీత ప్రభావం కనిపిస్తోంది. దీంతో ఈ తెగుళ్ల నివారణకు పిచికారీ చేయడం తదితర పనులకు రైతులు అత్యధికంగా ఖర్చు చేయవలసి వస్తోంది. పత్తిపంటపై పచ్చదోమ, వరిపంటపై ఫిజి వైరస్, గుజరాత్‌లో బ్లాక్ గ్రబ్ ఇవన్నీ రైతులను బెదిరిస్తున్నాయి. ఉత్తర భారతంలో ముఖ్యంగా పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్ము, కశ్మీర్ రాష్ట్రాల్లో పంటలు పూర్తిగా నేలమట్టమయ్యాయి. పొలాలు జలమయమయ్యాయి. మధ్య భారతంలోని కొన్ని ప్రాంతాలు కూడా ఇదే విధంగా దెబ్బతిన్నాయి. ఒక్క పంజాబ్‌లోనే కోతకు రాకుండా చేలల్లోనే ఉన్న పంటలు 1,50,000 హెక్టార్ల మేరకు నీట మునిగాయి. బాస్మతి, బాస్మతి కాని వరి పంటలకు తీవ్ర నష్టం ఏర్పడింది. హర్యానా లోని 12 జిల్లాలకు చెందిన 1402 గ్రామాల రైతులు దాదాపు 2,50,000 హెక్టార్ల మేరకు పంటలను కోల్పోయారని ఆల్ ఇండియా కిసాన్ సభ వెల్లడించింది. హిమాచల్‌ప్రదేశ్‌లోని 25,000 ఎకరాల యాపిల్ తోటలు ధ్వంసం అయ్యాయి. జమ్మూకశ్మీర్‌లోని వేలాది ఎకరాల వరిపంట తుడుచుపెట్టుకుపోయింది. పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఈ వరదలను జాతీయ విపత్తుగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాయి. ఆగస్టు 29 నాటికి దేశంలో 109.28 మిలియన్ హెక్టార్లలో ఖరీఫ్ పంటల విత్తనాలు నాటడం జరిగింది. గత ఏడాది ఇదే సమయానికి చేపట్టిన సాగు కన్నా 3.25 మిలియన్ హెక్టార్లు ఎక్కువ. వీటిలో వరి, మొక్కజొన్న పంటలే ఎక్కువ. వరి గత ఏడాది కన్నా 2.66 మిలియన్ హెక్టార్ల ఎక్కువగా అంటే మొత్తం 43.19 మిలియన్ హెక్టార్లలో సాగు చేపట్టడం జరిగింది. అలాగే మొక్క జొన్న గత ఏడాది కన్నా ఒక మిలియన్ హెక్టార్లు ఎక్కువగా మొత్తం 9.4 మిలియన్ హెక్టార్లలో సాగవుతోంది. మొదట్లో సేద్యానికి అనుకూల వాతావరణం నెలకొనడంతో ఎరువుల వినియోగం పెరిగింది. గత ఏడాది కన్నా ఈ ఏడాది ఏప్రిల్ జులై మధ్య ఎరువుల విక్రయాలు 14.2% వంతున పెరిగి మొత్తం 12.4 మిలియన్ టన్నుల వరకు అమ్ముడయ్యాయి. అయితే డిమాండ్‌కు తగిన విధంగా ఎరువులు లభ్యంకాక రైతులు పడిగాపులు పడవలసి వచ్చింది. 1980 నుంచి రికార్డులను పరిశీలిస్తే సెప్టెంబర్‌లో ఎప్పుడూ సాధారణం కన్నా సరాసరి 167.9 మి.మీ మించి అధిక వర్షపాతం నమోదు కాలేదు. కానీ ఈ ఏడాది మాత్రమే సాధారణం కన్నా జూన్‌లో 8.9%, జులైలో 4.8%, ఆగస్టులో 5.2% అధికంగా వర్షపాతం నమోదైంది. తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లో బీహార్, అసోం, త్రిపుర, మేఘాలయ, మణిపూర్ రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాలు తప్ప దేశంలోని మిగతా ప్రాంతాల్లో సాధారణం నుంచి అసాధారణ వర్షపాతం నమోదైంది. చాలా అస్తవ్యస్తమైన నైరుతిపవనాల సంవత్సరంగా 2025 రికార్డు కెక్కింది. కుంభవృష్టి కురియడమే కాదు, అకాల వర్షాలతో జనజీవనం, వ్యవసాయం ఛిన్నాభిన్నమైంది. ఈ అత్యధిక వర్షాలు అసాధారణమని ఐఎండి (భారత వాతావరణ విభాగం) ఆందోళన వెలిబుచ్చింది. సెప్టెంబర్ 1, 2 తేదీల్లో 24 గంటల్లో సాధారణ వర్షపాతం కన్నా అత్యధికంగా హర్యానాలో 806%, పంజాబ్‌లో 759%, హిమాచల్‌ప్రదేశ్‌లో 510%, ఢిల్లీలో 740%, చండీగఢ్‌లో 1638%, రాజస్థాన్‌లో 193% కుండపోత వర్షాలు కురిశాయి. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంతాల్లో పంట నష్టాలను సమీక్షించడానికి ప్రత్యేక బృందాన్ని పంపింది. పంట నష్టాలపై ఫిర్యాదులు స్వీకరించడానికి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసింది. సెప్టెంబర్ నెలంతా ఇదే విధంగా వర్షాలు కొనసాగితే ప్రస్తుతం కోతకొచ్చిన పంటలన్నీ పూర్తిగా దెబ్బతింటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. వాతావరణ మార్పుల వల్లనే ఇప్పుడు కుంభవృష్టి కురుస్తోందని వాతావరణ నిపుణులు కొందరు చెబుతున్నా, ఎర్త్‌సైన్సెస్ మంత్రిత్వశాఖ మాజీ కార్యదర్శి శాస్త్రవేత్త మాధవన్ నాయర్ రాజీవన్ అది కారణం కాదని తోసిపుచ్చారు. ఉత్తరభారతం, హిమాలయ ప్రాంతాల్లో ఆగస్టు, సెప్టెంబరుల్లో భారీ వర్షాలు కురియడానికి వాతావరణ మార్పుతో ముడిపెట్టలేమన్నారు. తూర్పున బంగాళాఖాతంలో తేమతో నిండిన వాతావరణం అరేబియా సముద్ర వాతావరణ అలజడులతో సంఘర్షించడమే దీనికి కారణమని ఆయన వివరించారు. అయినా రుతుపవనాల సమయంలో అధిక ఆవృతం (అధిక ఫ్రీక్వెన్సీ)తో వర్షాలు కురియడం అసాధారణం. సాధారణంగా ఆగస్టులో ఒకటి, రెండు అరేబియా సముద్ర అలజడులు సంభవిస్తుంటాయి. కానీ ఈ సీజన్‌లో నాలుగు అలజడులు సంభవించడం విశేషం. శీతాకాలంలో అరేబియా అలజడులు ఉత్తరాదిలో వర్షాలకు దారి తీస్తుంటాయి. కానీ ఈ రుతుపవనాల సమయంలో వాటి తీవ్రత ఎక్కువగా ఉండడం అసాధారణమని రాజీవన్ పేర్కొన్నారు. భూతాపం పెరిగిపోతుండడంతో ఆర్కిటిక్ మంచు ఫలకలు కరిగిపోవడంతో రుతుపవనాల సమయంలో అరేబియా సముద్ర ఉపరితలంపై తుపాన్ల అలజడి చెలరేగుతోందని కొంతమంది శాస్త్రవేత్తలు నమ్ముతున్నా దానికి సరైన ఆధారాలు లేవని మాధవన్ నాయర్ పేర్కొన్నారు. కాస్పియన్ రీజియన్ నుంచి అరేబియా సముద్ర తుపాన్లు పుడుతుంటాయని మధ్య ఆసియా మీదుగా ప్రయాణించి ఉత్తర భారతానికి చేరుకుంటాయి. వీటి తీవ్రత ఈ రుతుపవనాల సమయంలో అత్యంత వాడిగా పెరుగుతుండడం అర్థం కాని విషయంగా నాయర్ వివరించారు.

# జన జీవనాన్ని అతలాకుతలం చేస్తున్న ప్రకృతి వైపరీత్యాలు



గత కొంతకాలంగా పలు రాష్ట్రాల్లో అనూహ్యంగా భారీ వర్షాలు పడి, జన జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. గంటల వ్యవధిలోనే అత్యధిక వర్షపాతం నమోదై, ఆకస్మిక వరదలు ముంచెత్తుతున్నాయి. వాగులూ వరకలూ, నదీనదాలూ ఉప్పొంగి, తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, హర్యానా, జమ్ము కాశ్మీర్, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో అధిక వర్షాలు నమోదయ్యాయి. పెద్దఎత్తున ఆస్తినష్టం, ప్రాణనష్టం సంభవించాయి. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్ము కాశ్మీర్‌లలో ఏటవాలు భూభాగాల్లోని నిర్మాణాలూ, నివాసాలూ చూస్తుండగానే జల ప్రవాహంలో కొట్టుకుపోయాయి. ఉత్తరాఖండ్‌లోని ధారావి పట్టణం చాలా భాగం ఉనికిలో లేకుండా పోయింది. జమ్ము కాశ్మీర్లో కొండ చరియలు విరిగిపడి, 32 మంది వరకూ వైష్ణోదేవి యాత్రికులు దుర్మరణం చెందారు. గడిచిన 40 రోజుల్లో దేశం మొత్తమ్మీద భారీ వర్షాలూ, వరదలు కారణంగా సుమారు వెయ్యి మంది ప్రాణాలు కోల్పోయారు. రహదారులు, వంతెనలు, భవనాలు, పంటలూ అస్తవ్యస్తమయ్యాయి. వేల కోట్ల ఆస్తినష్టం జరిగింది. ప్రతి ఏటా వర్షాలూ వరదలూ రావడం సాధారణమే అయినప్పటికీ - వాతావరణంలో ఇంత అపసవ్యత, అస్తవ్యస్తత ఎందుకు సంభవిస్తోంది? కురిస్తే అధిక వర్షం, లేకుంటే ఉష్ణతాపం ఎందుకు సర్వ సాధారణ దృశ్యంగా మారిపోతోంది? ఇలాంటి అంశాలను శాస్త్రీయంగా కనుక్కొని, పరిష్కార మార్గాలను అన్వేషించాలి. అంతర్జాతీయ వాతావరణ నిపుణుల అధ్యయనం ప్రకారం పర్యావరణ రక్షణ వ్యవస్థలు కొన్ని దశాబ్దాలుగా దారుణంగా దెబ్బతిన్నాయి. దాని ఫలితమే వాతావరణంలో ఇంత అస్తవ్యస్తత. అంచనాకు అందని అతి, అనావృష్టుల వైపరీత్యం! దక్షిణాసియా దేశాలైన చైనా, భారత్, పాకిస్తాన్‌లో మునుపెన్నడూ లేని విధంగా ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయి. ఒకే ప్రాంతంలో క్లౌడ్ బరస్ట్ సంభవించి, అధిక వర్షపాతం నమోదవ్వడంబీ ఆకస్మిక వరదలు ముంచెత్తటం కనిపిస్తోంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా మాన్సూన్ టర్ఫ్ (రుతుపవన పీడన రేఖ) నెమ్మదిగా దక్షిణ దిశగా కదలటమే దీనికి కారణమని వాతావరణ శాస్త్రవేత్తల పరిశీలన. తీవ్రంగా ఎండలు కాయడం, ఆ వెంటనే అధిక పీడనం ఏర్పడి భారీ వర్షపాతం సంభవించటం సాధారణ ప్రక్రియగా మారిపోయిందని చెబుతున్నారు. అడవుల నరికివేత, ఉష్ణోగ్రతల పెరుగుదల పర్యవసానంగా నియంత్రణలో లేని అస్థిరమైన వాతావరణం ఏర్పడుతుందని వివరిస్తున్నారు. పర్యావరణ సమతుల్యతను పునరుద్ధరించటం, పరిరక్షించటం మాత్రమే ఈ సమస్య పరిష్కారానికి ఏకైక మార్గం. అభివృద్ధి, ఆధునీకరణ పేరిట అధిక లాభాలను గుంజుకోవటానికి అడవుల మీద, ప్రకృతి వనరుల మీదా కార్పొరేట్లు చాలా కాలంగా కన్నేశారు. వారికి అనుగుణంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ పర్యావరణానికి హాని చేసే విధంగా అటు గిరి అడవులను, ఇటు మడ అడవులను పెట్టుబడిదారులకు అప్పగించే విధానాలను అవలంబిస్తున్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లో వందలాది విద్యుత్ ప్రాజెక్టులు, విలాస రిసార్టులూ నదీ ప్రవాహ మార్గాలపై నిర్మితమయ్యాయి. బాక్సైట్, లేటరైట్ తవ్వకాల పేరిట దట్టమైన అడవులను కార్పొరేట్ల పరం చేయటానికి పాలకులు చట్టాలకు పాతరేసి మరీ తలుపులు తెరుస్తున్నారు. అడవులను, నదులను, ప్రకృతి వనరులను చిన్నాభిన్నం చేసే విధ్వంసక విధానాలనే అభివృద్ధి నమూనాలుగా బొంకుతూ,

అడ్డొచ్చిన రైతులపై, గిరిజనులపై, ప్రజాసంఘాలపై నిర్బంధకాండ సాగిస్తున్నారు. ప్రకృతిలోని చెట్టూ చేమా, నింగీ నేలా, ఏరూ నీరూ భూమ్మీద నివసించే అందరివీ. వాటిని ఏ కొందరికో విచక్షణా రహితంగా ధారాదత్తం చేస్తే సహజ రక్షిత వ్యవస్థలు నాశనమవుతాయి. ప్రకృతి వైపరీత్యాలు ముంచుకొస్తాయి. కాబట్టి, పాలకులు ప్రజలను, ప్రకృతిని పరిగణనలోకి తీసుకొని, విధానాలను రూపొందించాలి. సమగ్రమైన పర్యావరణ పరిరక్షణ విధానాన్ని రూపొందించి, కచ్చితంగా అమలు చేయాలి. నివాసాలు నీట మునిగితే, ప్రజలు ప్రాణాలు కోల్పోతే- అదేదో దైవలీల అని, పాప ప్రక్షాళన అని ఉత్తరాఖండ్ మంత్రి ఒకరు క్రూర పరిహాసం చేశారు. కార్పొరేట్లు ప్రకృతి వనరులను ధ్వంసం చేస్తుంటే - ఆ నిజాన్ని గ్రహించకుండా మతవాదులు ప్రజలను కర్మ సిద్ధాంతాల్లో ముంచెత్తుతారు. వీరిద్దరి బంధమే ప్రజలకు, పర్యావరణానికి పెను ప్రమాదమన్న నిజాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలి.

# బహుళ ధ్రువ ప్రపంచం...



ఏకపక్ష విధానాలు ఇకపై సాగవని, బహుళ ధ్రువ ప్రపంచం దిశగా కలిసికట్టుగా సాగాలన్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) 25వ శిఖరాగ్ర సమావేశం సందేశం ముదావహం. ఏడేళ్ల అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోడీ చైనా పర్యటన.. సరికొత్త ఆశలకు, అవకాశాలకు తెరలేపింది. చైనా, రష్యాలతో సంబంధాలను మరింత మెరుగుపరుచుకునేందుకు బాటలు వేసింది. ప్రపంచ దేశాలపై సుంకాలంటూ వాణిజ్య యుద్ధం మొదలుపెట్టిన ట్రంప్ రష్యా నుంచి చమురు కొనుగోలుపై నానాయాగీ చేస్తూ భారత్‌పై ప్రతీకార సుంకాలు విధించడం, చైనాతో కూడా ఈ విషయంలో తెగేదాకా లాగి చివరకు వెనక్కితగ్గడం లాంటి అమెరికా ఏకపక్ష వైఖరులకు చెంపపెట్టు. ఆధిపత్య ధోరణులను విడనాడాలని, వివిధ దేశాల సార్వభౌమత్వాన్ని, హక్కులను పట్టించుకోకుండా ఏకపక్షంగా తీసుకునే చర్యలకు చెల్లుచీటీ పలకాలని తియాన్‌జిన్‌లో రెండు రోజులపాటు జరిగిన ఎస్‌సిఒ డిక్లరేషన్ పిలుపునివ్వడం సముచితం. ట్రంప్ పాక్‌ను ఆకాశానికెత్తుతుండగా పాక్ సమక్షంలోనే పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించడంతోపాటు చనిపోయిన, గాయపడిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం, ఇటువంటి వాటికి కుట్ర పన్నే వారిని, అమలుచేసే వారిని, మద్దతిచ్చేవారిని చట్టం ముందు నిలపాలన్న తియాన్‌జిన్ సదస్సు తీర్మానం అభినందనీయం. గాజాలో ఇజ్రాయిల్ మారణహోమాన్ని, మానవతా సంక్షోభాన్ని ఖండించడంతోపాటు పాలస్తీనాకు న్యాయమైన, సమగ్రమైన పరిష్కారం కనుగొనడమే పశ్చిమాసియాలో శాంతికి ఏకైక మార్గం. పాక్‌లో తీవ్రవాద దాడులు, ఆఫ్ఘన్‌లో జాతుల, రాజకీయ గ్రూపుల ప్రభుత్వం ఏర్పడాలన్న ఆకాంక్షసహా పలు అంశాలపై రూపొందించిన డిక్లరేషన్‌ను భారత్, చైనా, రష్యా, పాక్ సహా పది సభ్య దేశాలు ఆమోదించడం, మరో 17 దేశాలు చర్చల్లో భాగస్వాములుగా ఉండటం శుభపరిణామం. ప్రపంచ జనాభాలో 42 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తూ, 30 లక్షల కోట్ల డాలర్ల జిడిపి కలిగివున్న ఆసియా, ఆఫ్రికా, ఐరోపా ఖండాలలోని ఈ దేశాలు ఏకతాటిపైకి రావడం, నిలబడటం ప్రపంచ ప్రయోజనాలకు అవసరం. భారత్‌కు ఎరువుల సరఫరా పునరుద్ధరణ, విలువైన ఖనిజాలు, ఉత్పత్తులపై గతంలో విధించిన ఆంక్షల ఎత్తివేత, సరిహద్దు యాజమాన్యంపై ఒప్పందం, వాణిజ్యం, వీసాలు, విమానాల రాకపోకల పునరుద్ధరణ, చైనా పెట్టుబడులకు అనుమతి, టిబెట్‌లో మానస సరోవరాన్ని భారత యాత్రికుల కోసం తెరవడం, సొరంగాలు తవ్వే యంత్రాల సరఫరా తదితర అంశాలపై భారత్, చైనాల మధ్య కుదిరిన ఏకాభిప్రాయం ద్వైపాక్షిక పురోగతికి దోహదం చేసేదే. ఏ దేశం అభివృద్ధి చెందాలన్నా భద్రత, శాంతి, స్థిరత్వం, కీలకమని, మానవత్వానికే పెను సవాలుగా ఉన్న ఉగ్రవాదం, వేర్పాటువాదంపై ఐక్యంగా పోరాడాలని, పరస్పర మన్నన, విశ్వాసం, సున్నితత్వం ప్రాతిపదికన సంబంధాలను పెంచుకునేందుకు కట్టుబడాలన్న భారత్ పిలుపు, ఆర్థిక అభివృద్ధిపై కేంద్రీకరించి, ప్రత్యర్థులుగా కాకుండా భాగస్వాములుగా ఉండాలని, ఇరు దేశాల సంబంధాలు మరింతగా వృద్ధి చెందాలన్న చైనా ఆకాంక్ష పరస్పర ప్రాధాన్యతలకు అద్దంపట్టేవే. ప్రచ్ఛన్నయుద్ధ మానసిక స్థితి నుంచి బయటపడాలని, అంతర్జాతీయ సంబంధాల్లో అదిరించే, బెదిరించే ఎత్తుగడలు, కూటముల ఘర్షణలు సాగవన్న జిన్‌పింగ్ ఉద్ఘాటన అమెరికాకు మింగుడుపడనిదే. మనదేశం సంయమనంతో వ్యవహరిస్తున్నా అంతర్గత వ్యవహారాల్లో తలదూర్చుతూ తరచూ వాచాలత్వం ప్రదర్శిస్తున్న ట్రంప్, అమెరికా వాణిజ్య సలహాదారు పీటర్ నవారో లాంటి వారిని ఈ పరిణామాలు మరింత కలవరపెట్టేవే. అమెరికా ఏకపక్ష వైఖరిని, సామ్రాజ్యవాదాన్ని ప్రతీకార సుంకాలను తీవ్రంగా ప్రతిఘటిస్తున్న భారత్, చైనా, రష్యాల బంధం, బ్రిక్స్, ఎస్‌సిఒలు బహుళ ధ్రువ ప్రపంచానికి మార్గం సుగమం చేయడంతోపాటు ప్రపంచ శాంతికి, అభివృద్ధికి అత్యంత ఆవశ్యకం.

# బెల్లంకొండ 'కిష్కింధపురి'.. ట్రైలర్ భయపెట్టిందా లేదా?




టాలీవుడ్ యంగ్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్.. ఇప్పుడు కిష్కింధపురి మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. హారర్ - మిస్టరీ కథతో రూపొందుతున్న ఆ సినిమాకు చావు కబురు చల్లగా ఫేమ్ కౌశిక పెగల్లపాటి దర్శకత్వం వహిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. యంగ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తున్న ఆ సినిమా.. సెప్టెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ సహా అన్నీ అప్డేట్స్ మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. సినిమాపై పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేశాయి. తాజాగా మేకర్స్ మరో ట్రీట్ ఇచ్చారు. థియేట్రికల్ ట్రైలర్ ను విడుదల చేశారు. నిశ్శబ్దం భయానకంగా, ధ్వని భయానకంగా ఉండే భయంకరమైన ప్రపంచానికి స్వాగతమంటూ మేకర్స్ రాసుకొచ్చారు. అయితే ఊరికి ఉత్తరాన.. దారికి దక్షిణాన.. అంటూ డైలాగ్ తో ట్రైలర్ స్టార్ట్ చేయింది. కిష్కింధపురి అనే భయానక పట్టణంలో సువర్ణ మాయ అనే భయంకరమైన ఇంటి చుట్టూ కథ తిరుగుతుంది. హీరోహీరోయిన్ల బృందం ఆ ఇంట్లోకి వెళ్తుంది. అందులో ఏముందో తెలుసుకోవాలనుకుంటుంది అప్పుడే వారంతో ఒక పీడకల వ్యూహంలో చిక్కుకున్నట్లు తెలుస్తుంది. తమలోని దుష్టశక్తుల నుంచి తప్పించు కోవడానికి చేసే పోరాటాన్ని అనుసరిస్తారు. చివరకు ఏం జరిగిందనేది సినిమాగా తెలుస్తోంది. ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రైలర్ ఫుల్ వైరల్ గా మారింది. సినీ ప్రియులను ఆకట్టుకుంటోంది. అయితే దర్శకుడు కౌశిక్ తెలుగు సినిమాలో అరుదుగా కనిపించే ఒక శైలిని అన్వేషించడం ద్వారా సాహసోపేతమైన అడుగు వేసినట్లు తెలుస్తోంది. ప్రత్యేకమైన, ఉల్లాసకరమైన కథనంతో భయానక ప్రపంచాన్ని రూపొందించారు. కలవరపెట్టే నేపథ్యం, వెంటాడే సన్నివేశాలు భయపెడుతున్నాయి. అద్భుతమైన సినిమా అనుభవాన్ని అందిస్తున్నాయి. హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తన పూర్తి నటనా నైపుణ్యాన్ని చూపించినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. స్క్రీన్ ప్రెజెన్స్ తో పాటు ఎఫెక్టివ్ డైలాగ్ డెలివరీ ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. కచ్చితంగా కమ్ బ్యాక్ ఇచ్చేలా కనిపిస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ తన యాక్టింగ్ తో అదరగొట్టేలా ఉన్నారు. ట్రైలర్ చివర్లో గూస్ బంప్స్ తెప్పించారు. నెల్లూరు సుదర్శన్, హైపర్ ఆది సహా పలువురు కామెడీ పండిస్తూ ఆకట్టుకున్నారు. సినిమాటోగ్రాఫర్ చిన్మయ్ సలస్కర్ తన వర్క్ తో మెప్పించారు. చైతన్ భరద్వాజ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పెర్ఫెక్ట్ గా సెట్ అయింది. ఆర్ట్ డైరెక్టర్ డి. శివ కామేష్, ప్రొడక్షన్ డిజైనర్ మనీషా ఎ. దత్ సహకారం బాగుంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్ రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్ స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఓవరాల్ గా ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటూ.. కిష్కింధపురిపై ఉన్న బజ్ ను ఫుల్ గా పెంచింది.

# ఫ్రాంఛైజీ క్రేజ్‌తో హారర్ సినిమా హవా



జమానా కాలం నుంచి హాలీవుడ్ లో ఫ్రాంఛైజీ సినిమాలు హవా సాగిస్తూనే ఉన్నాయి. యాక్షన్ థ్రిల్లర్లు, హారర్ సినిమాలు, స్పై యూనివర్స్ లు, సూపర్ హీరో సినిమాలు, కాప్ డ్రామాలు .. జానర్ ఏదైనా కానీ ఒకసారి క్రేజ్ వచ్చిందంటే ఆ తర్వాత ఆ ఫ్రాంఛైజీ సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా వేచి చూస్తారు. హాలీవుడ్ లో ఈ ట్రెండ్ చాలా కాలంగా ఉంది. బాలీవుడ్ లో రెండు దశాబ్దాల కాలంలో ఫ్రాంఛైజీ కల్చర్ బాగా ఉధృతమైంది. సౌత్ లో బాహుబలి ఫ్రాంఛైజీ సంచలన విజయం సాధించిన తర్వాత ఫ్రాంఛైజీ కల్చర్ అంతకంతకు విస్తృతమైంది. ఫ్రాంఛైజీలో మొదటి సినిమా సక్సెసైతే, ఆ తర్వాత వచ్చే సినిమాల కోసం ప్రేక్షకులు అమితాసక్తితో ఎదురు చూస్తారు కాబట్టి ఈ ఫార్ములా బాక్సాఫీస్ కి బాగా కలిసొస్తోంది. బాహుబలి, కేజీఎఫ్, పుష్ప, కాంతార దీనికి పెద్ద ఎగ్జాంపుల్.

సెప్టెంబర్ మొదటి వారంలో రెండు ఫ్రాంఛైజీ చిత్రాలతో పాటు ఒక వివాదాస్పద చిత్రం విడుదలకు సిద్ధమవుతున్నాయి. అయితే వీటిలో సూపర్ డూపర్ హిట్ ఫ్రాంఛైజీ %-%కాంజురింగ్%-% (హాలీవుడ్) నుంచి వస్తున్న కొత్త సినిమా ఇండియన్ బాక్సాఫీస్ వద్ద ఆధిపత్యం చెలాయించడం ఆలోచింపజేస్తోంది.

హారర్ జానర్ ఫ్రాంఛైజీల్లో కాంజురింగ్ కి అసాధారణమైన క్రేజ్ ఉంది. ప్రపంచవ్యాప్తంగా అద్భుత వసూళ్లను సాధించిన ఫ్రాంఛైజీ ఇది. అందువల్ల ఇప్పుడు ఇండియాలోను ఈ సినిమా భారీ వసూళ్లను నమోదు చేయబోతోంది.అదే సమయంలో టైగర్ ష్రాఫ్ భాఘి 4 , వివేక్ అగ్నిహోత్రి వివాదాస్పద చిత్రం %-%ది బెంగాల్ ఫైల్స్%-% ముందస్తు బుకింగుల్లో వెనకబడడం చర్చగా మారింది. ది కాంజురింగ్- లాస్ట్ రైట్స్ సినిమాకి జాతీయ చైన్ లలో 34000 టికెట్లు అమ్ముడయ్యాయి. దీంతో పోలిస్తే కేవలం 7000 టికెట్ల అమ్మకాలతో భాఘి 4 రేసులో చాలా వెనకబడింది. ఇక %-%ది బెంగాల్ ఫైల్స్%-% చిత్రం వివాదాల కారణంగా ముందస్తు బుకింగులు అంతగా లేవు. కంటెంట్ బావుందని టాక్ వస్తే ఆ తర్వాత వసూళ్లు పెరిగే అవకాశం ఉంటుంది. భాఘి 4 ట్రైలర్ అధిక రక్తపాతం, దారుణమైన సన్నివేశాలతో జుగుప్స పుట్టించడంతో ఫ్యామిలీ ఆడియెన్ థియేటర్లకు వెళ్లడం కష్టం. కిల్, మార్కో తరహాలో ఏదో సంథింగ్ ఉంది! అనిపిస్తేనే భాఘి 4 సినిమా చూడటానికి జనం థియేటర్లకు వెళ్లే ఛాన్సుంటుంది. రొటీన్ గా ఉంటే ఎవరూ పట్టించుకోరు. ఏది ఏమైనా హాలీవుడ్ నుంచి వచ్చిన సినిమాలు ఇటీవల ఇండి యన్ బాక్సాఫీస్ ని శాసిస్తున్నాయి. ఇంతకుముందు ఫైనల్ డెస్టినేషన్ ఫ్రాంఛైజీలో కొత్త సినిమాతో పాటు, మిషన్ ఇంపాజిబుల్ సిరీస్ చివరి సినిమా కూడా భారత దేశంలో వసూళ్ల పరంగా హవా సాగిం చాయి. ఆ సమయంలో విడుదలైన భారతీయ సినిమాలను డామినేట్ చేసాయి. ఇప్పుడు ఈ శుక్రవారం బాక్సాఫీస్ రేస్ లో కాంజురింగ్ హవా కొనసాగుతోంది.



## ట్రెడిషనల్ లుక్ లో హీట్ పెంచుతున్న పాయల్.. నడుము వయ్యారాలతో!

సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ వాడకం పెరిగిపోయిన తర్వాత ప్రతి ఒక్కరు కూడా తమ ఉనికిని చాటుకోవడానికి నిత్యం శ్రమిస్తూనే ఉన్నారు. అందులో భాగంగానే జూనియర్లను మొదలుకొని సీనియర్ స్టార్ హీరోయిన్ల వరకు ప్రతి ఒక్కరు తమ అందాలు ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు. ఇలా సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను పెంచుకొని అటు దర్శక నిర్మాతల దృష్టిలో పడుతున్నారని చెప్పవచ్చు.. ఈ క్రమంలోనే అవకాశాల కోసం మరో హీరోయిన్ ట్రెడిషనల్ లుక్ లో కనిపిస్తూనే తన అందాలతో హీట్ పెంచుతోంది. ఆమె ఎవరో కాదు పాయల్ రాజ్ పుత్.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ తో ఆకట్టుకునే ఈమె.. గత రెండు మూడు రోజులుగా ట్రెడిషనల్ లుక్కుల్లో దర్శనమిస్తున్న విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే తాజాగా ప్రత్యేకంగా డిజైన్ చేసిన పింక్ కలర్ లెహంగా ధరించి.. దానికి కాంబినేషన్లో గోల్డెన్ కలర్ స్లీవ్ లెస్ డీప్ వీ నెక్ బ్లౌజ్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా బ్లౌజ్ లెహంగా మధ్య నడుమును హైలైట్ చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చిన తీరు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ట్రెడిషనల్ లుక్ అంటూనే హాట్ లుక్ లో అందాలను ఆరబోస్తూ యువతకు నిద్ర లేకుండా చేస్తోంది ఈ ముద్దుగుమ్మ అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. మొత్తానికైతే పాయల్ షేర్ చేసిన ఈ ఫోటోలు మరింత వైరల్ గా మారు తున్నాయి. పాయల్ రాజ్ పుత్ విషయానికి వస్తే.. 1992 డిసెంబర్ 5న న్యూఢిల్లీలో విమల్ కుమార్ రాజ్ పుత్, నిర్మల్ రాజ్ పుత్ ఈ దంపతులకు జన్మించారు. ఈమె తన తల్లిదండ్రులతో కలిసి ముంబైలో నివసిస్తున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఇటీవలే పాయల్ తన తండ్రిని కోల్పోయారు. ప్రస్తుతం తల్లితో కలిసి ఉంటున్నారు. చిన్ననాటి నుండే నటనపై మక్కువ ఉండడంతో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి సినీ రంగంలోకి అడుగు పెట్టింది. అలా పాయల్ హిందీ టెలివిజన్ సీరియల్ తో పాటు పంజాబీ సినిమా చన్నా మేరేయా (2017) సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది.. 2018లో తెలుగు సినిమా ఆర్ఎక్స్ 100 ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ప్రముఖ డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వంలో కార్తికేయ హీరోగా వచ్చిన ఈ సినిమాలో పాయల్ ఒకవైపు హీరోయిన్గా నటిస్తూనే.. మరొకవైపు విలన్ గా చేసి తన నటనతో అబ్బురపరిచింది. ఆర్ఎక్స్ 100 సినిమాతో భారీ క్రేజ్ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఒకవైపు పంజాబీ, హిందీ చిత్రాలలో నటిస్తూనే మరొకవైపు తెలుగులో ఎన్టీఆర్:కథానాయకుడు, సీత, ఆర్డిఎక్స్ లవ్, వెంకీ మామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, తీస్ మార్ ఖాన్, జిన్నా, మాయ పేటిక వంటి చిత్రాలలో నటించింది. ఇక చివరిగా మంగళవారం సినిమాలో నటించి ఒక్కసారిగా భయపెట్టేసింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం తమిళ్ లో కూడా సినిమాలు చేస్తున్నట్లు సమాచారం.

# ఫారిన్ లో మారుతి.. ప్రభాస్ వెళ్తే పని అయినట్లే!






పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ది రాజా సాబ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేం దుకు సిద్ధమవుతున్న విష యం తెలిసిందే. లైనప్ లో వివిధ సినిమాలు ఉండగా.. ఇప్పుడు మరికొద్ది రోజుల్లో థియేటర్స్ హారర్ కామెడీ ఎంటర్టైనర్ రాజా సాబ్ తో సందడి చేయనున్నారు. మారుతి దర్శకత్వం వహిస్తున్న సినిమాను టీజీ విశ్వప్రసాద్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. సినిమాలో బాలీవుడ్ ప్రముఖ నటుడు సంజయ్ దత్ కీలక పాత్ర పోషిస్తుండగా.. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ ఎస్ తమన్ సంగీతాన్ని అందిస్తున్నారు. అయితే మారుతి సినిమాల్లో నార్మల్ గా ఎంటర్టైన్మెంట్ మాములుగా ఉండదు. ఇప్పుడు రాజా సాబ్ లో కూడా ఫుల్ గా ఉండనున్నట్లు క్లారిటీ వచ్చేసింది. ఇప్పటికే మేకర్స్ టీజర్ లో సినిమాలో మంచి కామెడీ ఉన్నట్లు చూపించారు. అదే సమయంలో ప్రభాస్ లుక్స్, యాక్షన్, డైలాగ్స్ హైలెట్ గా నిలిచాయి. సినిమాపై అంచనాలు కూడా క్రియేట్ చేశాయి. దీంతో మూవీ కోసం సినీ ప్రియులు, ఫ్యాన్స్ ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. అయితే సినిమా షూటింగ్ ఆల్మోస్ట్ కంప్లీట్ అయింది. రెండు సాంగ్స్ మాత్రమే పెండింగ్ ఉన్నాయి. ఆ పాటల చిత్రీకరణ కనుక కంప్లీట్ అయిపోతే షూటింగ్ కు గుమ్మడికాయ కొట్టనున్నారు మేకర్స్. ఇప్పుడు వాటిని షూట్ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటికే గ్రీస్ దేశానికి మారుతి అండ్ టీమ్ వెళ్లింది. షూటింగ్ లొకేషన్స్ ను సెర్చ్ చేస్తోంది. వచ్చే నెలలో ప్రభాస్ గ్రీస్ వెళ్లనున్నారు. ఆ తర్వాత సాంగ్స్ షూట్ చేయనున్నారు. గ్రీస్ లోని వివిధ అందమైన ప్రదేశాల్లో ఆ రెండు పాటలను మేకర్స్ చిత్రీకరణ చేయనున్నారని తెలుస్తోంది. అయితే ఆ సాంగ్స్.. సినిమాలో స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తాయని సమాచారం. అభిమానులను విపరీతంగా అలరిస్తాయని వినికిడి. మొత్తానికి ప్రభాస్ ఖాతాలో మరో బ్లాక్ బస్టర్ హిట్.. రాజా సాబ్ రూపంలో చేరనుందని ఇప్పటికే అంతా ఫిక్సయ్యారు. అదే సమయంలో రాజా సాబ్.. డిసెంబర్ 5వ తేదీన రిలీజ్ చేస్తామని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. కానీ సంక్రాంతికి విడుదలవ్వనుందని కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇటీవల నిర్మాత విశ్వప్రసాద్ ఓ కార్యక్రమంలో.. జనవరి 9వ తేదీన సినిమాను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. త్వరలో అఫీషియల్ గా అనౌన్స్ చేయనున్నారని సమాచారం.

## బ్లాక్ డ్రెస్‌లో మీనాక్షి చౌదరి అందాల మాయ



గ్లామరస్ లుక్‌లు ఆమెకు కొత్తకాదు కానీ, ఈసారి మాత్రం మీనాక్షి చౌదరి చూపిన అటిట్యూడ్ చూస్తే ఏవరికైనా వావ్ అనిపించకమానదు. బ్లాక్ షైనీ డ్రెస్‌లో ఆమె చేసిన ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. కాస్త బోల్డ్‌గా కనిపించిన మీనాక్షి స్టైలింగ్‌లోని ఫినిషింగ్, హేర్ డూ, మేకప్ అన్నీ కూడా పర్ఫెక్ట్ అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఫ్రెంచ్ మ్యూజిక్‌కి స్టయిలిష్‌గా పోజులిచ్చిన ఈ ఫోటోలు యువతను ఆకర్షిస్తున్నాయి. మెడ దగ్గర నుండి స్లీవ్‌కు లూప్ లా డిజైన్ చేసిన డ్రెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రత్యేకంగా చెప్పాల్సిన విషయం ఏంటంటే, ఆమె కళ్ల లుక్స్. కెమెరాకి ఆమె ఇచ్చిన లుక్స్‌లో కనిపించిన కాన్ఫిడెన్స్, ఫెమినిన్ గ్రేస్ అన్నీ కలిసి ఫోటోషూట్‌ను లెవెల్ మీదకు తీసుకెళ్లాయి. అందుకే ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. సినీ సెలబ్రిటీలు కూడా కామెంట్స్ చేస్తూ మీనాక్షికి ఫుల్ మార్కులు వేస్తున్నారు. కేవలం ఫోటోలు మాత్రమే కాదు, మీనాక్షి చౌదరి కెరీర్ కూడా ఇంప్రెసివ్‌గా కొనసాగుతోంది. మిస్ ఇండియా రన్నరప్‌గా గుర్తింపు పొందిన ఆమె, తన సినీ ప్రస్థానాన్ని 'ఇచట వాహనములు నిలుపరాదు' అనే చిత్రంతో ప్రారంభించారు. ఆ తరువాత 'ఖిలాడి', 'హిట్ 2', 'గుంటూరు కారం' వంటి సినిమాల్లో గ్లామరస్ పాత్రలతో ఆకట్టుకున్నారు. ఆమెకి త్వరలో విడుదల



కాబోయే సినిమాలు కూడా ఓ కీలకమైన మైలురాయిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు అమ్మడికి మంచి విజయాన్ని ఇచ్చాయి. గ్లామర్‌తో పాటు పెర్ఫార్మెన్స్ పరంగా కూడా మెప్పించే రోల్స్ కోసం ప్రయత్నిస్తున్న ఆమెకు ఇది కచ్చితంగా ప్లస్ అవుతుంది. ఈ తరహా ఫోటోషూట్లు ఆమెకు యూత్‌లో క్రేజ్ పెంచడమే కాకుండా, దర్శకుల దృష్టిని కూడా ఆకర్షిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.



Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com
web:www.localguidenews.com,contact:8977761949